

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

హైదరాబాద్

4-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 247 పేజీలు: 10+4 వెల: 6.50



ఇజ్రాయెల్ ప్రధాని, రక్షణ మంత్రి ఇరాన్ టార్గెట్! 5

జైలు ఖైదీలపై కుల వివక్ష తగదు: సుప్రీం


# మీ ఫాంహౌజ్‌లు కూల్చాలా.. వద్దా?



గురువారం హైదరాబాద్‌లో అర్హులకు హెల్త్‌కార్డు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మేయర్ తదితరులు

## కెటిఆర్ అక్రమ నిర్మాణాల కోసమే పేదలను అడ్డుపెట్టుకొంటున్నారు

## హైడ్రాపై అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేదు?

### జవహర్‌నగర్‌లో 1000 ఎకరాలు ఉంది.. రండి, పేదలకు పంచుదాం

### 30 శాఖల సమాచారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో..

### కార్డు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్3:** హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా,మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది. పదేళ్ల మీరు దోచుకున్న సొమ్ము, ఆ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు

>>7



గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, ఫెడరేషన్ సభ్యులు తదితరులు

## అగ్రసేన్ మహరాజ్ సమానత్వం, శాంతికి

# నిలువెత్తు నిదర్శనం

### -శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**అగ్రసేన్ మహరాజ్ నిజమైన సోషలిస్టు, మానవతావాది: రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

**శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేన్ మహరాజ్ : జితేందర్‌రెడ్డి**

**అగ్రసేన్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయం : డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**

ఆయన అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి: నగర పోలీస్ కమిషనర్ ఆనంద్

ఘనంగా అగ్రసేన్ 5148వ జయంతి వేడుకలు, పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సమానత్వం, శాంతి, అహింస, దయకు నిలువెత్తు నిదర్శనం అగ్రసేన్ మహరాజ్ అని, ఆయన ఆశయాలు ప్రతీ ఒక్కరికీ ఆచరణీయమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం 5148వ మహారాజశ్రీ అగ్రసేన్ జయంతి ఉత్సవాలు బంజారాహిల్స్ రోడ్ నం.12లోని అగ్రసేన్ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం కోసం అగ్రసేనుడు ఇంద్రుడితో కూడా తలపడ్డాడని ఇది నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు.ఉన్నత విలువలు గల సమాజాన్ని ఆయన నిర్మించారని చెప్పారు. ఇంద్రుడికి

>>2

## సన్నాలకు బోనస్ రూ.500

### 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో జమ

### సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్ కట్టడి

### రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు

### కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్3:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎంఎస్‌పికి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా 7వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పినట్లు సిఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా... ఎక్కడైనా కొనుగోలు కేంద్రం అవసరమని కలెక్టర్లు భావిస్తే అక్కడ కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 140లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని సిఎం చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పుడు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని అన్నారు. సన్నవడ్ల సేకరణకు వీలుగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలు,లేదా కొనుగోలు కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సన్న వడ్లు కొనేటప్పుడు నిర్దేశించిన ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అధికారులను అప్రమత్తం చేశారు. సన్న రకాలను ధృవీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. సన్నవడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్‌మాల్ జరిగే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అటువంటి తప్పులు,అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచుల పైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలని సూచించారు. దీంతో ఏ తప్పు జరిగినా, ఏ దశలో గోల్‌మాల్ జరిగినా ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందని చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని మార్గాల్లోనూ పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. తాలు,తరుగు,తేమ పేరుతో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని సిఎం చెప్పారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురి కాకూడదని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును

>>2



## దసరాలోగా 10 వర్సిటీలకు వీసీలు

### పూర్తవుతున్న సెర్చ్ కమిటీలు.. రెండు కమిటీలు వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకి దసరా లోపుగా రెగ్యులర్ వీసీలను నియమించాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. అందుకు సంబంధించిన సెర్చ్ కమిటీల సమావేశాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే 4 యూనివర్సిటీలకి సంబంధించిన సెర్చ్ కమిటీల సమావేశాలు ముగిశాయి. ఈనెల1న మహాత్మాగాంధీ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం జరిగింది.గురువారం 5 యూనివర్సి టీల సెర్చ్ కమిటీల సమావేశాలు ఉండగా..వాటిలో మూడు సెర్చ్‌కమిటీలు జరిగాయి. యూనివర్సి టీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నామినీలు అందుబాటులో

>>2

## తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### అండర్-17 ఫుట్‌బాల్ జట్టును దత్తత తీసుకుంటాం: సిఎం రేవంత్

6

## మరో ఐదుభాషలకు ప్రాచీన హోదా

### కేంద్రకేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలోని ఐదు భాషలకు కేంద్రకేబినెట్ గురువారం ప్రాచీన భాష హోదా కల్పిస్తూ ఆమోదం తెలిపింది. మరాఠి, బెంగాలి, పాలి, ప్రాకృత్, అస్సామీ భాషలకు ప్రాచీనహోదా కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. కేబినెట్ తాజా నిర్ణయంతో ఇపుడు ప్రాచీన భాష హోదా కలిగిన భాషలు ఆరునుంచి 11కు పెరిగింది. అంతకుముందు తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మళయాళం, ఒడియా భాషలకు ప్రాచీనహోదా కల్పించింది. తమిళభాషకు 2004లో ఈ హోదాలభిస్తే ఒడియాకు 2014లో ప్రాచీనభాష హోదా కల్పించింది. ప్రాచీనభాష హోదా రావాలంటే కనీసం వెయ్యేళ్లకుపైగా ఈ భాషా చారిత్రక గ్రంథాలుండాలి. ప్రాచీన సాహిత్యం, తరాలవెంబడి వక్తలకు ప్రధాన భాషగా ఉండాలి. ఈ సాహితీ సాంప్రదాయం సొంతం అయి ఉండాలి. మరాఠికి హోదా కల్పించాలని 2013లోనే మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపించింది. అంతర్ మంత్రిత్వశాఖల సంప్రదిపుల్లో

>>2

## హమాస్ ప్రభుత్వ ఛీఫ్, మరో ఇద్దరు టాప్ కమాండర్లు హతం

### ఇజ్రాయెల్ ఐడిఎఫ్ అధికారిక ప్రకటన



**జెరూసలెం,అక్టోబరు3:** గాజాస్ట్రిప్‌లోని హమాస్ ప్రభుత్వ ఛీఫ్‌తోపాటు మరో ఇద్దరు టాప్ కమాండర్లను అంతంచేసినట్లు ఇజ్రాయిల్ సైనిక దళాలుఐడిఎఫ్ ప్రకటించాయి. వీరంతా గాజాలో హమాస్‌కు చెందిన సీనియర్ నాయకులుగా ప్రకటించింది.

>>2



# ఒవైసీ కాలేజీని కూల్చగలరా?

## పేదవారి ఇళ్లపై బుల్డోజర్లు దింపే అధికారం ప్రభుత్వానికి లేదు

## అవసరమైతే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 03 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదవాడి ఇండ్లపై బుల్డోజర్లు దింపే అధికారం ప్రభుత్వానికి లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటిందని ఇప్పటి వరకు ఏ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదన్నారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వాలు ప్రజలకు, రాష్ట్రానికి మేలు చేసే ప్రయత్నం చేస్తాయన్నారు. ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు విద్య, వైద్య రంగాన్ని పట్టించుకోలేదన్నారు. స్కూళ్లను నిర్మించలేదు, బడుగు, బలహీన వర్గాలకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన చేయలేదన్నారు. పేదలు నివాసముంటున్న బస్తీలపై కన్నేసి ఆ ఇండ్లను కూల్చే పనికి శ్రీకారం చుట్టింది, ఇలా దేశంలో ఎక్కడా జరగలేదు ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చివేతలతో దుందుడుకు విధానాలకు పాల్పడటం సరికాదన్నారు. మూసి సుందరీకరణ పేరుతో పేద ప్రజలమీద ప్రతాపం చూపిస్తే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. పేదవాడి ఇండ్లను బుల్డోజర్లతో కూల్చే యత్నయత్నం చూపిస్తే ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తామన్నారు. దమ్ముంటే అక్రమంగా నిర్మించుకున్న ఓవైసి ఫాతిమా కాలేజీని కూల్చాలన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంతో పాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి దృష్టి మళ్లించడమే వారి నైజం అన్నారు. గతంలో ప్రజలో దృష్టిని మరల్చేలా మోటార్లకు మీటర్లు బిగిస్తారంటూ మాజీ సిఎం ఢిల్లీలో ధర్నా చేశారు. తెలంగాణలో ఎక్కడైనా మోటార్లకు మీటర్లుపెట్టారా అనేది ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. పేదవాడి ఇండ్లపై బుల్డోజర్లు దింపే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు.



**తిరుమల లడ్డూ వివాదం:**

## సుప్రీం కోర్టులో విచారణ

# నేటికి వాయిదా

### సిట్ దర్యాప్తు కొనసాగింపుపై నిర్ణయం వెలువడే అవకాశం

### విచారణ జరుపుతున్న జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు లో శుక్రారం ఉదయం విచారణ జరగనుంది. ధర్మాసనం మరో కేసులోబిజీగా ఉన్నందున ఇవాళ జరగాల్సిన విచారణ రేపటికి వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు తీసుకోవాలని పోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా..ధర్మాసనాన్ని కోరారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తునకు ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలి లదేంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలా? అనిసుప్రీంకోర్టు. కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కోరింది. దీనిపై ఏ విషయాన్ని గురువారం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతాకు సూచించింది.

కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి తితిదే బోర్డుమాజీ అధ్యక్షుడు ప్రస్తుత వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ జరగాల్సిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.



# త్వరలో పూర్తి రుణమాఫీ

### ప్రతిపక్షాల మాటలు రైతులు నమ్మొద్దు

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

**గజ్వేల్ / గజ్వేల్ టౌన్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రైతులు, రైతు అనుబంధ సంస్థలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని వ్యవసాయం సాఫీగా సాగాలని ఆకాంక్షించి రైతులకు రూ.2 లక్షల వరకు రూ.31వేల కోట్ల రుణమాఫీని అమలుచేస్తామని హామీ ఇచ్చి అమలు చేసే దిశగా రూ.18వేల కోట్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారని రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ త్వరలో మిగిలిన రుణమాఫీని పూర్తిగా మాఫీ చేస్తామని తెలిపారు. తెలంగాణ రైతులు రాష్ట్రంలో ఏ పంట అయినా సునాయాసంగా పండించగల సత్తా ఉన్న వారని, భారతదేశ చిత్రపటంలో తెలంగాణను పచ్చని రాష్ట్రంగా కనిపించేలా చేయగలరని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల మాటలు రైతులు ఎవరూ నమ్మవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో పామాయిల్ పంటలు సాగు చేయాలని, వాటి మార్కెటింగ్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా నిలుస్తుందని తెలిపారు. సన్న, చిన్నకారు రైతుల కొరకు రూ.600 కోట్లతో వ్యవసాయ సాంకేతిక యాంత్రీకరణను చేపడతామని హామీ ఇచ్చారు. రైతులు ఒకే విధమైన పంట సాగు వైపు కాకుండా మిశ్రమ పంటల సాగుకు ఆస్కారం ఉండి రైతుల జేబులోకి లక్షలు తీసుకువచ్చే పామాయిల్ పంటను సాగు చేయాలన్నారు.

బిఆర్ఎస్, బిజెపిలు గల్లీలో పోట్లాడుకుంటాయని, ఢిల్లీలో దోస్తాన్ చేస్తాయని రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రైతన్న సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మంచిదికాదని హెచ్చరించారు. రైతులకు అండగా కాంగ్రెస్ ఉంటుందని, వరిధాన్యం కొనుగోలు కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.






గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహరాజ్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ




వేడుకల్లో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని సన్మానిస్తున్న ఫెడరేషన్ సభ్యులు



వేడుకల్లో పాల్గొన్న ఫెడరేషన్ సభ్యులు, ఆహూతులు

## అగ్రసేన్ మహరాజ్ సమానత్వం, శాంతికి
# నిలువెత్తు నిదర్శనం

>> అగ్రసేనుడికి మధ్య నారదుడు మధ్యవర్తిత్వం వహించారనీ, ఆయన ధీరోదాత్తతను శాసనమండలి చైర్మన్ చరిత్ర ఆధారంగా వివరించారు. మహాలక్ష్మి వ్రతం ప్రకారం అగ్రసేన్ మహరాజ్ ద్వారపయుగం చివరి రోజుల్లో జీవించాడనీ, ఆయన ప్రతాపనగర్ మహారాజు వల్లభుడి జ్యేష్ఠ పుత్రుడని తెలిపారు. ప్రస్తుత కాల గమనం ప్రకారం మహారాజు 5148 సంవత్సరాలకు ముందు జీవించాడని సుఖేందర్ రెడ్డి చెప్పారు. చిన్న వయసులోనే అగ్రసేన్ దయగల కుమారుడిగా పెరిగాడు,

ఆయన ఎవరినీ కూడా చిన్నచూపు చూసేవాడు కాదు. యవ్వనంలో ఉన్నప్పుడు నాద మహారాజు కుమార్తె రాకుమారి మాధవి దేవి స్వయం వరానికి హాజరైనాడు. ప్రపంచ మహారాజులు దేవేంద్రుడు కూడా ఈ స్వయం వరంకు హాజరైనా రాకుమారి మాధవి అగ్రసేన్ మహరాజ్ మెడలో పూలమాల వేసి పెళ్లాడింది. ఈ వివాహం వల్ల రెండు రాజ వంశాలు రెండు రాజ్యాల సంస్కృతులు ఏకమయ్యాయని తెలిపారు. అగ్రసేన్ మహరాజ్ సూర్యవంశానికి చెందిన రాకుమారుడు, మాధవి నాగవంశానికి చెందిన రాకుమారి అని ఆయన చెప్పారు. రాకుమారి మాధవి సౌందర్యం పట్ల మోహితుడైన దేవేంద్రుడు ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకున్నప్పటికీ కుదరకపోవడంతో ఆమె భర్త అగ్రసేనుడి మీద ఈర్ష్యను పెంచుకున్నాడని తెలిపారు. దీంతో ప్రతాప్‌నగర్‌లో కరువు వచ్చే విధంగా ఇంద్రుడు కుట్రను చేయడంతో శివుని తపస్సు చేసి ఆయన మహాలక్ష్మి అనుగ్రహం పొందుమని చెప్పాడన్నారు.

మహాలక్ష్మి ప్రత్యక్షమై వైష్ సమాజంలో చేరి ధనాన్ని సంపాదించమని ఆశీర్వదించింది. దీంతో క్షత్రియ ధర్మాన్ని వదిలి ఆయన కొత్త సామ్రాజ్యాన్ని స్థాపించి ప్రజల సంపద కోసం యజ్ఞాలు చేశారని చెప్పారు. అగ్రసేన్ మహరాజ్ సంపద సృష్టిలో మూగ జీవాలను, బలహీనులను బలిచేయొద్దనే భావన కలిగి ఉన్నాడని చైర్మన్ గుత్తా వివరించారు.

అగ్రసేన్ మహరాజ్ అహింసా మార్గంలో వెళ్లాడనీ, ప్రజల మీద పీడన, దాడులు చేయడం, రాజవంశాల బలహీనతగా ఆయన భావించేవాడని అన్నారు. అగ్రసేన్ మహరాజ్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఈర్ష్య వంటి గుణాన్ని త్యజించాలనీ ఆయన సూచించారు. పరస్పరంగా సహకరించుకుంటూ ప్రతీ ఒక్కరూ ఉంటే శాంతి నెలకొంటుందన్నది అగ్రసేనుడి సిద్ధాంతమని గుత్తా చెప్పారు. అగ్రసేనుడు పులులు, తోడేళ్లు అడుకునే ప్రాంతంలోనే రాజ్యస్థాపన చేశాడనీ, బలవంతుడు బలహీనుడికి మధ్య మైత్రీ సంబంధం ఉండాలనే ముందు తరాల వారికి సందేశం ఇవ్వడానికి ఇది ఎంతగానో దోహదం చేసిందని చెప్పారు.

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అగ్రసేనుడు నిజమైన సోషలిస్టనీ, మానవతావాదిగా శాంతిని పెంపొందించేందుకు ఆయన తన రాజ్యాధికారాన్ని ఉపయోగించారనీ చెప్పారు. అగ్రసేన్ మహరాజ్ 5148వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అద్భుతమని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఏపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం నిలబెట్టడం కోసం ఎంతటి వారితోనైనా తలపడాలనే స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేనుడు సమాజానికి దారి చూపిన మార్గదర్శకుడని కొనియాడారు.

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ సత్యం, శాంతి, కరుణ అహింసతో జీవించాలని అగ్రసేన్ మహరాజ్ సమాజానికి బోధించాడనీ, మనం ఆయన అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి అని అన్నారు. నేను అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉన్నప్పుడు 2009లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారని గతాన్ని గుర్తు చేసుకున్నారు. అగ్రసేనుడు ఒక మానవతావాది అని ఆయన నివాళులు అర్పించారు.

అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ అగ్రసేన్ మహరాజ్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయంగా ఉంటాయని అన్నారు. కుల మత రహిత సమాజం కోసం ఆయన కృషి చేశారనీ వివరించారు. ప్రజా సంక్షేమం కోసం వ్యాపార విధానాలు ఆచరించి అందరికీ ఉపాధి లభించేలాగా అగ్రసేన్ మహరాజ్ తన రాజ్య విధానాలను రూపకల్పన చేసుకున్నారనీ, ఇది నేటి పాలకులకు కూడా మార్గదర్శకత్వం వహిస్తుందని చెప్పారు.

సంపద సృష్టి సమాజ హితం కోసం మాత్రమే జరగాలనీ ఆయన భావించారని కొనియాడారు. అగర్వాల్ సమాజం ఇక్కడ అత్యధిక సంఖ్యలో నివసిస్తున్న కారణంగా ఈ ప్రాంతానికి మహరాజ్ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఇంత రద్దీగల ప్రాంతంలో అగ్రసేన్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పూర్తిగా సహకరించారని, రెండు రోజుల్లోనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల అయ్యేలా చేశారని, ఇది అగర్వాల్ సమాజం గుర్తుంచుకుని ఆయనకు కృతజ్ఞత చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సివి ఆనంద్ ఆ రోజుల్లో అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉంటూ అంత రద్దీ ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ చూపించారనీ గుర్తు చేశారు. ఆయన ముక్కు సూటిగా ఉండే వ్యక్తి అనీ ఆయన ప్రస్తుతం నగర సిపిగా ఉండటం మన అదృష్టమన్నారు. అదే విధంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తనకు చిరకాల మిత్రులనీ, ముగ్గురం కలిసి ఒకే కాలేజీలో చదువుకున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలోనే డెయిరీ డెవలప్‌మెంట్ ఎంతో కృషి చేశారని, ఆయన కుటుంబం కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. అనేక సార్లు ఎంపీగా గెలిచిన ఆయన శాసనమండలి చైర్మన్‌గా అగ్రసేన్ జయంతి ఉత్సవానికి రావడంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గిరిష్‌కుమార్ సంఘీ అధ్యక్షత వహించారు. అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యర్శి గోపాల్ మోర్ కార్యక్రమ నిర్వహణ చేశారు. కన్వీనర్ బద్రి విశాల్ బన్సల్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులకు సన్మానం చేశారు. సురేష్ జగ్నానీ వందన సమర్పణ చేశారు. కార్యదర్శి సుభాశ్ అగర్వాల్‌తో పాటు నరేంద్రకుమార్ గోయల్, జ్యోతిప్రకాశ్ టిబ్రువాల్, అజయ్ అగర్వాల్, మహేశ్ అగర్వాల్, అగ్రసేన్ మార్గ శాఖ అగర్వాల్ సమాజ్ అగ్రసేన్ అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్, రాజేందర్ కుమార్, ప్రమోద్‌కుమార్ అగర్వాల్, తారాచంద్ బన్సల్, దినేశ్ బన్సాల్, బద్రిప్రసాద్ అగర్వాల్, ప్రేమలత అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మరో ఐదుభాషలకు ప్రాచీన హోదా

>> కేబినెట్‌కు 2017లో ప్రాచీనహోదా కల్పిస్తూ లేఖను పంపించారు. ఈ భాషతోపాటే బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలనుంచి కూడా తమ తమ భాషలకు ప్రాచీనహోదా కల్పించాలని ప్రతిపాదనలు పంపించాయి. సుదీర్ఘకాలం వాటిని పరిశీలించి సమీక్షించిన కేంద్రంఎట్టకేలకు వాటికి ప్రాచీన హోదా కల్పించింది. ఈభాషలకు ఈ హోదా లభించడంవల్ల ఈ రాష్ట్రాల యువతకు ఉపాధిఅవకాశాలు పెరుగుతాయి.విద్యారంగం, పరిశోధన రంగాల్లో మరిన్ని అవకాశాలుపెరుగుతాయి. డాక్యుమెంట్ డిజిటైజేషన్, ప్రాచీన తాళపత్ర గ్రంధాలను కూడా సేకరించి డిజిటైజ్‌చేసేందుకు వీలవుతుంది. వీటిని నిక్షిప్తంచేయడం, తర్జుమాచేయడం, ప్రచురించడం, డిజిటల్‌మీడియాలో వ్యాప్తిచేయడం వంటివిపెరుగుతాయి. మరాఠికి సంబంధించి మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పాలి, మరియు ప్రాకృత్, పశ్చిమబెంగాల్‌లో బెంగాలీ, అస్సాంలో అస్సామీ భాషలు వాడుకలో ఉన్న సంగతి తెలిసిందే. ఇపుడు ప్రాచీన హోదాతో ఈ భాషలకు అంతర్జాతీయ ప్రాచుర్యం పెరుగుతుందని కేంద్రం వివరించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 524170
2nd Prize Rs.7000/- 29579
3rd Prize Rs.3500/-
08821 35361 37141 45652 48688
49524 74026 84482 88157 91528
4th Prize Rs.200/-
0154 0212 2229 2550 3803
4163 5335 6080 6766 7476
5th Prize Rs.100/-
0093 1607 1743 2119 2175
5767 6498 8566 8617 9995
6th Prize Rs.50/-
0062 1841 3168 5112 7266 9177
0156 1850 3320 5150 7289 9257
0446 1865 3351 5225 7314 9275
0471 1923 3397 5448 7488 9289
0660 2034 3641 5622 7520 9304
0776 2233 3729 5819 7613 9336
0907 2321 3939 5865 7676 9417
0933 2403 4058 5883 7680 9449
0994 2424 4121 6033 7742 9455
1066 2442 4352 6185 7810 9691
1068 2649 4397 6264 7869 9764
1107 2673 4447 6352 8061 9868
1139 2949 4604 6801 8365 9877
1316 2957 4636 6808 8406 9883
1468 3089 4703 6872 8474 9974
1641 3152 4777 7138 8704
1714 3164 5067 7155 8949

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 960360
2nd Prize Rs.7000/- 64417
3rd Prize Rs.3500/-
16304 33267 35623 46544 48412
49984 55552 67975 68180 88273
4th Prize Rs.200/-
0243 3864 4049 4304 4739
4836 4964 6047 6442 8618
5th Prize Rs.100/-
1346 1833 3280 3610 3622
4924 6421 8887 8912 9721
6th Prize Rs.50/-
0101 1321 3907 5080 6696 8329
0264 1587 3923 5096 6725 8475
0368 1680 3930 5115 6738 8527
0377 1882 4000 5296 6842 8531
0493 1979 4193 5302 7248 8562
0534 2545 4235 5530 7454 8608
0597 2787 4256 5621 7531 8625
0652 2845 4325 5672 7690 8748
0683 3085 4435 5679 7717 9195
0761 3208 4468 5809 7736 9223
0820 3370 4543 6119 7763 9334
0959 3430 4556 6138 8001 9338
0963 3471 4767 6297 8076 9359
0966 3558 5007 6300 8177 9948
1139 3717 5021 6380 8213 9978
1188 3828 5028 6381 8269
1282 3869 5059 6550 8326

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 865530
2nd Prize Rs.7000/- 03353
3rd Prize Rs.3500/-
08658 15757 17525 20118 36847
44920 67174 69287 71425 96290
4th Prize Rs.200/-
0315 3200 3318 3351 5666
5907 6328 7018 7272 8241
5th Prize Rs.100/-
0390 1293 2739 5473 5691
7302 7891 7994 8763 9266
6th Prize Rs.50/-
0031 1655 3727 5006 6923 8344
0137 1675 3772 5101 6928 8401
0156 1967 3791 5160 7061 8467
0328 2065 3868 5271 7243 8561
0405 2351 4013 5290 7256 8635
0430 2427 4060 5330 7408 8756
0553 2537 4200 5354 7410 8811
0609 2635 4348 5771 7559 8859
0717 2851 4388 6197 7697 8896
0730 2857 4490 6268 7719 8933
0789 2898 4540 6360 7788 9171
0804 2946 4584 6392 7801 9311
0820 3066 4637 6726 7805 9716
0850 3219 4639 6748 7828 9881
0977 3471 4712 6797 7909 9998
1117 3629 4857 6800 7948
1375 3714 4871 6905 8224

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 300424
2nd Prize Rs.7000/- 99849
3rd Prize Rs.3500/-
00888 05937 10382 31712 32091
43782 47343 57557 70971 98260
4th Prize Rs.200/-
0149 0761 1058 1221 1275
2394 2813 5881 7298 7539
5th Prize Rs.100/-
0445 0907 2627 2711 2972
3754 4020 4360 6036 6677
6th Prize Rs.50/-
0105 1699 3573 5089 6838 8601
0172 1728 3585 5312 6870 8660
0184 1749 3753 5430 6914 8739
0274 1958 3799 5463 7064 9051
0309 2254 3894 5576 7980 9065
0344 2286 3979 5786 8029 9315
0378 2577 4029 5813 8105 9354
0447 2613 4039 5879 8124 9438
0515 2930 4112 6044 8132 9440
0599 2959 4231 6059 8134 9443
0718 3011 4303 6111 8172 9470
1177 3033 4415 6159 8265 9736
1224 3045 4437 6237 8275 9742
1244 3220 4448 6534 8282 9775
1368 3348 4517 6705 8313 9975
1420 3434 4562 6753 8554
1488 3520 4626 6769 8582

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 398493
2nd Prize Rs.7000/- 65943
3rd Prize Rs.3500/-
00138 04599 22361 24580 25647
41260 42733 60493 72960 95672
4th Prize Rs.200/-
2823 3568 5576 5713 6328
7341 7698 8617 9585 9734
5th Prize Rs.100/-
0882 2610 3706 6220 6222
6498 6705 7410 7493 8812
6th Prize Rs.50/-
0093 1354 2853 4634 6655 8509
0154 1425 3054 4680 6757 8559
0155 1452 3113 4681 6780 8643
0209 1904 3129 4978 6809 8717
0346 1921 3241 5151 6845 8788
0424 1996 3518 5466 6894 8842
0459 2053 3708 5585 7007 8954
0499 2118 3798 5587 7417 9006
0574 2204 3966 5712 7451 9048
0613 2272 4040 5761 7658 9204
0614 2372 4247 5929 7694 9277
0647 2397 4288 5986 7811 9410
0723 2426 4314 6011 8002 9421
0785 2466 4344 6144 8235 9493
0966 2654 4482 6249 8355 9586
0979 2768 4511 6435 8378
0996 2774 4512 6562 8405

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 749908
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
07864 09851 13406 29387 40110
60942 70956 71217 85027 85568
4th Prize Rs.200/-
0055 0421 1672 2421 4807
5322 6472 6680 7973 8259
5th Prize Rs.100/-
0682 1105 1359 2615 2776
2839 5875 7358 7393 8374
6th Prize Rs.50/-
0101 2091 3175 4788 6803 8030
0305 2128 3279 5019 6834 8077
0839 2327 3426 5234 6840 8090
0909 2404 3439 5500 6864 8271
1166 2490 3665 5559 7021 8797
1178 2516 3697 5715 7092 8984
1190 2713 3771 5800 7148 9171
1197 2752 3858 5881 7241 9320
1346 2888 3897 6029 7459 9372
1387 2935 3911 6065 7478 9454
1517 2943 3998 6213 7566 9494
1520 2944 4174 6242 7619 9802
1679 3033 4353 6396 7637 9826
1681 3143 4398 6452 7674 9966
1887 3153 4502 6611 7777 9977
1990 3169 4629 6638 7867
2063 3172 4692 6760 7925

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 422114
2nd Prize Rs.7000/- 72738
3rd Prize Rs.3500/-
08141 11056 13887 18142 25485
57735 62018 62328 90034 92049
4th Prize Rs.200/-
0606 0745 3095 4718 4982
6510 6949 7026 8315 9846
5th Prize Rs.100/-
0013 2514 2526 2628 3148
4936 5134 6468 7319 7787
6th Prize Rs.50/-
0201 1602 3691 5178 6699 8322
0228 1664 3752 5197 6805 8548
0272 1671 3771 5281 6858 8763
0470 1792 3870 5296 7006 8823
0518 1818 3967 5326 7109 8914
0642 1902 3969 5350 7113 8923
0758 2302 4118 5365 7236 9035
0873 2508 4130 5376 7491 9116
1033 2561 4157 5433 7525 9228
1054 2648 4421 5558 7560 9336
1250 2952 4498 5604 7573 9343
1267 3188 4527 5773 7705 9670
1285 3253 4673 5865 7707 9691
1295 3463 4754 6240 7767 9762
1451 3476 4853 6401 8044 9803
1517 3492 4926 6508 8156
1569 3649 5170 6553 8269

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 227937
2nd Prize Rs.7000/- 72902
3rd Prize Rs.3500/-
02527 12598 15994 21427 22526
39470 43487 55736 83316 89954
4th Prize Rs.200/-
1393 1600 1712 3760 4142
4329 4914 5851 6533 7898
5th Prize Rs.100/-
0626 1314 1333 1757 1783
6614 6806 7440 8257 8858
6th Prize Rs.50/-
0071 1763 3298 5008 6662 8782
0211 1780 3307 5062 6703 9186
0268 1802 3611 5089 6925 9195
0279 1945 3637 5314 7190 9389
0320 1946 3962 5659 7201 9429
0381 2030 4016 5694 7237 9606
0563 2096 4053 5787 7280 9660
0594 2142 4309 5972 7315 9662
0636 2191 4314 5992 7536 9674
0800 2513 4321 6119 7681 9753
0875 2577 4356 6146 7749 9818
1012 2597 4555 6162 7887 9854
1113 2635 4664 6163 7990 9878
1232 2771 4683 6243 8338 9910
1596 2849 4756 6264 8594 9945
1651 3084 4836 6266 8699
1721 3142 4910 6371 8780

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 321648
2nd Prize Rs.7000/- 43513
3rd Prize Rs.3500/-
19592 32357 32647 54280 65176
65623 76435 87380 87785 98717
4th Prize Rs.200/-
1038 2732 2945 5578 6244
6497 7247 7689 8830 9732
5th Prize Rs.100/-
0965 2319 4141 4530 5310
6831 7521 8098 9076 9547
6th Prize Rs.50/-
0122 2297 3613 5102 6764 8008
0462 2425 3712 5138 6836 8198
0565 2463 3718 5192 6840 8343
0674 2499 4083 5260 6857 8484
0863 2699 4103 5277 6901 8595
0984 2772 4177 5423 6986 8995
1029 2787 4262 5497 7219 9018
1091 2788 4282 5498 7474 9088
1235 2842 4288 5629 7624 9319
1467 2875 4302 6001 7686 9509
1545 2972 4310 6067 7727 9636
1687 3056 4762 6124 7758 9711
1798 3107 4781 6161 7818 9821
1855 3244 4862 6174 7940 9848
1951 3340 4875 6429 7941 9857
2032 3436 4893 6642 7947
2211 3559 5029 6722 8004

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 272290
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
02666 05639 39947 51344 55138
59007 71812 85234 86804 98956
4th Prize Rs.200/-
0115 0148 0308 2965 3339
4143 4681 6052 8563 9777
5th Prize Rs.100/-
1576 3632 4593 4952 6366
8426 8713 9503 9532 9541
6th Prize Rs.50/-
0093 2137 4255 5793 7264 8807
0134 2179 4333 5844 7280 8932
0329 2216 4634 5898 7348 8958
0375 2372 4698 6321 7389 8981
0608 2401 5091 6333 7390 9011
0628 2526 5144 6371 7479 9155
0647 2709 5153 6480 7505 9226
0654 2748 5166 6487 7526 9266
0730 2861 5185 6559 7606 9286
0739 3208 5283 6579 7746 9288
0981 3251 5292 6690 7848 9360
1026 3276 5320 6758 7942 9480
1132 3437 5328 6966 7976 9582
1360 3482 5413 7005 8149 9631
1423 3671 5456 7026 8163 9855
1813 3758 5597 7051 8170
2064 4246 5632 7254 8535

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 782384
2nd Prize Rs.7000/- 35172
3rd Prize Rs.3500/-
01414 04220 22899 40869 46740
53088 54937 65907 72556 93063
4th Prize Rs.200/-
0657 1181 2436 3697 4866
5703 5807 8344 9041 9651
5th Prize Rs.100/-
4648 4665 4989 5797 6095
6189 6858 7981 8372 9114
6th Prize Rs.50/-
0459 2168 3785 5733 7711 8875
0692 2201 3841 5790 7755 9065
0736 2334 3985 5868 7841 9188
0784 2637 4023 6058 7860 9324
0788 2698 4254 6443 7897 9367
0842 2730 4263 6463 7919 9413
0960 2842 4389 6588 7996 9445
1003 2901 4532 6590 8077 9464
1045 2940 4564 6713 8079 9541
1055 3089 4574 6766 8105 9547
1146 3321 4658 7160 8118 9672
1220 3412 5175 7219 8137 9756
1258 3603 5412 7268 8158 9853
1399 3636 5521 7344 8257 9866
1452 3663 5537 7489 8433 9953
1621 3738 5648 7516 8572
2091 3767 5680 7517 8778

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 153696
2nd Prize Rs.7000/- 86895
3rd Prize Rs.3500/-
18408 29341 31851 42351 53316
64543 75460 75957 86615 97782
4th Prize Rs.200/-
0367 1724 2933 3308 4668
5093 5344 6547 7445 7666
5th Prize Rs.100/-
0671 2076 2652 2791 2944
3857 4651 4828 5630 7791
6th Prize Rs.50/-
0193 2282 4453 5578 6999 8375
0332 2389 4456 5742 7057 8460
0394 2486 4574 5885 7132 8469
0427 2493 4666 5900 7170 8645
0465 2501 4719 6024 7247 8651
0838 2738 4725 6052 7266 8682
0940 2741 4742 6066 7514 8703
1144 2879 4770 6140 7773 8866
1195 2982 4784 6249 7921 9003
1199 3376 4786 6251 7940 9021
1316 3402 4813 6304 8085 9194
1411 3603 4885 6361 8110 9337
1711 3697 5037 6391 8121 9706
2011 3839 5145 6538 8180 9751
2138 4095 5310 6822 8186 9948
2179 4262 5375 6864 8248
2183 4351 5480 6966 8311

# సన్నాలకు బోనస్ రూ.500

>> కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు,టార్పాలిన్లు,మాయిశ్చర్ మిషన్లు,డ్రైయిర్లు,ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే తరలించేందుకు తగిన రవాణా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి గంటకోసారి కొనుగోలు కేంద్రాలకు వాతావరణ శాఖ సూచనలను చేయాలని,దానికి అనుగుణంగా కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజు కలెక్టర్లు తమ జిల్లాలో జరుగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ప్రతి రోజు ఉదయం నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. పాత పది జిల్లాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని సిఎం సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలుంటే ఏ రోజుకారోజు పరిష్కరించాలని,సివిల్ సప్లయిస్ విభాగంలో 24 గంటలు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణంలో 58శాతం సన్న రకాలు సాగయ్యాయి. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల దిగుబడి మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వందశాతం సన్న వడ్లు పండించే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్‌లో డిమాండ్ లేదని, ఎఫ్‌సిఐ వద్ద కూడా భారీగా నిల్వలున్నాయని,అందుకే సన్నరకపు వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. వచ్చే జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు.

ఈసారి దిగుబడి అయ్యే 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో ట్రేడర్లు,మిల్లర్లు,కొనుగోలు చేసే ధాన్యం, రైతులు తమ అవసరాలకు ఉంచుకునే నిల్వలు పక్కన పెడితే.... 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశారు. అందులో 44లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉంటాయని చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చే విషయంలోనూ కలెక్టర్లు నిబంధనలను పాటించాలని చెప్పారు. గతంలో వరుసగా బకాయి పడ్డ డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇవ్వొద్దని చెప్పారు. మిగతా మిల్లర్లకు కూడా బ్యాంకు గ్యారంటీ తీసుకొని ధాన్యం ఇవ్వాలని సూచించారు.

**డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన**

అన్ని జిల్లాల్లో డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనను 5వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. మొత్తం 11,062 మంది ఎంపికైనా అభ్యర్థులకు దసరా పండుగలోపు నియామక పత్రాలను అందిస్తామని ప్రకటించారు. అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 9090 మంది అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు సిఎంకు సూచించారు. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల నుంచి ఈకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సివిల్ సప్లయిస్ ఎండీ డిఎస్ చౌహాన్,వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి రఘునందన్‌రావు,విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దసరాలోగా 10 వర్సిటీలకు విసిలు

>> లేకపోవడంతో రెండు యూనివర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు వాయిదా పడ్డాయి. ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ (జేఎన్ఏఎఫ్ఏయూ) సెర్చ్ కమిటీలు యూజీసీ నామినీలు లేకపోవడంతో వాయిదా పడ్డాయి. ఈ రోజు(శుక్రవారం) కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, తెలంగాణ, శాతవాహన యూనివర్సిటీల సమావేశాలు జరగనున్నాయి. గురువారం వాయిదా పడిన సెర్చ్ కమిటీలు దసరాలోపు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యూజీసీ నామినీలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు పూర్తి అయితే.. మొత్తం 10 యూనివర్సిటీలకి కొత్త వీసీలను దసరా లోపుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లోపుగా రెండు సెర్చ్ కమిటీలు జరగకపోతే.. దసరా పండుగ లోపు 8 యూనివర్సిటీలకి వీసీలను నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి 10 యూనివర్సిటీలకి రెగ్యులర్ వీసీల పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి ఐఏఎస్ అధికారులను యూనివర్సిటీలకి ఇన్‌ఛార్జ్ వీసీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 10 యూనివర్సిటీలకి ఐఏఎస్ అధికారులు ఇన్‌ఛార్జ్ వీసీలుగా కొనసాగుతుండగా.. ఆర్‌జీయూకేటీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాలకి ఇన్‌ఛార్జ్ వీసీలు కొనసాగుతున్నారు.

# మరో ఇద్దరు టాప్ కమాండర్లు హతం

>> పాలస్తీనా కోసం ఏడాదికాలంగా పోరాటంచేస్తున్నాయని, వారిపై నిఘా పెంచడంతో తమకు వారిని మట్టుబెట్టడం సులువయిందని ఇజ్రాయెల్‌ప్రకటించింది. హమాస్ ప్రభుత్వ అధిపతి రావ్‌హీ ముస్తాహా, హమాస్ రాజకీయ బ్యూరో చీఫ్ సామేహ్ ఆల్ సిరాజ్, మరో టాప్ కమాండర్ సామి ఒదేహ్‌లను ఐడిఎఫ్, ఐఎస్ఎ జాయింట్ ఆపరేషన్ నిర్వహించి మట్టుబెట్టామని ప్రకటించింది.ముస్తాహా హమాస్‌లోని అత్యంత సీనియర్ ఆపరేటివ్‌లలో ఒకరుగా ఉన్నారు. హమాస్ ఫోర్స్‌ను మొహరించడంలో ఆయన నిర్ణయమే కీలకంగా అమలవుతుంది. హమాస్ టాప్ నేత యాహ్యాసిన్వర్‌కు ముస్తాహా రైట్‌హ్యాండ్ నాయకుడిగా చెలామణి అయినట్లు ఐడిఎఫ్‌ప్రకటించింది. 2015లో అమెరికా విదేశాంగశాఖ ముస్తాహాను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. విదేశీ వ్యవహారాల యూరోపియన్ మండలి ముస్తాహాను హమాస్ గాజా పొలిట్‌బ్యూరో సభ్యునిగా ప్రకటించింది. ఇక సిరాజ్ పరంగా చూస్తే పొలిట్‌బ్యూరో సభ్యుడని ఓదేహ్ హమాస్ గ్రూపు అంతర్గత సెక్యూరిటీ ఏజెన్సీని పర్యవేక్షిస్తుండేవాడని ఐడిఎఫ్ వెల్లడించింది. ఐడిఎఫ్‌ప్రకటించినట్లుగానే హమాస్ గ్రూప్‌ను సాధ్యమైనంతగా నిర్వీరనయంచేసింది. అనేకమంది టాప్ నాయకులను వేలాదిగా ఫైటర్లను అంతంచేసామని హమాస్ అదుపులో ఉన్న ప్రాంతాలను వారినుంచి విముక్తిచేసినట్లు ఐడిఎఫ్ చెప్పుకుంది. గాజావార్ గత అక్టోబరు ఏడవ తేదీ దాడులనుంచి ప్రారంభం అయింది. ఇజ్రాయెల్‌లో 1205 మందిని హతమార్చింది. ఎక్కువ మంది సామాన్య పౌరులే ఉన్నారు. దీనితో ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధంప్రకటించింది. నేతలందరినీ ఒక్కొక్కరుగా ఏరివేతను ముమ్మరంచేసింది. తమ అదుపులో ఉన్న హమాస్ బందీలను కూడా కాల్చివేసినట్లుప్రకటించుకుంది. ప్రతీకారంగా ఇజ్రాయెల్‌ప్రారంభించిన దాడులకు సంబంధించి ఇప్పటివరకూ గాజాలో 41,788 మంది చనిపోయారు. ఎక్కువశాతం సామాన్య పౌరులే ఉన్నారు.ఇపుడు ఇజ్రాయెల్ కాల్పుల్లో హతమైన ముస్తాహా హమాస్‌లోని అందరినేతలకంటే సీనియర్. ఆయన నిర్ణయాలే హమాస్ ఫోర్స్‌లో అమలవుతుంటాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
విదియ తె.5.31,
చిత్త సా.6.27
వర్జ్యం రా.12.54-2.42
దు.ఉ.8.29-9.17 2) మ.12.28-1.16
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.4.50-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం** : జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం** : పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం**: ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం**: సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందు తారు.

**సింహం**: టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వరంగం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య** : ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**వృశ్చికం**: వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు**: సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మకరం**: ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సహకరంగా ఉంటుంది.

**కుంభం** : వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మీనం** : ప్రముఖుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# మణికొండలో వర్ధమాన్ మహిళా కోపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్

## త్వరలో మారేడ్‌పల్లి, అత్తాపూర్‌లోనూ బ్రాంచ్‌లు

## ప్రారంభం.. ఛైర్మన్ శాంతిలాల్ దాగా

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ద వర్ధమాన్(మహిళా) కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 10వ బ్రాంచ్‌ను హైదరాబాద్‌లోని మణికొండలో ప్రారంభించింది. అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని శివాలయం రోడ్డులో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ శాంతిలాల్ దగా మాట్లాడారు. వర్ధమాన్(మహిళా) కోఆపరేటీవ్ బ్యాంక్ సేవలు వినియోగదారులకి చేరువ చేయడం కోసం 10వ బ్రాంచ్‌ని ప్రారంభించామని తెలిపారు. బ్యాంక్ ప్రారంభించి ఇప్పటికే 34 సంవత్స రాలైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసుకోవడానికి రిజర్వు బ్యాంక్ అనుమతి ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మారేడుపల్లి, అత్తాపూర్‌లోనూ బ్రాంచ్‌లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. బ్యాంక్ సేవ లను మరింత ఆధునీకరించడం కోసం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. ఇప్పటికే వినియోగదారులకు మంచి సేవలను అందిస్తున్నందున.. భవిష్య త్తులో మరింతగా టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. తద్వా రా బ్యాంక్ సేవలు త్వరగా ముగించుకోవచ్చున్నారు. మణికొండలోని బ్రాంచ్‌ని మహేందర్‌కుమార్ చోర్డియా, రాజ్‌కుమారి చోర్డియా ప్రారంభించారు.

# రైల్వే సిబ్బందికి 78 రోజుల బోనస్

## దేశవ్యాప్తంగా 11,72,240 మందికి

## ఒక్కొక్కరికి రూ.17,951లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పని చేస్తున్న 11.72 లక్షల మంది సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్‌ను మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం ఒకొక్క కార్మికుడికి 17,951ల చొప్పున భారతీయ రైల్వేలో పని చేస్తున్న మొత్తం 11,72,240 మంది సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్స రానికిగాను రూ.2,02,857 కోట్ల రూపాయల బోనస్‌ను మంజూరు చేస్తూ గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించినట్లు బోర్డు అధికారవర్గాలు తెలిపాయి.

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ
ADGP, OPS., గ్రేహౌండ్స్, తెలంగాణ, హైదరాబాద్
సి.నం. 527-6/B1/S1/GHs/TG/2024 తేదీ: .10.2024
బహిరంగ టెండర్ ప్రకటన
సరఫరా చేయవలసిన వస్తువు పేరు : బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ మరియు బుల్లెట్ ప్రూఫ్ హెల్మెట్‌లు. సుమారు పరిమాణం : కావలసిన 30, బిడ్ తెరచు తేదీ, సమయం : 04.10.2024 ఉ.11.00 గం. వద్ద. ముగింపు తేదీ, సమయం : 17.10.2024 సా.17.00గం. వద్ద. మరిన్ని వివరాలు మా వెబ్‌సైట్ : http://tgpolice.org లో లభించును.
సం/-. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తరపున, ఆపరేషన్స్, గ్రేహౌండ్స్, TG, హైదరాబాద్.
DIPR.NO. 449-DP/CL/ADVT/1/2024-25 తేదీ: 03.10.2024

తెలంగాణ ప్రభుత్వం
షాద్‌నగర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
Lr.No.E1/1225/2024 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 03.10.2024
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం పై (4నం.లు) కేంద్ర పనులు ABC (జంతు కుటుంబ నియంత్రణ) స్థాపించుట కొరకు టెండరులు పిలువబడుచున్నవి (వెబ్‌సైట్ : tender.telangana.gov.in). టెండరు షెడ్యూలు : 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడు ప్రారంభ తేది : 03.10.2024 ఉ.10.55గం. 2. బిడ్ దాఖలు ముగింపు తేదీ: 05.10.2024 సా.04.00గం. 3. బిడ్ తెరచు తేది : 05.10.2024 సా.04.01 గం. వివరాలకు సంప్రదించండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ (వెబ్‌సైట్ : tender.telangana.gov.in).
సం/-. మునిసిపల్ కమిషనర్, షాద్‌నగర్ మునిసిపాలిటీ.
DIPR.No.4916-PP/CL/Advt/1/2024-25 తేదీ: 03.10.2024

ఈశాన్య రైల్వే — టెండర్ ప్రకటన
వెబ్‌సైట్: www.ner.indianrailways.gov.in, ఇ-మెయిల్: cos@ner.railnet.gov.in
టెండర్ ప్రకటన నం.14 తేది: 30.09.2024
ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లకు ఆహ్వానం
భారత రాష్ట్రపతి తరపున, ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్-273012 వారు క్రింది ఐటమ్‌ల సరఫరా నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లు కోరుతున్నారు. www.ireps.gov.inపై ఐటమ్ యొక్క పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నంబర్ | గడువు తేది | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | సేకరణ కొరకు దీని నుండి రిజర్వ్‌డ్ అయినది |
|---|---|---|---|---|
| 1 | 22241232A | 05/11/24 | FIAT బోగీ కొరకు ఇన్నర్ స్ప్రింగ్ సెకండరీ వగైరా | RDSO |
| 2 | 26245114 | 04/11/24 | ఎలాస్టిక్ రైల్ యొక్క తయారీ & సరఫరా వగైరా | RDSO |
| 3 | 24240988A | 30/10/24 | బోల్‌స్టర్ వగైరా | CLW |
| 4 | 29235198 | 21/10/24 | సిగ్నలింగ్ కేబుల్ 19 కోర్ × 1.5 వగైరా సరఫరా | RDSO |
| 5 | 22241103A | 18/10/24 | జనరేటర్ కార్‌కు ప్రైమరీ స్ప్రింగ్ | RDSO |

CPRO/S-62 ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, N.E. రైల్వే, గోరఖ్‌పూర్
"ఎన్నడూ రైలు పైకప్పు మరియు ఫుట్ బోర్డులపై ప్రయాణం చేయవద్దు"

ఫారం-A
బహిరంగ ప్రకటన
(ఋణాలు చెల్లింపు అసామర్థ్యత మరియు దివాళా వ్యవహారాల సంబంధిత బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క 14 నిబంధన (స్వచ్ఛంద మూసివేత పద్ధతి) నిబంధన, 2017)
మిరా ఇండియా మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్‌ల గమనిక నిమిత్తమై.

| | |
|---|---|
| 1. కార్పొరేట్ వ్యక్తి పేరు | మిరా ఇండియా మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2. కార్పొరేట్ వ్యక్తి యొక్క భాగస్వామ్యమైన రోజు | 25-10-2015 |
| 3. కార్పొరేట్ వ్యక్తి భాగస్వామ్యం/నమోదితం అయిన దాని క్రింద అథారిటీ | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు, హైదరాబాద్ |
| 4. కార్పొరేట్ వ్యక్తి యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ | U65923 TG 2015 PTC 101324 |
| 5. కార్పొరేట్ వ్యక్తి యొక్క ప్రిన్సిపల్ కార్యాలయం (ఏవైనా ఉంటే) మరియు నమోదిత కార్యాలయం యొక్క చిరునామా | 18వా లెవెల్ 3 NSL సెంట్రం మాల్ సిరీస్ ఎస్టేట్ (P) లిమిటెడ్ సైట్ నం ఫేజ్-I&II, KPHB కాలనీ ఎదుట ఫోరమ్ మాల్ లేన్ ఎదుట హైదరాబాద్, తెలంగాణ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తిరుమలగిరి, తెలంగాణ, ఇండియా, 500072. |
| 6. కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేదీ | 30వ సెప్టెంబర్ 2024 |
| 7. లిక్విడేటర్ యొక్క పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, టెలిఫోన్ నంబర్ మరియు రిజిస్ట్రేషన్ నంబర్ | Ms నయనా ప్రేమ్‌జీ సవాలా 1/101-ఎ, విశాల్ సుశీల్ CHS, నారిమన్ రోడ్, విలేపార్లే ఈస్ట్, ముంబై 400057 మహారాష్ట్ర, ఇండియా ఇ-మెయిల్ : nalinisavala@gmail.com టెలి : 9082605500 IP రిజిస్ట్రేషన్ నం. IBBI/IPA-003/IP-N00051/2017-18/10491 |
| 8. క్లెయిమ్స్ యొక్క దాఖలుకు చివరి తేది | 29వ అక్టోబర్ 2024 |

ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా మిరా ఇండియా మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 30వ సెప్టెంబర్ 2024న స్వచ్ఛంద లిక్విడేషన్ ప్రారంభించింది. ఐటమ్ 7 ఎదుట పేర్కొనబడిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు, మిరా ఇండియా మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్‌లు వారి యొక్క క్లెయిమ్స్ యొక్క నిరూపణను 29వ అక్టోబరు 2024న లేదా ముందు దాఖలు చేయవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటార్‌లు వారి క్లెయిమ్‌ల నిరూపణను ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర స్టేక్‌హోల్డర్‌లు అందరూ వారి క్లెయిమ్స్ నిరూపణను స్వయంగా లేదా పోస్ట్ లేదా ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా దాఖలు చేయవచ్చును.
తప్పుడు లేదా తప్పుపట్టించే విధంగా క్లెయిమ్స్ నిరూపణలను దాఖలు చేసినట్లయితే పెనాల్టీలు విధించబడతాయి.
లిక్విడేటర్ యొక్క పేరు మరియు సంతకం
సం/-
తేదీ: 04వ అక్టోబర్, 2024 నయన ప్రేమ్‌జీ సవాలా
ప్రదేశం : ముంబై లిక్విడేటర్

# త్వరలో 5 వేల ఇళ్లు మంజూరు

## రూ. 140 కోట్లతో ములుగు జిల్లాలో రోడ్ల అభివృద్ధి

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**ములుగు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కాంగ్రేస్ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్ నుండి బంజేరుపల్లి వరకు రూ. 80 లక్షల నిధులతో బి.టి రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో చేయలేని పనులు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. పంచాయతీ రాజ్, ఐటిడిఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు 140 కోట్ల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతుందని వివరిం చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేశామని ఆమె పేర్కొన్నారు. 33 కోట్ల రూపాయలతో జంగాలపల్లి నుండి అంకన్న గూడెం వరకు బీటీ డబుల్ రోడ్డు, రామప్ప పాలంపేట రోడ్డు, మేడారం రోడ్ల పనులు ప్రారంభిస్తామని, ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రోడ్ల ఏర్పాటు ముఖ్యమని తెలిపారు. జాతీయ రహదారులకు పర్యాటక ప్రాంత రోడ్లను అనుసంధానం చేయాలనే ఉద్దేశ్యంతో రోడ్లు వేస్తున్నామని, ఫ్యామిలీ మెంబర్ కార్డు సర్వే జరిపి అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5 వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో ములుగు జిల్లా ను మరింత అభివృద్ధి పరుస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు. కాగా బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి సీతక్కకు కలెక్టర్ దివాకర టిఎస్ పూల బొకే అందజేసి



గురువారం బిటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క తదితరులు

స్వాగతం పలికారు. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు నూనేటి ఐలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంత్రి సీతక్క స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు.

# చౌటుప్పల్, భువనగిరి అలైన్‌మెంట్ మార్చాలి

## రైతులను, భూనిర్వాసితులకు అన్యాయం చేస్తే ఉపేక్షించం

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను చౌటుప్పల్, భువనగిరి నుండి మర్చాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాం డ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్య వేద్యవేదిక, భూనిర్వా సితుల ఐక్య వేదిక యాదాద్రి, భువనగిరి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఎవరూ ఆనందంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చేసే పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. గజ్వేల్ ఫార్మసిటీ భూనిర్వాసితులు కూడా ఇక్కడ ఉన్నారని, వారికి కూడా మా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. రోడ్లకు, ప్రాజెక్టులకు భూములు ఇవ్వటానికి వ్యతిరేకం కాదని, కానీ అక్కడ ఉన్న రేటు ఇచ్చి తీసుకోవాలని, స్థానిక రైతుల అభిప్రాయం తీసుకోకుండా వారి గోడు వినకుండా భూములు గుంజుకుంటే ఎలా అని ప్రశ్నించారు. గజ్వేల్‌లో 19 ఊర్లను ఖాళీ చేసి, ఆర్ అండ్ ఆర్ కాలనీకి తెచ్చారని, ఇప్పుడు అక్కడ పది ఎకరాల రైతు కూడా అడ్డామీద కూలీగా మారారని గుర్తు చేశారు. కాంగ్రెస్ రైతులను బిచ్చగాళ్లుగా మారుస్తామంటే ఊరుకోబోమని, బీజేపీ వారికి అండగా ఉంటుందని, అవసరమైతే కేంద్రమంత్రి గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితుల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ రింగ్‌రోడ్డు విషయంలో గత ప్రభుత్వ ఆలోచనకు భిన్నంగా కొద్దిమంది అవసరాలకు అనుగుణంగా మార్చే ప్రయత్నం జరిగిందని, దీనివల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# మూసీ రివర్ ఫ్రంట్ సుందరీకరణతో ఎవరూ నష్టపోకుండా చూస్తాం

## మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మూసి రివర్ ఫ్రంట్ పథకం వల్ల ఎవరూ నష్టపోకుండా చూస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. గురువారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌తో కలిసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో 20కిపైగా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూసి సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో అందరి అభిప్రాయాలను గౌరవిస్తామన్నారు. ప్రజాభి ప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించవద్దని అధికార యంత్రాంగాన్ని ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. మూసినది గర్భంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి పునరావాసం కల్పిస్తామని, ఎవరిని రోడ్లపైకి పంపిచే ప్రసక్తే లేదన్నారు. తెలిసో తెలియకో కొంద కాలంగా వారంతా మురుగునీటి ప్రవాహం పక్కన నివసాలు నిర్మించుకున్నారని తెలిపారు. మూసికి లక్ష క్యూసెక్కులకు పైగా భారీ వరద వచ్చినప్పుడు రివర్‌బెడ్‌లో ఉన్న ప్రజానీకానికి ప్రాణపాయం, ఆస్తినష్టం జరుగుతుందనే తమ ఆందోళన అని వివరించారు. బఫర్‌జోన్‌లో ఆక్రమణల తొలగింపు విషయంలో కూడా అందరి అభిప్రాయాలను సానుకూలంగా వింటామని తెలిపారు.

## పంచాయతీ ఓటర్ల తుదిజాబితా ప్రకటించిన ఎన్నికల సంఘం

### మొత్తం ఓటర్లు 1,67,33,584

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలకు ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేస్తుంది. అందులో భాగంగానే పంచాయతీ ఓటర్లకు సంబంధించిన తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలో 538 మండలాల్లో 12,867 గ్రామపంచాయతీలలో 1,13,722 వార్డులు ఉన్నాయి. వాటిలో మొత్తం ఓటర్లు 1,67,33,584 మంది ఓటర్లు ఉన్నారు. పంచాయతీ ఓటర్లలో 82,04,518 పురుష ఓటర్లు ఉండగా, 85,28,573 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 493 ఇతరులు ఉన్నారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో ఉండగా, అతి తక్కువగా మేడ్చేల్ మల్కాజిరిగిలో ఓటర్లు ఉన్నారు.

## కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌కు మధ్యంతర బెయిల్

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 3, ప్రభాతవార్త :** అసిస్టెంటర్ కొరియో గ్రాఫర్‌పై లైంగికదాడి ఆరోపణలతో జైలుకెళ్లిన కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు బేయిల్ మంజూరు చేసినట్లు కోర్టు స్పష్టం చేసింది. దీంతో జానీమాస్టర్, ఆయన కుటుంబ సభ్యులకు పెద్ద ఊరట లభించింది.

# కృత్రిమమేధతో టిబి నివారణకు బాటలు

## కుమ్మరిసారె తిప్పతూ కుండలు చేసిన చత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవసాయి

## స్థానికులు నేసిన టాటూ ఆర్ట్స్ చీరెలు కొనుగోలు

## ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ ఎగ్జిబిషన్ సందర్శన

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** కృత్రిమ మేదతో టిబి నివారణకు బాటలు పడ్డాయని చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ సాయి అన్నారు. రాయపూర్ వైద్య ఆరోగ్యశాఖ టిబి పరీక్ష నిర్వహణ వేగంను తగ్గించి కచ్చితమైన రోగనిర్ధారణ చేయడంతోపాటు చికిత్సను వేగంగా అందించడానికి వీలు కలిటించే రీతిలో ఎఐని ఉపయోగించడం ప్రశంసనీయ అంశమని విషుదేవ సాయి అన్నారు. ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా టిబి పరీక్షలు చేసుకొని రెండు నిమి షాలలోనే ఆరోగ్య నివేదికను సిఎం పొందారు. చత్తీస్గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ సాయి కుమ్మరి సారే తిప్పతూ అలవోకగా కుండలు మట్టి పాత్రలు అలవోకగా చేసి సందర్శకులను ఆశ్చ ర్యానికి గురిచేశారు. కుమ్మరిసారేను వేగంగా తిప్పుతూ బంకమన్నుతో ఆకృతులను నైపుణ్యంగా మల చుతూ గాంధీజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ లోని దీనదయాళ్ ఉపాధ్యాయ ఆడిటోరియం ప్రాంగణంలో ఖాదీగ్రామీణ పరిశ్రమశాఖ ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవా పక్వాడా కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రదర్శనను ముఖ్య మంత్రి విష్ణుదేవసాయి సందర్శించారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలశాఖ వివిధ చేతి వృత్తుల కళా కారులు రూపొందిచిన వస్తువుల ప్రదర్శన చేస్తూ భారతీయ నాగరికథను ఆవిష్కరించింది. నేత కార్మికులు ఆధునిక మహిళల మనసు దోచుకొనేరీతిలో నేసిన "టాటూఆర్ట్" చీరలు అనేక మంది సందర్శకులను ఆకట్టుకొన్నట్లుగానే ముఖ్యమంత్రి మనసును దోచాయి. వెంటనే ముఖ్యమంత్రి సంత్‌బిసాహు దాస్ మహంత్ రాష్ట్ర అవార్డు గ్రహిత రూపొందించిన టాటూ ఆర్ట్ చీరను కొనుగోలు చేసినారు. దేవానందన దేవాంగన్ వలే ప్రతి ఒక్కరు కొత్త వూహలతో మార్కెట్‌పై పట్టు సాధించాలని ఆయన సూచించారు. రాయపూర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మలేరియా డెంగ్యూ నివారణ కోసం రూపొందించిన చైతన్య ప్రచార కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. మిల్టరీ ఎగ్జిబీషన్ ఇతివృత్తంగా సైన్యం రూపొందించిన ఎగ్జిబీషన్ వాహనంను సైన్సు కళాశాల గ్రౌండ్‌లో ప్రారంభించారు. విష్ణుదేవ సాయి వివిధ స్టాల్స్‌ను సందర్శించినారు మౌళీమాతా స్వయం సహాయక బృందంలోని మహిళలు ఉత్పత్తి చేసే ప్లాస్టిక్ రహిత శానిటరీ నాప్‌కిన్‌లను పరిశీలించి స్వచ్ఛత దీదీలకు శానిటరీ నాప్‌కిన్ సిఎం బహుకరించారు. దశాంగం, అగర్‌బత్తీలు పూజా వస్తువులు దీపాలు వంటి చేతి వృత్తులతో రూపొందించిన ఉత్పత్తులను ఆయన పరిశీలించి వారికి వాటి వల్ల కలుగుతున్న ఉపాధి వంటి అంశాలపై ఆరాతీశారు. షెహటూట్‌రేషమ్ బారీ యోజన కింద డిపార్టుమెంట్ రీ రీలింగ్ మిషన్ బునియాద్ రీలింగ్ మిషన్‌లను ఎగ్జిబీషన్‌లో ప్రదర్శించగా ఆయన వాటిని తిలకించారు. మల్బరి పట్టు, డబ్బాపట్టు, టుస్సార్ పట్టు వంటి రకాలతో చీరలు, దోతులు, ఇతర వస్త్రాలు తయారిస్తు నేత కార్మికులు ఉపాధి పొందుతున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పురందర్ మిశ్రా, మోతీలాల్‌సాహు, మునిసిపల్ ప్రతిపక్షనేత మినల్‌చౌటే, అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ బసవరాజు విలేజ్ ఇండస్ట్రీ కార్యదర్శి యశ్వంత్, కుందన్‌కుమార్, మహదేవ్‌కావరే రాయపురే కలెక్టర్ గౌరవ్‌కుమార్, సింగ్ ఎస్‌పి సంతోష్ మునిసిపల్ కమీషనర్ అవినాష్ మిశ్రా, జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ విశ్వజిత్ పాల్గొన్నారు.

STCI ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు సెక్యూరిటీస్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: A/B1 802, A-వింగ్, 8వ అంతస్తు, మరథాన్ ఇన్నోవా, మరథాన్ నెక్స్‌జెన్ కాంపౌండ్, Off: గణ్‌పత్‌రావు కదమ్ మార్గ్, లోయర్ పరేల్ (W), ముంబై 400013
బ్రాంచ్ కార్యాలయం: 401 & 412, ప్రకాష్ దీప్ బిల్డింగ్, 7 టాల్‌స్టాయ్ మార్గ్, న్యూఢిల్లీ-110001.
CIN: U51900MH1994PLC078303 వెబ్‌సైట్: https://stcionline.com
అనుబంధం-IV-A
సెక్యూర్డ్ ఆస్తి/లు యొక్క విక్రయానికి బహిరంగ ప్రకటన-కం-ఇ-వేలం ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 8 & 9)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 ("SARFAESI చట్టం, 2002") సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ("నిబంధనలు") యొక్క నిబంధన 8(16)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద సెక్యూర్డ్ ఆస్తి/లు యొక్క విక్రయానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులుకు ప్రత్యేకంగా ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా క్రింద వివరించబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌డు సెక్యూర్డ్ ఆస్తి/లు, STCI ఫైనాన్స్ లిమిటెడ్, (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే 19.04.2024న ఏవైతే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవో వాటిని మొత్తం సొమ్ము రూ.1,12,01,48,557 (రూపాయలు ఒక వంద మరియు పన్నెండు కోట్లు ఒక లక్ష నలభై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఏడు మాత్రమే) 04.10.2024 నాటికి తదుపరి వడ్డీ కాంట్రాక్చుయల్ రేట్‌ల వద్ద పీనల్ ఛార్జీలు మరియు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులు లేదా ఏవైనా ఇన్సిడెంటల్ చార్జీలు అన్నీ కలుపుకొని చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా నాటెమ్స్ షుగర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత/తనఖాదారుడు) డా. శ్రీ నందకుమార్ (వ్యక్తిగత హామీదారుడు) డా. రామ్‌నాథ్ నందకుమార్ (వ్యక్తిగత హామీదారుడు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రుణ బకాయి రియలైజేషన్ తిరిగి వసూలు నిమిత్తం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఏది ఎలా ఉన్నవీ అలా, అక్కడ ఉన్నది అలా" సహాయంపై ఆధారపడకుండా పద్ధతిపై అమ్మివేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ క్రెడిటార్ 2002 SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద సంక్రమించిన అధికారాలను అందులోని నిబంధనలతో చదువబడే విధంగా వినియోగిస్తూ ఈ దిగువ ఇందుతో పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) ఇ-వేలం ద్వారా విక్రయానికి నిర్ణయించుకొన్నారు.
సెక్యూర్డ్ ఆస్తి/లు యొక్క వివరణ:
ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా, నింద్ర మండలం, కొప్పేడు సమయపురం గ్రామాలు నం.99 వద్ద ఉన్న సర్వే నం.లు 117/3, 133, 123/5 మరియు 124/1లోని సుమారు 84.43 ఎక. విస్తీర్ణం అన్నీ చరాస్తులతో అదనపు మిషనరీ మరియు భవిష్యత్‌లో కట్టబడే మరియు ప్రస్తుత శాశ్వత అన్ని కట్టడాలతో పారిశ్రామిక మెట్ట భూమి అయిన నాటెమ్స్ షుగర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన స్థిరాస్తి మొత్తం అదంతా. భూమి కొలతలు ఈ విధంగా: (ఎ) సర్వే నం.117/3, (ప్రస్తుత సర్వే నం.117/3ఎ)లో ఎక.4-70 సెంట్లు మరియు (బి) చిత్తూరు జిల్లా, నింద్ర మండలం, కొప్పేడు గ్రామం వద్ద ఉన్న సర్వే నం.133లో ఎక.10-13 సెంట్లు, (ఎ) సర్వే నం.123/5లో ఎక.6-83 సెంట్లు, మరియు ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా, నింద్ర మండలం, సమయపురం గ్రామం వద్ద ఉన్న 124/1 సర్వే నం.లో ఎక.62-77 సెంట్లు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పిచ్చాటూరులో పేర్కొన్న విధంగా ఉన్నాయి. దిగువ వివరణలో మరియు దీని ద్వారా పరిమితం చేయబడింది:

| క్ర. సం. | కొనుగోలుదారు పేరు, సర్వే నం. & రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. | సరిహద్దుల యొక్క విస్తరణ | ఎకరాల యొక్క మొత్తం విస్తీర్ణం |
|---|---|---|---|
| 1. | సమయపురం గ్రామంలోని సర్వే నెం.123/5: ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాస్తవానికి జి. కృష్ణ దాస్ అనే ఇద్దరు విక్రేతల నుండి కొనుగోలు చేయబడింది-రెజి. డాక్. నం.826/05.10.1944 మరియు సర్వే నెం.123/4 విస్తీర్ణం 3.15 ఎకరాలు మరియు శ్రీమతి శర్మిష్ట - రెజి. డాక్. నెం.827/30.09.1994 మరియు అదే సర్వే నెం.123/4 విస్తీర్ణంలో 3.68 ఎకరాలు మరియు తరువాత పేర్కొన్న ఇద్దరు భూమి కొనుగోలుదారులను కలపడం ద్వారా సర్వే నెం.123/5 మొత్తం 6.83 ఎకరాల విస్తీర్ణంలో మారింది. | **ఉత్తరం:** ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నం.124 పార్ట్ **దక్షిణం:** సర్వే నం.123 **తూర్పు:** సర్వే నం.లు 128 & 129లో ఉన్న నగరి - నాగలాపురం రోడ్ **పడమర:** సర్వే నం.119 | 6.83 |
| 2. | సమయపురం గ్రామంలోని సర్వే నెం. 124/1: ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాస్తవానికి జి. కృష్ణ దాస్ అనే ఇద్దరు విక్రేతల నుండి కొనుగోలు చేయబడింది - రెజి. డాక్. నెం.826/05.10.1944 మరియు సర్వే నెం.124 విస్తీర్ణం 31.72 ఎకరాలు మరియు శ్రీమతి శర్మిష్ట - రెజి. డాక్. నెం.827/30.09.1994 మరియు అదే సర్వే నెం.124 విస్తీర్ణంలో 31.05 ఎకరాలు మరియు తరువాత పేర్కొన్న ఇద్దరు భూమి కొనుగోలుదారులను కలుపుకొని సర్వే నెం. 124/1 మొత్తం 62.77 ఎకరాల విస్తీర్ణంలో మారింది. | **ఉత్తరం:** సర్వే నం.133 **దక్షిణం:** సర్వే నం.123 **తూర్పు:** సర్వే నం.లు 128 & 129లో ఉన్న నగరి - నాగలాపురం రోడ్ **పడమర:** ఇఫెల్ రూఫింగ్ లిమిటెడ్ | 62.77 |
| 3. | కొప్పేడు గ్రామంలోని సర్వే నెం.117/3: ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాస్తవానికి జి. దశరధ రాజు అనే విక్రేత నుండి కొనుగోలు చేయబడింది-రెజి. డాక్. నెం.412/29.04.1992 మరియు సర్వే నెం.117/3 విస్తీర్ణం 2.35 ఎకరాలు మరియు రెజి. డాక్. నెం.413 /04.05.1992 మరియు సర్వే నెం.117/3 విస్తీర్ణం 2.35 ఎకరాలు మరియు తరువాత పేర్కొన్న ఇద్దరు భూమి కొనుగోలుదారులను కలుపుకొని సర్వే నెం.117/3A మొత్తం 4.70 ఎకరాల విస్తీర్ణంలో మారింది. | **ఉత్తరం:** చెన్నై నుండి తిరుపతి హై రోడ్ **దక్షిణం:** ప్రుడెన్షియల్ సుగర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నం.124 భాగం **తూర్పు:** ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నం.133 భాగం **పడమర:** ఇఫెల్ రూఫింగ్ లిమిటెడ్ | 4.70 |
| 4. | కొప్పేడు గ్రామంలోని సర్వే నెం.133: ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాస్తవానికి విక్రేతల నుండి కొనుగోలు చేయబడింది: (ఎ) (1) ముప్పాల రాజేంద్ర రాజు (2) ముప్పాల రేవంత్ కుమార్ (3) ముప్పాల భాస్కర్ రాజు మరియు (4) ముప్పాల మధులత - రి. డాక్. నం.291/29.04.1994 మరియు సర్వే నం.133 విస్తీర్ణం 0.33 ఎకరాలు మరియు (బి) (1) ముప్పాల నారపరాజు (2) ముప్పాల నరసింహులు రాజు (3) ముప్పాల లక్ష్మీ నారాయణ మరియు (4) ముప్పాల లక్ష్మీ రాజ్యం రి. డాక్. నెం.292/29.04.1994 మరియు సర్వే నెం.133 విస్తీర్ణం 3.13 ఎకరాలు మరియు (సి) (1) ముప్పాల మునల రాజు (2) ముప్పాల చెంగల్ రాజు మరియు (3) ముప్పాల నవీన్ రి. డాక్. నం. 293/29.04.1994 మరియు సర్వే నెం.133 పరిధి 3.00 ఎకరాలు. (డి) (1) ముప్పాల వెంకట రాజు (2) ముప్పాల లీలావతి రి. డాక్. నెం.911/29.10.1994 మరియు సర్వే నెం.133 పరిధి 3.67 ఎకరాలు మరియు ఆ తరువాత నలుగురు భూమి కొనుగోలుదారులు ఒకచోట చేర్చి సర్వేగా మారారు నం.133 మొత్తం విస్తీర్ణం 10.13 ఎకరాలు. | **ఉత్తరం:** చెన్నై నుండి తిరుపతి హై రోడ్ **దక్షిణం:** ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నం.124 భాగం **తూర్పు:** సర్వే నం.లు 128 & 129లో ఉన్న నగరి - నాగలాపురం రోడ్ **పడమర:** ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నం.117/3ఎ భాగం | 10.13 |
| | మొత్తం | | 84.43 |

ప్రస్తుతం ఉన్న అన్ని ఫ్యాక్టరీ బిల్డింగ్‌ల యొక్క వివరణ

| క్ర. సం. | ముఖ్య వివరాలు | టైప్ ఆర్.సి.సి. భవనం చ.అడుగులలో | టైప్ ఎ.సి.సి. భవనం చ.అడుగులలో |
|---|---|---|---|
| 1. | కూలింగ్ టవర్, కూలింగ్ టవర్ పంప్ షెడ్, హాట్ అండ్ కోల్డ్ వాటర్ ఛానల్, రిజర్వాయర్ (చల్లని నీరు), కోల్డ్ & హాట్ వాటర్ సర్క్యులేషన్ ట్యాంక్, సర్వీస్ వాటర్ ట్యాంక్, మినీ కూలింగ్ టవర్, కండెన్సేట్ వాటర్ ట్యాంక్, ETP స్క్రీన్ ఛాంబర్, ETP గ్రీజ్ ట్రాప్, సహా ఫ్యాక్టరీ భవనం ETP మిక్సింగ్ ట్యాంక్, ETP ఏరోబిక్ ట్యాంక్, ETP ఏరోబిక్ ట్యాంక్, ETP క్లారిఫైయర్, ETP రౌండ్ ట్యాంక్, మొలాసిస్ ట్యాంకులు 2 సంఖ్యలు. | 6,243 | 2,05,817 |
| 2. | గోడౌన్‌లు | 97 | 1,10,696 |
| 3. | పాలనా భవనం | 7,788 | 2,734 |
| 4. | క్యాంటీన్లు | 4,585 | |
| 5. | అతిథి గృహం | 5,038 | |
| 6. | స్టాఫ్ క్వార్టర్స్ | 80,213 | |
| 7. | మెషీన్ ఫౌండేషన్ | | |
| | | 1,03,964 | 3,19,247 |

ఇప్పటికే ఉన్న ప్లాంట్ మరియు మెషినరీ యొక్క వివరణ
ఇన్‌స్టాల్ చేయబడినా లేదా భూమికి పొందుపరచబడినా, చేయకపోయినా మరియు ఇప్పుడు వదులుగా పడి ఉన్నా లేదా ఇప్పుడు పడి ఉన్న లేదా ఏ ప్రదేశంలో నిల్వ ఉంచబడినా, రుణగ్రహీత పేరు మీద ఉన్న మరియు/లేదా నిలబడి ఉన్న అన్ని ప్లాంట్ మరియు యంత్రాలు ఇన్‌స్టాల్ చేయాలి లేదా పారిశ్రామిక భూమిని నిర్మించే ఫ్యాక్టరీ వద్ద పొందుపరచబడింది లేదా వదులుగా పడి ఉంది.
తాకట్టు పెట్టబడిన స్థిర ఆస్తులు
స్థిర ఆస్తులలో భాగమైన అన్ని రుణగ్రహీత యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తులో చరా మరియు స్థిరమైన ఆస్తులు స్థిర ఆస్తులలో భాగమైనవి, వీటిలో స్థిరమైన ఆస్తులు ఉంటాయి, వీటిలో స్థిర ఆస్తులు ఉంటాయి, వీటిలో స్థిర ఆస్తులు ఉంటాయి, వీటిలో స్థిర ఆస్తులు ఉంటాయి, వీటిలో స్థిరమైన ఆస్తులు ఉంటాయి. ఇన్‌స్టాల్ చేయబడిందా లేదా భూమికి పొందుపరచబడిందా లేదా అని మరియు ఇప్పుడు వదులుగా పడి ఉన్నా లేదా ఇప్పుడు పడి ఉన్న లేదా నిల్వ చేయబడిన సందర్భాల్లో ఏదైనా లేదా రవాణాలో లేదా ఎప్పుడైనా ఈ భద్రత కొనసాగింపు సమయంలో రుణగ్రహీతకు ఇన్‌స్టాల్ చేయబడిన లేదా పొందుపరచబడిన లేదా వదులుగా లేదా అబద్ధం లేదా రుణగ్రహీత యొక్క కర్మాగారాలు, ప్రాంగణాలు, గిడ్డంగులు మరియు గోడౌన్‌లలో లేదా వాటి గురించి లేదా రుణగ్రహీత యొక్క ఆర్డర్ లేదా స్థానభ్రంశం లేదా రవాణా సమయంలో ఏదైనా పక్షం కలిగి ఉండవచ్చు లేదా ఎత్తైన సముద్రాలలో లేదా ఆర్డర్ లేదా డెలివరీలో, ఎలాగైనా మరియు ఎక్కడైనా రుణగ్రహీత ఆధీనంలో మరియు ప్రత్యామ్నాయం లేదా అదనంగా ఏ పేరుతో పిలిచినా మరియు లేడింగ్ బిల్లులు, షిప్పింగ్ పత్రాలు, బీమా పాలసీలు మరియు ఇతర సాధనాలతో సహా టైటిల్ యొక్క అన్ని పత్రాలు మరియు అటువంటి తరలించదగిన వాటికి సంబంధించిన అన్ని హక్కుల ప్రయోజనాలతో పాటు పత్రాలు.
తాకట్టు పెట్టబడిన వర్తమాన ఆస్తులు
రుణగ్రహీత యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్ స్టాక్‌ల మొత్తం ముడి పదార్థాలు, తయారీ ప్రక్రియలో ఉన్న వస్తువులు, సెమీ-పూర్తి వస్తువులు మరియు అన్ని పూర్తయిన మరియు తయారు చేసిన వస్తువులు మరియు అన్ని దుకాణాలు, భాగాలు మరియు విడిభాగాలతో పాటుగా ఇప్పుడు లేదా ఇకపై కాలానుగుణంగా ఉండవచ్చు ఈ భద్రత కొనసాగే సమయంలో రుణగ్రహీతకు చెందినవి మరియు వాటిని నిల్వ ఉంచవచ్చు లేదా తీసుకురావచ్చు లేదా రుణగ్రహీత యొక్క ఫ్యాక్టరీ, గోడౌన్‌లు మరియు/లేదా వాటి ప్రాంగణంలో లేదా వాటి చుట్టూ ఉన్న లేదా వాటిని ఎక్కడైనా ఉంచవచ్చు, నిల్వ చేయవచ్చు లేదా పడి ఉండవచ్చు లేదా రుణగ్రహీతకి డెలివరీ సమయంలో అటువంటి ముడి పదార్థాలు, ఇన్వెంటరీలు, కథనాలు లేదా వస్తువులు, ఏదైనా స్టోర్స్ స్పేర్స్ మరియు కాంపోనెంట్స్ లేదా ఇతర సారూప్య కదిలే ఆస్తులతో సహా.
బుక్ రుణాలు
రుణగ్రహీత యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు బుక్ రుణాలు, బాకీ ఉన్న సొమ్ములు, స్వీకరించదగినవి, క్లెయిమ్‌లు, డిమాండ్‌లు, బిల్లులు, పెట్టుబడులు, ఒప్పందాలు, ఎంగేజ్‌మెంట్‌లు, సెక్యూరిటీలు, ప్రస్తుతం బకాయి ఉన్న, బకాయి ఉన్న ప్రస్తుత ఆస్తులలో భాగమైన చర ఆస్తులు మరియు చర ఆస్తులపై లేదా హక్కులు చెల్లించదగినది లేదా రుణగ్రహీతకు చెందినది లేదా ఈ సెక్యూరిటీ కొనసాగింపు సమయంలో ఇకపై ఎప్పుడైనా చెల్లించవలసి ఉంటుంది, చెల్లించాల్సిన కారణంగా లేదా రుణగ్రహీతకు చెందినది దాని వ్యాపారంలో మరియు అన్ని ప్రయోజనాలు, ప్రయోజనాలు మరియు చట్టపరమైన సంఘటనలతో పాటుగా.
సెక్యూర్డ్ ఆస్తి/లు వీటికి చెందినవి:
నాటెమ్స్ షుగర్ ప్రైవేట్ లిమిటెడ్
ఇ-వేలం యొక్క వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

| రిజర్వు ధర (రూ. కోటి) | బయానా (EMD) (రూ. కోటి) | బిడ్డింగ్ పద్ధతిలో ఇంక్రిమెంట్ (రూ. కోటి) | సెక్యూర్డ్ ఆస్తి/లు యొక్క తనిఖీ తేదీ మరియు సమయం | బిడ్ దరఖాస్తు ఫారం యొక్క దాఖలుకు చివరి తేదీ | ఇ-వేలం యొక్క తేదీ & సమయం |
|---|---|---|---|---|---|
| 130.00 | 13.00 | 0.10 | 08.10.2024 (ఉ.11.00 గం. నుండి సా.5.00 గం.కు) | 14/10/2024 | 15.10.2024 (ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.కు) |

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి STCI ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్స్, వెబ్‌సైట్ అంటే https://stcionline.com మరియు M/s e-Procurement Technologies Ltd. (సర్వీస్ ప్రొవైడర్) పోర్టల్‌లో అందించిన ఇ-వేలం కోసం లింక్‌ను చూడండి) https://sarfaesi.auctiontiger.net.
ఎన్కంబరెన్స్:
1. అటాచ్‌మెంట్ నోటీసులు రెఫ. నం. 20210555YL000000EE2D తేదీ 25/05/2021 మరియు చూడండి. నం. 20210055YL000000DEF0 తేదీ 10/06/2021న అసిస్టెంట్ కమిషనర్, సెంట్రల్ ట్యాక్స్, తిరుపతి GST డివిజన్ జారీ చేసింది. ఈ నోటీసులను STCI ఫైనాన్స్ లిమిటెడ్ సవాలు చేసింది. 02/06/2021 నాటి ఉత్తర్వు ద్వారా ఆంధ్రప్రదేశ్ గౌరవనీయమైన హెచ్‌సి పేర్కొన్న నోటీసుల ఆపరేషన్‌పై స్టే ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.
2. 22/09/2023 తేదీన అటాచ్‌మెంట్ నోటీసు జారీ చేయబడింది u/s 27 A.P. రెవెన్యూ రికవరీ యాక్ట్, 1864 తహసీల్దార్, నింద్ర మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ ద్వారా జారీ చేయబడింది. ఈ నోటీసును STCI ఫైనాన్స్ లిమిటెడ్ సవాలు చేసింది. 09/10/2023 నాటి ఉత్తర్వు ద్వారా ఆంధ్రప్రదేశ్ గౌరవనీయమైన హెచ్‌సి పేర్కొన్న నోటీసు యొక్క ఆపరేషన్‌పై స్టే ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.
3. Ld ఆమోదించిన 16/02/2023 నాటి అటాచ్‌మెంట్ ఆర్డర్. సీనియర్ సివిల్ జడ్జి, పుత్తూరు, చిత్తూరు, ఏపీ ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో కె. సోమశేఖర్ నాయుడు వర్సెస్ నాటెమ్స్ షుగర్ ప్రైవేట్ లిమిటెడ్. Ltd. బేరింగ్ నంబర్ E.P. O.Sలో 2022 యొక్క నం. 15 2021 యొక్క నం. 25. పేర్కొన్న ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్‌లో STCI ఫైనాన్స్ లిమిటెడ్ ఇప్పటికే 22/08/2024 నాటి తన మెమోను మరియు 19/09/2024 నాటి అభ్యంతరాలను పేర్కొన్న అటాచ్‌మెంట్‌పై అభ్యంతరం వ్యక్తం చేసింది.
4. ఏ ఇతర చిక్కులు తెలియవు.
తేది : 04.10.2024
ప్రదేశం : చిత్తూరు, ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి, STCI ఫైనాన్స్ లిమిటెడ్
ఇ-మెయిల్: eauction@stcionline.com
టెలిఫోన్ - 022 61425181/182/100

# వార్త

మన జీవితాన్ని మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.

-ఎ.బెర్గ్

# అంతర్ధానమవుతున్న వన్యప్రాణులు

దేశంలో వన్యప్రాణుల సంరక్షణ యేటాకోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, వీటన్నింటి కంటే మించి రాజకీయ జోక్యంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అరణ్యాలను వన్యప్రాణులను స్మగ్లర్ల వేటగాళ్లకు వదిలి అధికారులు జనారణ్యానికి పరిమితం అవుతున్నారు. ఫలితంగా అధికారులు ఒక దిక్కు, అడవులు ఒక దిక్కు కావడంతో కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. యేడాది యేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తుంది. రెండువేల సంవత్సరంనుంచి ఇండియాలోదాదాపు యాభైయేడు లక్షల ఎకరాల విస్తీర్ణంలో భారీ వృక్షాలతో పాటు పెద్దఎత్తున చెట్లు అదృశ్యమైపోయాయని ఇటీవల గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ నివేదిక వెల్లడించింది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రానురాను అటవీ సంపద తరిగిపోతున్నది. పర్యావరణానికి విఘాతం కలగడంతో పాటు ఈ అడవులను స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, ఏనుగులు, దుప్పులు, జింకలు, అడవిపందులు, ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవులను, వన్యప్రాణుల రక్షణ కోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు పాలకులు చెప్తున్నా అడవుల నరికివేత ఏమాత్రం తగ్గడంలేదు. ఆమధ్య కడప జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహనం ప్రమాదానికి గురై లక్షలాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలతోపాటు ఐదుగురు సజీవదహనం అయ్యారు. వీరంతా తమిళనాడు నుంచి చెట్లు నరకడానికి వచ్చిన కూలీలు మాత్రమే. ఎర్రచందనమే కాదు భారీ టేకు చెట్లతోపాటు విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉంది. దీంతో ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. అటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఆహారం కోసంవచ్చి గ్రామాలపై దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా రైతుల పంటలు విధ్వంసానికి గురవుతున్నాయి. దేశవ్యాప్తంగా కూడా వన్యప్రాణులు మైదానాల్లోకి వచ్చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహారాయిచ్ జిల్లాలో తోడేళ్ల గుంపు ఆ ప్రాంత ప్రజలకు కంటిమీద నిద్ర లేకుండా చేస్తున్నది. ఇప్పటికే పదిమందికిపైగా ఈ తోడేళ్ల దాడుల్లో మృతిచెందారు. గతనెల మొదటివారంలో తెల్లవారుజామున తన పక్కనే నిద్రిస్తున్న ఐదేళ్ల కుమారుడిని ఒక తోడేలు నోటకరుచుకొని లాక్కెళ్లుతున్న సమయంలో ఆ బాలుడు వేసిన కేకలకు ఆ తల్లి తోడేలుపై పోరాటం చేసింది. సహాయం కోసం కేకలు వేయడంతో దీంతో ఆ చిన్నారిని వదిలి ఆ తోడేలు పరారైంది. ప్రాణాలకు తెగించి బిడ్డను రక్షించుకున్న మాతృమూర్తి ధైర్య సాహసాలు ప్రదర్శించి కుమారుడిని కాపాడుకోగలిగింది. తోడేళ్ల గుంపును నియంత్రించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కనిపిస్తే కాల్చివేత ఉత్తుర్వులు కూడా జారీ చేసింది. ఇక అడవుల్లో ఉండాల్సిన పందులు, కోతులు, కొండముచ్చులు, జనారణ్యంలోకి ప్రవేశించి ప్రధానంగా రైతుల పంటలకు భారీ నష్టం చేకూరుస్తున్నాయి. ఈ వన్యప్రాణుల నుంచి కాపాడమని రైతులు ఆయా స్థానిక అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తమ పొలాల రక్షణ కోసం విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయడంతో ఎన్నో వన్యప్రాణులు విద్యుత్ ఘాతానికి గురై మరణిస్తున్నాయి. పెద్దపులి సైతం ఇలా విద్యుత్ఘాతానికి గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మరికొందరు వ్యూహం ప్రకారం పెద్దపులి, చిరుత పులులను మట్టుపెట్టేందుకు రసాయనికాలు వాడుతున్నారు. దండకారణ్యంలో పులుల వధ పెరిగిపోయిందనే వార్తలు అందుతున్నాయి. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరగడంతో స్మగ్లర్లు ఒక వ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నట్లు సమాచారం. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు తదితర పదిహేను పులి శరీరభాగాలకు దేశంలో మంచి డిమాండ్ ఉంది. దంతాలతోపాటు ఇతర శరీరభాగాలకు డిమాండ్ పెరగడంతో ఏనుగులవధ కూడా జరుగుతున్నది. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు, పేలుడు పదార్థాలతో ఏనుగులను చంపే కార్యక్రమం రానురాను పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఆ మధ్య కేరళలో పాలకాట్ జిల్లాలోని అట్టపురి గ్రామ సమీప సైలెంట్ వ్యాలి అటవీ ప్రాంతంలో పదిహేనేళ్ల గున్న ఏనుగు ఆహారం కోసం వచ్చింది. ఆకలి తీర్చుకునేందుకు ఎద్దైనా దొరుకుతుందేమోనని చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడుపదార్థాలు కుక్కిన పైనాపిల్ పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఉన్న ఆ మూగజీవి నోటికందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, నాలుక, దవడ పూర్తిగా ముక్కలు ముక్కలుగా ఛిద్రమైపోయాయి. గాయాల నుంచి వెలువడే నొప్పి, మంట తాళ్లలేక ఆ ఏనుగు పసిపాపలా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటినీరు కోసం గ్రామంలోని వీధులగుండా పరుగెత్తి సమీపంలో ఉన్న విలియార్ నదిలో పడి ప్రాణాలు విడిచింది. అత్యంత హృదయవిదారకమైన సంఘటనపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున స్పందనలు వచ్చాయి. ఇలా ఎన్నో వన్యప్రాణులు బలైపోతున్నాయి. అడవుల్లో ఆహారం దొరక్క జనారణ్యంలోకి వచ్చి ప్రాణాలు వదులుతున్నాయి. అడవులు వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.



మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్యకానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

ప్లినీ



లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్యసిద్ధి జరుగుతుంది.

అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## మద్యాన్ని నిషేధించాలి

నాదేశం బిచ్చగాళ్ల మయమయినా సహించవచ్చునేమో కానీ ఒక్క తాగుబోతు కూడా ఉండకూడదని మహాత్మా గాంధీ కలలు కన్నారంటే ఆనాడే ఈ దురాచార దుర్వ్యసనం దర్శనం ఇచ్చిందని తెలుస్తోంది. ఈ అనాచారం దినదినప్రవర్ధమానమవుతూ గాంధీయిజంనుండి బ్రాందీయిజంగా మారిపోయింది. ఆర్థికవనరుల కోసం ప్రభుత్వాలు కూడా లిక్కర్ అమ్మకాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఇందులోనూ కల్తీయే. వీటిని తాగి అనారోగ్యం పాలవుతూ మరణిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. నిజంచెప్పాలంటే ఆహారపదార్థాలన్నీటిలోనూ కల్తీలే కానవస్తున్నాయి. చివరకు భగవంతుడి ప్రసాదంలోనూ కల్తీయే. బ్రాందీషాపులున్నంత కాలం మహాత్మాగాంధీని స్మరించడం అపచారమే అవుతుంది. ఏలుతున్నవారు గుర్తించాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఇదేనా మీ నిజాయితీ

కుబేరుల భరతం పడతామని, స్విస్ బ్యాంకులో ఉన్న నల్ల ధనాన్ని తెప్పిస్తామని, ప్రజలను ధనవంతులను చేస్తామని ఇలా ఎన్నో చెప్పిప్రజల అరచేతిలో వైకుంఠం చూపించారు. వారు తన మాటల మాయలో పడిపోయేలా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే ఆర్భాటపు ప్రచారం చేసుకోవడం ధరలు పెంచడం మొదలుపెట్టారు. 2014నుంచి ఇప్పటి వరకు ప్రజలు నిత్యం వాడుకునే సరుకుల ధరలన్నీ పెరుగుతూనే ఉన్నాయి. రోజురోజుకు పేదజనం భుజాలమీద వాటి భారంపెరుగుతూ మోయలేనంతఅవుతోంది. వాటిని తగ్గించే ప్రయత్నం చేయకుండా విదేశాల్లో తిరుగుతున్నారు ప్రధాని.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల మలేరియా, డేంగీ, టైఫాడ్ వంటి వ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతోదోమల గుడ్లుపెట్టి ఎక్కువవునరుత్పత్తి అయ్యే అవకాశంఉంది. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందు కొట్టాలి. అధికారుల ప్రజల సమిష్టి కృషి తో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు.

-కె.నారాయణస్వామి, నల్గొండ

## రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

ప్రజల కష్టార్జితాన్ని సులువుగా నిమిషాలలో దోచేస్తున్నారు నేడు సైబర్ నేరగాళ్లు. వీరిబారిన పడి నిత్యం ఎందరో అమాయకులు మోసపోతున్నారు. రోజుకో తీరున, రోజుకో పేరున కొత్త రకాల మోసాలతో జనాలని దోచుకుంటున్నారు. ఇంట్లో డబ్బుకు దొంగలభయం, బ్యాంకులో డబ్బులకు సైబర్ నేరగాళ్ల భయం అనే విధంగా నేడు ధనంభద్రంగా దాచుకునే అవకాశం లేకుండాపోయింది. దీనిపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలుతీసుకోవాలి. బ్యాంకులు కూడా కొత్తరకం టెక్నాలజీని వినియోగించి వినియోగదారుడి ధనాన్ని కాపాడే ప్రయత్నం చేయాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. కొత్త లింకులను పరిచయం లేనివారి నుండి వచ్చే కాల్స్ మెసేజ్లు నోటిఫికేషన్లు తెరవద్దు. ఓటిపిలు చెప్పకూడదు. ఒకవేళ ఏదైనా జరిగితే వెంటనే సైబర్ పోలీసులను ఆశ్రయించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పెరుగుతున్న అంతర్జాల వినియోగం

ఇటీవల కాలంలో అంతర్జాల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. రీల్స్ పేరిట వెర్రిచేష్టలు, ఆన్‌లైన్ గేమ్స్ మోసాలు, ఆన్‌లైన్‌లోనే వేధింపులు ఇంకా అనేక రకాల సైబర్ మోసాలను తరచూ మనం చూస్తూనే ఉన్నాం. వీటిబారిన పడకూడదంటే పాఠశాల, కళాశాలస్థాయి నుండి అంతర్జాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పౌర సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలి. అంతర్జాలం మంచికోసంవినియోగించుకుంటే ఎంతోసమాచారాన్ని ఇస్తుంది. అలాగే చెడుకోసం వినియోగిస్తే జీవితాలను నాశనం చేస్తుంది.

-ఎం. ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

## అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి

రెండు తెలుగు రాష్ట్రాల్లో అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి. ఇంకా చాలా చోట్ల అండర్ బ్రిడ్జిలు నిర్మించుటకు సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. రైల్వేశాఖ అండర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యం ఇస్తుంది. కాబట్టి అవసరం ఉన్న చోట నిర్మితం కావడానికి టెండర్‌లను పిలవాలి. అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగదు. ఎక్కువగా ప్రజలు తిరిగే మార్గంలో, డిమాండ్ ఉన్నచోట వీటి నిర్మాణం తప్పకుండా జరగాలి. రైల్వేశాక సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడితే బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భావితరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే

**దేశాన్ని ముందుకు నడిపే అతిరథ మహారథులను తయారు చేయగల శక్తియుక్తులు ఉపాధ్యాయుల ఆలోచనల్లో నిక్షిప్తమై ఉన్నాయి. ఉత్తమ విద్యతో పాటు, క్రమశిక్షణ, అణకువ, పెద్దల పట్ల గౌరవం నేర్పగలిగిన ఏకైక వ్యవస్థ విద్యావ్యవస్థ. అలాంటి విద్యావ్యవస్థను మెరుగుపరచి, నైపుణ్యత గల విద్యను కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరికీ ఉచితంగా బోధించాలి. ఇకనైనా విద్యావేత్తలు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య కోసం విశేష కృషి చేయాలి. ఉపాధ్యాయులు తమ హక్కులతో పాటు భావితరాల పట్ల గురుతరమైన బాధ్యత ప్రదర్శించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఉపాధ్యాయులు ఉత్తమమైన విద్యా బోధనతో విద్యార్థుల్లో నిద్రాణమైన ప్రతిభను, సామర్థ్యాన్ని వెలికితీసి, నవసమాజ నిర్మాణానికి ఉపకరించే విధంగా తీర్చిదిద్దటంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఉపాధ్యాయులు విద్యాబోధనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, భావితరాల భవిష్యత్తు అంధకారబంధురమైపోతుంది. ప్రపంచంలోని సమస్యలన్నింటికీ విలువలతో, నైపుణ్యంతో కూడిన విద్య ద్వారా మాత్రమే పరిష్కారం లభిస్తుంది. నేటి ప్రపంచం అల్లకల్లోల సాగరంలా అగుపించటానికి మూలకారణం సహేతుకమైన, నిర్మాణాత్మకమైన విద్య లభించకపోవటమే. వర్తమాన ప్రపంచంలో అనేక విద్రోహసంఘటనలు జరుగుతున్నాయి. యువత చెడుదారుల్లో పయనిస్తున్నది. వ్యసనాల కోసం యువత అసాంఘిక శక్తులతో చేతులు కలిపి, ప్రపంచాన్ని అధోగతి పాలుచేస్తున్నది. విలువలు మృగ్యమైపోతున్నాయి. స్వార్థం పరాకాష్ఠకు చేరింది. డబ్బుకోసం ఎంతకైనా తెగించే పరిస్థితులు నెలకొంటున్నాయి. పెద్దరికానికి విలువ లేకుండా పోయింది. విలాసాలు పెరిగిపోతున్నాయి. వివేకం నశించిపోయింది. విద్య వ్యాపారంగా మారిపోయింది. ఉద్యోగాలు బ్రతుకు భద్రత కోసమే తప్ప బాధ్యత కోసం కాదన్న భావన చాలా మంది మనస్సుల్లో ప్రబలంగా నాటుకుపోయింది. సంస్కారం కనుచూపుమేరలో కానరావటం లేదు. సమాజంలో అనైతిక ధోరణులు పెరిగిపోతున్నాయి. అరాచకాలు, మోసాలు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంలా మారిపోతున్నాయి. ఎందుకు ఇలాంటి ధోరణులు పెరిగిపోతున్నాయి? మనిషి విలువ ఎందుకిలా దిగజారిపోతున్నది? అని ఒక్కసారి విశ్లేషిస్తే సకల అనర్థాలకు మూలకారణం అవగతమవుతుంది. పూర్వకాలంలో కూడా ఎన్నో అరాచకాలు, అనైతిక చర్యలు కొనసాగిన మాట నిజం. అప్పట్లో నిరక్షరాస్యత అధికం. పుస్తక జ్ఞానం, లోకజ్ఞానం తక్కువ. చదువుకున్న కొద్దిమంది సంస్కారయుతమైన జీవనం కొనసాగించేవారు. సత్ప్రవర్తనతో జీవించేవారు. సమాజహితానికి పాటుపడేవారు. విలువల ఆధారంగా విద్యకొనసాగింది. సమాజంలో కొన్ని కట్టుబాట్లు యువత భవితకు మార్గాన్ని నిర్దేశించేవి. నాడు మంచిచెడుల విచక్షణవలన దేశం, ప్రపంచం ఒక క్రమపద్ధతిలో ముందుకు సాగిన పరిస్థితులుండేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు కనిపించటంలేదు. చదువులు కేవలం వ్యక్తిగత స్వార్థం కోసం, జీవనోపాధి కోసంమాత్రమే ఉపయోగపడుతూ విశాలమైన ప్రజా ప్రయోజనాలు విస్మరించబడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్ది, సమాజాన్ని అభ్యుదయ పథంలో నడిపించటానికి నికార్సయిన, నిర్మాణాత్మకమైన చదువులు కావాలి. కేవలం ఉపాధ్యాయుల వలనే ఈ మహత్కార్యం సాధ్యపడుతుంది. ఒకప్పుడు అక్షరాస్యత వలన మాత్రమే అజ్ఞానం హరించబడుతుందనే వాదనతో అక్షరాస్యత పెంపుదలకోసం అనేక ప్రయత్నాలు జరిగాయి. అయితే అక్షరాస్యత పెరిగినా, విద్యావంతుల శాతం పెరిగినా ప్రపంచంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు మాత్రం అలాగేఉన్నాయి. సరైన విద్య అందకపోవటం, విద్య యొక్క నిజమైన విలువను గుర్తించకపోవటమే సకల సమస్యలకు కారణమని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఈ విషయాన్ని గుర్తించిన యునెస్కో, ఐ.ఎల్.ఓ., ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు నేటి ప్రపంచానికి ఉన్నతమైన భావాలు గల ఉపాధ్యాయులు అవసరమని, ఉపాధ్యాయులవలనే ప్రపంచంలో సకారాత్మకమైన మార్పులు సంభవిస్తాయని భావించాయి. ఉపాధ్యాయులపట్ల గౌరవ భావాన్ని పెంపొందించటానికి, భావి పౌరుల పట్ల వారి గురుతరమైన బాధ్యతను గుర్తు చేయటానికి, 1994వ సంవత్సరంనుండి ప్రతి ఏటా అక్టోబర్ 5వ తేదీన "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం' నిర్వహిస్తున్న విషయం విదితమే.



ఉపాధ్యాయులంతా సమావేశమై భావితరాల కోసం కార్యాచరణ ప్రణాళిక నిర్దేశించుకోవటమే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ వృత్తిపట్ల అంకిత భావం ప్రదర్శించాలి. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి. ప్రపంచంలో ఈనాటికీ నాణ్యమైన విద్యఅందటం లేదు. అమెరికా, స్వీడన్, కెనడా, జర్మనీ, డెన్మార్క్, యు.కె, ఆస్ట్రేలియా, జపాన్ నెదర్లాండ్ లాంటి దేశాలు ఉత్తమ విద్యావ్యవస్థలను కలిగి ఉన్నాయి. భారతీయ విద్యావ్యవస్థలో మరికొన్ని మార్పులు జరగాలని, నాణ్యమైన విద్య కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవలసిన అవసరం ఉందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచం మొత్తంలోవిదేశాల్లో విద్యనభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారు. భారతీయుల మేధస్సు వివిధ దేశాల అభివృద్ధికి ఆలంబనగా మారుతున్న నేపథ్యంలో మనదేశంలోని విద్యావ్యవస్థను మెరుగుపరచి, నాణ్యమైన విద్యాప్రమాణాలతో కూడిన విద్యను అందజేయగలిగితే, బ్రెయిన్ డ్రెయిన్ సమస్యను అరికట్టవచ్చు. పాఠశాలల్లోను, కళాశాలల్లోను, విశ్వవిద్యాలయాల్లోను మెరుగైన విద్యా ప్రమాణాలను నెలకొల్పాలి. విద్యార్థి దశలో పాఠశాల విద్య అత్యంత కీలకం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలనుకల్పించి, నాణ్యమైన విద్య కోసం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి. ఉపాధ్యాయుల్లో నైపుణ్యం పెరిగితే, విద్యార్థులు కూడా చదువుల్లో ఉన్నతంగా రాణించగలరు. భావితరాలకు ఉజ్వలమైన భవిష్యత్తును అందించటం ఉపాధ్యాయుల బాధ్యత. ఉపాధ్యాయులను కేవలం విద్యాబోధనకు మాత్రమే వినియోగించుకోవాలి. ఉపాధ్యాయులు బోధనేతర అంశాలపై దృష్టి కేంద్రీకరించటం వలన అంతిమంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా నాణ్యతా ప్రమాణాలు గల విద్యను భావితరాలకు అందించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురు శిష్యుల సంబంధం మాత్రమే కారాదు. జ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింపచేసి, అభివృద్ధికి భావిపౌరులు దోహదపడేలా ఉపాధ్యాయులు తమను తాము తీర్చిదిద్దుకోవాలి. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్ నాందీవాక్యం పలికింది. అజ్ఞానమనే అంధకారం నుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింపజేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ఉపాధ్యాయుల ఆలోచనల్లోనే నిజమైన ప్రపంచ నిర్మాణం ఆధారపడి ఉంది. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే క్రమంలో ముందుగా ఉపాధ్యాయులు తమను తాము ఉన్నతంగా సంస్కరించుకోవాలి. వారి ధ్యాసంతా విద్యార్థులపై కేంద్రీకరించినప్పుడే ఉత్తమఫలితాలు సాధించవచ్చు. ఏ దేశమైనా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే ప్రజలకు సజావుగా జీవించటానికి మౌలిక సదుపాయాలు అందుతాయి. జీవనోపాధి లభిస్తుంది. ప్రజలంతా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జీవించగలిగినప్పుడే అలజడులు, అరాచకాలు తగ్గి ప్రశాంత వాతావరణం ఏర్పడి, శాంతిభద్రతలు నెలకొని, దేశం, ప్రపంచం అభివృద్ధి పథంలో పయనించటానికి ఆస్కారం ఏర్పడుతుంది. వీటన్నింటికీ మూలాధారం విద్య. విద్య ద్వారా సాధించలేనిదంటూ ఏదీ లేదు. అలాంటి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికీ అందాలి. ప్రభుత్వాలు ఈ విషయంలో దృష్టి సారించాలి. ఉపాధ్యాయులకు ఇతర బాధ్యతలను అప్పగించకూడదు. ప్రస్తుత ప్రపంచ విద్యావ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తూ ఉపాధ్యాయులంతా నిరంతరం ద్విగుణీకృతోత్సాహంతో పని చేయాలి. లేకపోతే ప్రభుత్వ విద్య కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ రంగాల్లోని పరిశ్రమలు ఎలా మూతపడి ప్రైవేటు రంగం గుప్పిట్లోకి వచ్చాయో, అలాగే సత్వరమే మేలుకోకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థ కూడా సమీప భవిష్యత్తులో కుప్పకూలిపోయి పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితులు అగుపిస్తున్నాయి. దేశాన్ని ముందుకు నడిపే అతిరథ మహారథులను తయారు చేయగల శక్తియుక్తులు ఉపాధ్యాయుల ఆలోచనల్లో నిక్షిప్తమై ఉన్నాయి. ఉత్తమ విద్యతో పాటు, క్రమశిక్షణ, అణకువ, పెద్దల పట్ల గౌరవం నేర్పగలిగిన ఏకైక వ్యవస్థవిద్యావ్యవస్థ. అలాంటి విద్యావ్యవస్థను మెరుగుపరచి, నైపుణ్యత గల విద్యను కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరికీ ఉచితంగా బోధించాలి. ఇకనైనా విద్యావేత్తలు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య కోసం విశేష కృషి చేయాలి. ఉపాధ్యాయులు తమ హక్కులతో పాటు భావితరాల పట్ల గురుతరమైన బాధ్యత ప్రదర్శించాలి.

# శబ్దకాలుష్య నివారణ చర్యలు అమలవుతాయా?

డి.జె మోహన రావు

హైదరాబాద్ నగరంలో ఊరేగింపుల సందర్భంగా డిజె సౌండ్స్, బాణాసంచా కాల్చడాన్ని పోలీసులు నిషేధించడం చాలా శుభపరిణామ నిర్ణయం. నిషేధిత నిర్ణయాలు తీసుకున్న దేశవ్యాప్తంగా చర్చలజరిగి దేశమంతా ఇటువంటి చట్టాలు తేవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఈ మధ్యకాలంలో డిజె బాక్స్ శబ్దాల హోరులో డాన్స్ చేస్తూ ఉన్న సమయంలోనే కొంతమంది యువకులు కుప్పకూలి మరణించిన వార్తలు చూస్తున్నాం. అకస్మాత్తుగా కలిగే ఈ చావులకు డిజె సౌండ్స్ నుండి వచ్చే అధిక తీవ్రత కలిగిన శబ్దాలు నేరుగా ఈ కంపనాలు హృదయం మీద ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దన్నయినా శబ్దకాలుష్యమే అని, అరవై ఐదు డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దతీవ్రతను డెసిబెల్స్ (డిబి) ప్రమాణాలలో కొలుస్తారు. ఈ తీవ్రత నివాస ప్రాంతాలలో 55డిబి వరకు, ట్రాఫిక్లో 70 డిబి వరకు ఉండొచ్చని తేల్చింది. యుఎన్ఈపి ఫ్రాంటియర్ 2022 నివేదిక ప్రకారం దక్షిణాసియాలోని 13శబ్దకాలుష్య నగరాలలో ఐదు మనదేశంలో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మోరదాబాద్ 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89 డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగు స్థానాలను ఆక్రమించాయి. వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఈ కాలుష్యానికి గురవుతారు. పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పుతోపాటు వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్ వ్యాధులను, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలను కలుగచేస్తాయి. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. పనులు చేసే వారి ఏకాగ్రతపై ప్రభావం చూపి వారు చేసే పనిలో నాణ్యతను దెబ్బతీస్తుంది. పాఠశాలల చుట్టూ అధిక శబ్దాకారకాలు విద్యార్థుల చదువుపై పడుతుంది. రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగుతుంది. ఇంకా సాధారణ శబ్దానికి మించి ఒక డెసిబుల్ పెరుగుదల గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంపునకు కారణం అవుతుందని తాజా అంతర్జాతీయ అధ్యయన నివేదికలు తెలుపుతున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శబ్దస్థాయిలను ట్రాక్ చేయడం, ప్రమాణాలను నిర్ణయించడం, అధికశబ్దం మూలాలను నియంత్రించేలా రాష్ట్రయూనిట్ల ద్వారా నిర్ధారించడం చేస్తుంది. ఏజెన్సీ మాన్యువల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా సెన్సార్‌లు ప్రధాన నగరాల్లో బిగించబడ్డాయి. కొన్ని నగరాల్లో రియల్‌టైమ్‌లో శబ్దస్థాయిలను ట్రాక్ చేసేసౌకర్యం కూడా ఉంది. మనదేశంలో శబ్దకాలుష్యం రూల్స్ 2000 ద్వారా ప్రత్యేకంగా శబ్దకాలుష్యం నియంత్రించబడుతుంది. మోటారు వాహనాలు, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, డీజిల్ జనరేటర్లు, కొన్ని రకాల నిర్మాణ సామాగ్రి కోసం శబ్దప్రమాణాల పర్యావరణ నియమాలు-1986 చట్టంఉంది. ముందుగా డిజె సౌండ్ సిస్టం వినియోగించే వారిపై చట్టాలు అమలు చేసి సరైన చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హారన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని ఆపాలి. బోధనా సంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో అధిక శబ్దంచేయడాన్ని నిషేధించాలి. వాణిజ్య ఆస్పత్రి పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనికి పరిమితులుండాలి. అటవీ పర్వత ప్రాంతాల్లో మైనింగ్ వద్ద తక్కువ శబ్దం పేలుడు పదార్థాలను వినియోగించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. వీటిని రోడ్లు, పరిశ్రమల ఆవరణలోపెంచాలి. చట్టాలను అతిక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

# ఉగ్రవాదానికి పాక్ వత్తాసు ఇంకెంతకాలం?

రవికాంత్ నూతలపాటి

పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తన ప్రసంగంలో కాశ్మీర్‌పై మంట రగిలించేలా చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే పాకిస్థాన్‌కి ప్రధానిగా ఉన్నారా, లేదా టెర్రరిస్ట్ గ్రూప్‌లకు అధినేతగా ఉన్నారా అన్న విషయం విస్మయానికి గురిచేస్తున్నది. ప్రపంచ ప్లాట్‌ఫారమ్‌లపై పాకిస్థాన్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని, దీనివలన ఇప్పుడిప్పుడేప్రశాంత వాతావరణానికి అలవాటుపడుతున్న జమ్మూకాశ్మీర్, పాకిస్థాన్ ఆక్రమిత గిల్గిట్ బాల్టిస్థాన్‌ల మధ్య తీవ్ర వైరుధ్యాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ఇటీవల జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 57వ సెషన్‌లో పాల్గొన్న పాక్‌ప్రధాని కాశ్మీర్‌పై దశాబ్దాలుగా పాకిస్థాన్ చేస్తున్న వ్యతిరేక కథనాలను చూస్తుంటే ఇది పాకిస్థాన్ దిగజారుతనానికి, అస్తవ్యస్తతకు ప్రతిబింబంగా కనపడుతుంది. ప్రజాస్వామ్యబద్ధ పరిపాలనలో ఉన్నట్లు బాహ్యప్రపంచంలో పాకిస్థాన్ నటిస్తుంది. కానీ నిజానికి పాకిస్థాన్ ప్రభుత్వాన్నిగానీ, ప్రభుత్వ పెద్దలను గానీ నడిపించేది మాత్రం ఆ దేశ సైనిక వ్యవస్థ, ఐఎస్ఐ గూఢచార సంస్థల నియంత్రణలోనే ఉన్నాయి, ఉంటాయి కూడా. కాబట్టి పాకిస్థాన్ ఎప్పటికి ఒక టెర్రరిస్ట్ దేశంగా ప్రపంచంలో ముద్రపడింది. ఇన్నితెలిసి కూడా ప్రధాని షరీఫ్ వ్యాఖ్యలు చూస్తుంటే ఆ ప్రభుత్వం చట్టబద్ధతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ దేశఆర్థికవ్యవస్థ పూర్తిగా క్షీణించి అన్నిరంగాలు దివాలా తీశాయి. వికసిత భారత్ స్ఫూర్తితో భవిష్యత్లో భారతదేశం విశ్వగురు కలను నిజం చేయాలంటే కచ్చితంగా పాక్ ఆక్రమిత గిల్గిత్ బాల్టిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లను సాధ్యమైనంత త్వరగా తిరిగి భారత్ ఆధీనపరుచుకోవాలి అది చాలా అవసరం. ఎందుకంటే భారతదేశంలోని కాశ్మీర్ ముస్లింలు క్రీడలు, విద్య, సాంస్కృతిక వంటి రంగాలలో అంతర్జాతీయ ప్రతినిధులుగా వెలుగొందుతున్నప్పటికీ, పాకిస్థాన్, భారతదేశానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ యువతను ఫిరంగుల్లా ఉపయోగించుకుంటూ వారి భవిష్యత్‌ను సమూలంగా నాశనం చేస్తున్నారు. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్‌లోని అమాయకులను చంపడానికి మతం ముసుగులో జిహాద్ అని నూరిపోసి ఉగ్రవాదులుగా పంపుతోంది. అందుకు ఉదాహరణ ఇటీవల రైసిజిల్లాలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన రెండేళ్ల చిన్నారి, యువత, ఒక వృద్ధుడి వృతాంతమే నిదర్శనం. ఇవి మానవ హక్కుల ఉల్లంఘనకే వర్తిస్తాయి. వీటన్నింటికి కారణం పాకిస్థానేనని ప్రపంచ సమాజం గుర్తించాలి. ఇంత దారుణాలకు తెగిస్తున్న పాకిస్థాన్ చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు ఐక్యరాజ్యసమితిలో పాక్‌ప్రధాని షరీఫ్ చేసి



న ప్రసంగంలో ఆర్టికల్ 370 రద్దును భారతదేశం వెనక్కి తీసుకోవాలని, జమ్మూకాశ్మీర్ సమస్యకు 'శాంతియుత' పరిష్కారం కోసం పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని చెప్పడం, ఇంకా తన ప్రసంగంలో పాక్‌పై భారత్ ఎలాంటి దురాక్రమణకు దిగినా పాకిస్థాన్ అత్యంత నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని చెప్పడం, ఇరు దేశాల మధ్య శాంతిని కాపాడుకోవాలంటే ఆగస్టు 2019లో భారత ప్రభుత్వం తీసుకున్న జమ్మూకాశ్మీర్ రీఆర్గనైజేషన్ బిల్ చట్టవిరుద్ధమైనదని ఆ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, శాంతియుత తీర్మానంకోసం పాకిస్థాన్‌తో సంభాషణకు దిగాలనే గొంతెమ్మ కోరికలు కోరడం కూడా విడ్డూరంగా ఉన్నది. ఇంకా ప్రధాని షరీఫ్ మాట్లాడుతూ భారతదేశం తన సైనిక సామర్థ్యాలనుపాకిస్థాన్ సరిహద్దుల్లో భారీగా విస్తరించడంలో నిమగ్నమై ఉందని చెప్పడం, ఇంకా ఐక్యరాజ్యసమితి భద్రతా తీర్మానాలు, కాశ్మీరీ ప్రజల కోరికలను అనుగుణంగా జమ్మూకాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించాలని ఆయన పేర్కొనడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నది. పాక్ ప్రధాని ప్రసంగానికి భారత్ దీటుగా జవాబివ్వటం ఆ దేశానికి మింగుడుపడటం లేదు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ భావికా మంగళానందన్ చేసిన ప్రసంగంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రేలాపణలు కేవలం జమ్మూకాశ్మీర్‌లో ప్రశాంతత లేకుండా చూడాలనే అనుక్షణం పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఉపయోగించుకుందని ప్రపంచ దేశాలకు ఎత్తిచూపారు. లోతుగా పరిశీలిస్తే పాకిస్థాన్ మనభూభాగాన్ని తన భూభాగంలో కలుపుకోవాలనుకుంటుందని అన్నారు. భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న ఎన్నికలకు అంతరాయం కలిగించడానికి ఉగ్రవాదాన్ని నిరంతరం ప్రోత్సహిస్తుందని చెప్పారు. అందుకు ఉదాహరణలుగా దేశ పార్లమెంట్‌పై, కార్గిల్, ఎయిర్ ఇండియా హైజాక్, ముంబై తదితర ప్రాంతాల్లో జరిగిన పలు హింసాత్మక దాడుల ప్రస్తావన చేయడం జరిగింది. అన్నిదాడులు జరిగినా శాంతియుతంగా ఉన్న భారత్‌పై మరోమారు 2019లో పుల్వామాదాడి జరగడం దారుణం అయినా కూడా పాకిస్థాన్‌తో సాధారణ ద్వైపాక్షిక సంబంధాలను భారత్ కోరుకోవడం, ఉగ్రవాదం, శత్రుత్వాలకు తావులేని అనుకూల వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత భారత్‌పై ఉన్నదని ప్రపంచానికి తెలియచేస్తూ ఆ విధంగా దశాబ్దాల నుండి శాంతినే స్ఫూర్తిగా తీసుకుని భారత్ ప్రయాణిస్తుంది అనడానికి ఎన్నో నిదర్శనాలు. కానీ దశాబ్దాలుగా బుద్ధి మార్చుకొని పాకిస్థాన్ అనేక ఉగ్రవాద గ్రూపులను సృష్టిస్తూ వాటి ఎదుగుదలకు మద్దతిస్తూ నిరంతరం భారత్‌పై దాడులు చేయాలనే యోచనలో ఉంటూ కూడా ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ వేదికలపై భారత్ మీద విషం చిమ్ముతూ మరోపక్క కపటవేషాలతో రాక్షసానందం పొందుతుంది.

# ఇజ్రాయెల్ ప్రధాని, రక్షణమంత్రే ఇరాన్ టార్గెట్!



**టెహ్రాన్, అక్టోబరు 3:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై విరుచుకుపడి నిర్వీర్యంచేసిన ఇజ్రాయెల్‌కు ఇపుడు కొత్తచిక్కువచ్చింది. నిన్నటివరకూ ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని ప్రకటించుకున్న ఇజ్రాయెల్‌కు ధీటుగా ఇపుడు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పాటు రక్షణ మంత్రి యోవ్ గ్యాలంట్‌లే తమ టార్గెట్ అని చెపుతోంది. వారితో పాటు ఇజ్రాయెల్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కమాండర్లను కూడా మట్టుబెట్టాలని ఇరాన్ టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి ఒక పోస్టర్ కూడా సోషల్‌మీడియా ఎక్స్‌లో చక్కర్లు కొట్టింది. అయితే ప్రభుత్వం నుంచి ఈ పోస్టర్‌పై ఎలాంటి స్పందన రాలేదు. అయితే ఇరాన్ మాత్రం సీనియర్ ఇజ్రాయెల్ లీడర్లు తమపై దాడికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, నెతన్యాహు అని స్పష్టంగా చెప్పక పోయినా సీనియర్లే మా టార్గెట్ అని చెపుతోంది. అలాగే చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ హెర్జి హాలేవి, ఆయన డిప్యూటీ ఆమిర్ బారామ్ ఉత్తర, దక్షిణ, సెంట్రల్‌కమాండ్‌మేజర్ జనరళ్లు ఓరి గోర్డిన్, యెహుదా ఫాక్స్, ఎలీజర్ తోలేదాని తదితరులు కూడా ఇరాన్ టార్గెట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తమ టార్గెట్‌లో ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ చీఫ్ అహరాన్ హాలివాకూడా టార్గెట్‌చేసుకున్నట్లుగా వ్యూహాలు స్పష్టం అవుతున్నాయి.

ఈ జాబితా సహేతుకమైనదే అయితే ఇరాన్ తన శతృదేశం ప్రధాని బెంజమిన్ నెతన్యాహును టార్గెట్‌చేస్తూ నేరుగా స్పందిస్తుందని పరిశీలకుల అంచనా. అయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని చెపుతున్న ఇజ్రాయెల్‌కు ఇపుడు మరింతగా ఈ దాడులనుంచి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా ఎలైట్ రాద్వాన్ ఫోర్స్ చీఫ్‌ను టాప్ కమాండర్లను అంతంచేసామని ప్రకటించుకుంది. మొత్తం 11 మంది హెజ్‌బొల్లా కమాండర్లను మట్టుబెట్టామని ఐడిఎఫ్ తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. ఇరాన్ భారీ ఎత్తున దాడులుచేసిన తర్వాత ఇరాన్ స్పందిస్తూ తమపై దాడిచేసి ఇరాన్‌పెద్ద తప్పుచేసిందని ప్రకటించింది. రక్షణమంత్రి గ్యాలంట్‌ను టార్గెట్‌చేస్తూ ఈ దాడికి ఆతడే కారకుడని ప్రకటించింది. గాజా స్ట్రిప్‌పై దాడిచేసి లక్షలాదిమంది పౌరుల హత్యకు కారణ మయ్యాడని ఇరాన్ ఆరోపించింది. అయితే గ్యాలంట్ పాలస్తీనియన్లను జంతువులు అంటూ సంభోదించడం ఇరాన్‌కు ఆగ్రహం కలిగించింది. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో లెబనాన్‌లోని 19900 మంది చనిపోయారు. మరో తొమ్మిది వేలమందికిపైగా తీవ్ర గాయాలపాలయినట్లు తేలింది. అలాగే పాలస్తీనా ఆరోగ్యశాఖ కథనం ప్రకారం ఇజ్రాయిల్ దాడుల్లో 41 వేలమంది మహిలలు, చిన్నారులుతో సహా పౌరులు చనిపోయారని ప్రకటించింది.



## సిరియా తీరంలోని ఆయుధ డిపోపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

**డమాస్కస్, అక్టోబరు 3:** తన దేశానికి ముప్పు పొంచి ఉందని భావించిన ప్రతి లక్ష్యంపై ఇజ్రాయెల్ వరుస దాడులు చేస్తోంది. గాజా, లెబనాన్, సిరియాలోని తన శత్రువులను మట్టు బెడుతోంది. గురువారం సిరియా పశ్చిమతీరం లోని ఆయుధగారంపై బాంబుల వర్షం కురిపిం చిందని సమాచారం. హెజ్‌బొల్లాకు అధునాతన ఆయుధాల బదలీని అడ్డుకోవడమే ఈ ఆపరేషన్ లక్ష్యమని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపాయి. బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం హెజ్‌బొల్లా గ్రూప్‌పై వరుస దాడులు చేస్తూ అగ్ర కమాం డర్లను హతమారుస్తోంది. ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లా కూడా ప్రాణాలు కోల్పోయాడు.

ఇలా వరుసగా దెబ్బతీస్తున్నప్పటికీ.. హెజ్‌బొల్లా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. దాంతో దాని ఆయుధాల సరఫరాను దెబ్బతీసే లక్ష్యంతో ఈ డిపోను టార్గెట్ చేసినట్లు సమాచారం. సిరియా తీరప్రాంత నగరాలపై జరిగిన దాడికి సంబంధించిన చిత్రాలు కొన్ని వెలుగులోకి వచ్చాయి.

## మాజీ మంత్రి హత్యకేసులో మాజీఎమ్మెల్యేకు జీవితఖైదు

**పాట్నా,అక్టోబరు 3:** బీహార్ కేబినెట్‌లోని మాజీ మంత్రి బ్రిజ్‌బిహారీ ప్రసాద్ హత్యకేసులో మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శుక్లా అలియాస్ మున్నా శుక్లాతోపాటు మరొకరికి సుప్రీంకోర్టు యావజ్జీవశిక్షను ఖరారుచేసింది. పాట్నాహైకోర్టు 2014లో ఇచ్చిన ఉత్తర్వులను పాక్షికంగా రద్దుచేసింది. ఆనాడు హైకోర్టు ఈకేసులో నింది తులయిన ఎనిమిది మందిపై అభియోగాలు కొట్టివేసింది. తాజాగా సుప్రీం విచారణలో సమాజీ ఎంపి సురజ్‌భాణ్‌సింగ్; మరో ఐదు గురిని కొట్టివేయడాన్ని సమర్ధించినా మాజీ ఎమ్మెల్యే మరొకరికి మాత్రం ప్రత్యక్షప్రమేయం ఉన్నందున వారికి జీవితఖైదు శిక్షను విధించింది.55 ఏళ్ల మున్నా శుక్లాకు నేరచరిత్ర ఉంది. ఆతని సోదరులు ఛోటన్ శుక్లా, భుత్కన్ శుక్లాలు నేరపూరిత గ్యాంగ్‌లకు నాయకత్వం వహించేవారు. ఛోటన్ గ్యాంగ్‌వార్‌లో హతుడ య్యాడు. మరోసోదరుడు భుత్కన్ గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్ జి కృష్ణయ్య హత్యకేసులో నిందితుడు. వైశాలిజిల్లాలోని లాల్‌గంజ్ అసెంబ్లీ స్థానంనుంచి మున్నా శుక్లా ఎన్నికయానయరు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో వైశాలిస్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. 26 ఏళ్లక్రితం 1998 జూన్ 13వ తేదీ రబ్రీదేవి ప్రభుత్వంలోమంత్రిగాపనిచేసిన బ్రిజ్‌బిహారి ప్రసాద్ హత్యకు గురయ్యారు. ఐజిఐఎంఎస్ క్యాంపస్‌లో తిరుగుతున్న సమయంలో ఆయన్ను హత్యచేసారు. మంత్రి బ్రిజ్‌బిహారి ప్రసాద్ కూడా దేవేంద్ర దూబే హత్యకేసులో నిందితుడు. విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన కుంభకోణంలో అరెస్టుచేసిన తర్వాత బ్రిజ్‌బిహారి ఛాతీలో నొప్పి రావడంతో ఐజిఐ ఎంఎస్‌లో చేరారు. పాట్నాలోని గర్దానిబాగ్ పోలీసులు ఈ హత్యకు సంబంధించి కేసు నమోదుచేసారు. మంతు తివారి, భూపేంద్ర నాథ్ దూబే, శ్రీప్రకాష్‌శుక్లాలు ఒక అంబాసిడర్ కారులోను, ఒక ఎస్‌యువిలోను వచ్చి బ్రిజ్ బిహారిపై విచక్షణారహితంగా కాల్పులుజరిపారు. మంత్రిగా ఉన్న బ్రిజ్‌బిహారి బాడీగార్డుకూడా ఈ సంఘటనలో చనిపోయాడు. ఈకేసులో నమో దయిన ఎనిమిది మంది నిందితుల్లో ఆనాటి ఎమ్మెల్యే మున్నా శుక్లాతోపాటు సూరభ్‌జాన్ సింగ్‌కూడా ఉన్నారు.

## నేడు అధికార నివాసం ఖాళీచేయనున్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ శుక్రవారం తన అధికారిక సిఎం నివాసాన్ని ఖాళీచేయనున్నట్లు ప్రకటిం చారు. కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి అశోక్‌మిట్టల్ ఇంట్లో నివసించాలని నిర్ణయిం చారు. ఆయన నివాసం న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. కేజ్రీవాల్‌కు వివిధ పనుల నిర్వహణ పరంగా ఈ నివాసం ఎంతో అనువుగా ఉంటుందని ఈ ఇంటినే ఎంపిక చేసుకున్నారు. న్యూఢిల్లీ నియోజక వర్గానికి సమీపంలో ఉండే ఇంటికోసం అన్వేషించిన కేజ్రీ వాల్‌కు అశోక్ మిట్టల్‌నివాసం ఎంపికఅనువుగా కనిపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున కేజ్రీవాల్ తన సమయాన్ని వనరులను ఉపయోగించు కునేందుకు అనువుగా ఉండే ఇంటికోసం వెతికి చివరకు మిట్టల్ ఇంటికి చేరుతున్నారు.

## ఐదుదేశాల్లోని బంగ్లా రాయబారుల రీకాల్

**ఢాకా,అక్టోబరు 3:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం వివిధ దేశాల్లో ఉన్న తమ దేశ రాయబారులను వెంటనే రీకాల్‌చేసింది. వీరంతా వెంటనే వెనక్కురావాలని విదేశంగ మంత్రిత్వ శాఖ గురువారం ఆదేశాలు జారీచేసింది. దక్షిణాసియా దేశంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితిలో ఏర్పడిన తాత్కాలి ప్రభుత్వం ఇపుడు విదేశాంగశాఖప్రక్షాళనలో పడింది. బ్రస్సెల్స్, కాన్‌బెర్రా, లిస్బన్, న్యూఢిల్లీ, ఐక్య రాజ్యసమితిలో శాశ్వత రాయబారులను వెంటనే వెనక్కురావాలని ఆదేశించింది. వారంతా వారి బాధ్యతలను అప్పగించి వెంటనే వెనక్కురా వాలని విదేశాంగశాఖలోని అధికారి ఒకరు తెలిపారు. బ్రిటన్‌లోని సైదా మునా తస్నీమ్‌ను వెనక్కి పిలిపించిన ఢాకా ప్రభుత్వం ఇపుడు మరికొందరు దౌత్యవేత్తలను వెనక్కిపిలిచింది. రిజర్వేషన్ల ఘర్షణలు కాస్తా రాజకీయ రంగు పులుముకుని షేక్ హసీనా ప్రభుత్వం వైదొలిగేందుకు దారితీసిన సంగతి తెలిసిందే.

# అశోక్ తన్వర్ ఘర్ వాపసీ

## గంటలోపే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపి



**చండీఘర్, అక్టోబరు 3:** లోక్‌సభ మాజీ ఎంపి అశోక్ తన్వర్ బిజెపినుంచి కాంగ్రెస్‌లోకి మారారు. గత జనవరిలోనే బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన తన్వర్ మళ్లీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి గెలిచి సిర్సాన ఎంపిగా కూడా కొనసాగారు. హర్యానా కాంగ్రెస్ చీఫ్‌గా కూడా పనిచేసిన అశోక్ తన్వర్ ఆ తర్వాత పార్టీనివీడారు. 2014 నుంచి 2019 వరకూ ఆయన హర్యానా పిసిసి చీఫ్‌గా పని చేసిన తన్వర్ ఆతర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆపార్టీనుంచి మరుసటి సంవత్సరమే ఆమ్ ఆద్మీపార్టీలో చేరారు. ఆపై ఆప్‌నుకూడా వీడి లోక్‌సభ ఎన్నికల సమ యంలో బిజెపిలో చేరిపోయారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరారు. ఆప్‌నుంచి వైదొలిగిన వెంటనే బిజెపిలో చేరి సార్వత్రిక ఎన్నికల్లో సిర్సానుంచి పోటీచేసి కాంగ్రెస్‌చీఫ్ కుమారి సెల్జా చేతిలో ఓటమి పాలయ్యారు. బిజెపి ప్రచార కమిటీలో కూడా పనిచేసిన తన్వర్ స్టార్ క్యాంపెయినర్‌గా కూడా బిజెపికి ఓట్లు అడిగిన అశోక్ తన్వర్ చివరకు మా పార్టీలోకి రావడం ఎంతో సంతో షంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా ప్రకటించింది. అశోక్‌తన్వర్‌కు ఎంఫిల్, పిహెచ్‌డి డిగ్రీలున్నాయి. జవహర్‌లాల్‌నెహ్రూ వర్సిటీలో ఆయన చదువుకున్నారు. ఎన్‌ఎస్‌యుఐనుంచి ఆయన రాజకీయ జీవితంప్రారంభించారు. కాంగ్రెస్ యువజన విభాగం, ఐవైసి తదనం తరం పిసిసిలోకి వచ్చారు. గురువారం ఉదయమే తన్వర్ బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసారు. కేవలం గంటసమయంలోనే ఆయన కాంగ్రెస్ ర్యాలీలో కనిపించారు. రాహుల్‌తో కలిసి వేదికపై ఆయన ఘర్‌వాపసీ అవుతున్నట్లు తెలిపారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చివరిరోజున తన్వర్ బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అందరినీ విస్మయానికి గురిచేసింది. బిజెపి మూడోసారి అధికారంలోకి రావాలనిచూస్తుంటే కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారం చేపట్టేందుకు కసరత్తులు ముమ్మరంచేసింది.

## సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్‌కు 12నెలలు జైలు



**సింగపూర్, అక్టోబరు 3:** భారత సంతతికి చెందిన సింగపూర్ మాజీ మంత్రి ఎస్ ఈశ్వరన్‌కు గురువారం సింగపూర్ హైకోర్టు 12 నెలలపాటు జైలుశిక్ష విధించింది. ఆయన మంత్రిగాపనిచేసిన కాలంలో ఇద్దరు వ్యాపారవేత్తలనుంచి గడచిన ఏడేళ్లకాలంలో సుమారు 4,03,300 సింగపూర్ డాలర్లు విలువైన బహుమతులు అందుకున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి.62 ఏళ్ల ఈశ్వరన్ తనపై నమోదుచేసిన అభియో గాలు కొట్టివేయాలని తాను నిర్దోషినని అభ్యర్థించారు. అంతేకాకుండా ఆయనపై గత సెప్టెబరు 24న విచారణ మొదటి రోజున కోర్టుప్రొసీడింగ్స్‌కు అంతరాయం కలిగించారన్న అభియోగం కూడా ఉంది. మొత్తం 56 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను ఈకేసులో కోర్టు విచారణచేసింది. జస్టిస్ విన్సెంట్ హూంగ్ మాట్లాడుతూ ప్రాసిక్యూషన్, డిఫెన్స్ వాదనలు విన్న తర్వాత ఇరువురి వాదనలను పరిగణనలో నికి తీసుకుని శిక్షార్హమైన నేరం అయినందున మాజీ మంత్రి శిక్షార్హుడేనని నిర్ధారించింది. మాజీ మంత్రి తన హోదాను దుర్వినియోగంచేసి 3.13,200 డాలర్ల బహుమతులు తీసుకున్నా రని ఏకీభవించారు. ఒకప్రజాప్రతినిధి తన హోదాకు తగినట్లు వ్యవహరించలేదని, దిగజా రుడుప్రమాణాలు అనుసరించి దేశ సమైక్యతకు భంగం కలిగించారని అభిప్రాయపడింది. అంతే కాకుండా ఈశ్వరన్ తనపై నమోదయిన అభి యోగాలు అబద్ధం అంటూ బహిరంగప్రకటనలు చేయడాన్నికూడా తప్పుపట్టారు. ప్రధానమంత్రికి రాసిన లేఖలో ఈశ్వరన్ తనపై అభియోగాలు తప్పు అని తాను అమాయకుడినని అవసరమైతే తాను వైదొలుగుతానని పేర్కొన్నారు. అయితే జడ్జిమాత్రం మాజీ మంత్రి కచ్చితంగా ఈ అభి యోగాలకు శిక్షార్హుడేనని ప్రకటించింది. మంత్రి తరపున న్యాయవాది దావిందర్‌సింగ్ తన క్లయింట్‌కు ఎనిమిది వారాలకు మించిశిక్ష వేయ వద్దని కోరారు.

అయితే ప్రభుత్వం తరపున వాదించిన డిప్యూటీ అటార్నీ జనరల్ తాయ్‌వేయిష్యాంగ్ ఆరునుంచి ఏడునెలల జైలుశిక్ష వేయాలని డిమాండ్‌చేసారు. అక్టోబరు ఏడవ తేదీలోపు లొంగిపోవాలని కూడా ఆదేశించారు. అవినీతి కార్యకలాపాల పరిశోధక బ్యూరో (సిపిఐబి) మొదట ఈశ్వరన్ వ్యవహా రాన్ని దర్యాప్తుచేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. పదినెలల తర్వాత ఈశ్వరన్‌పై అభి యోగాలు కోర్టుకు దఖలుపడ్డాయి. అధికారంలో ఉన్నపీపుల్స్ యాక్షన్ పార్టీకి చెందిన రాజకీయ వృద్ధనాయకుడుగా ఈశ్వరన్ కొనసాగుతున్నారు. గత జనవరిలోనే ఆయన పార్టీకి రాజీనామా చేసారు. ప్రభుత్వ నిధులు 3,80,305.95 సింగపూర్ డాలర్ల నిధులు దుర్వినియోగం చేసా రని అభియోగాలు నమోదయ్యాయి. బహుమ తుల్లో ఖరీదైన వైన్, విస్కీ బాటిళ్లు, గోల్ఫ్‌క్లబ్బు, బ్రాంప్టన్ బైస్కిల్‌వంటివి ఆయన్నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సిపిఐబి కోర్టుకు నివేదించింది.

# ఈశా ఫౌండేషన్‌పై దర్యాప్తు ఆపండి

## మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే



**చెన్నై, అక్టోబర్ 3:** మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాస్ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూర్‌లో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూర్ వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంతి ప్రొఫెసర్ కామరాజ్ మద్రాస్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయాం న్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూర్ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్యమానసికంగా ప్రభావితమైనట్లు పిటిషన్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలా చేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలంఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు.

విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసినఫొటో చూసిన న్యాయమూర్తులు ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ ఫౌండేషన్ ప్రకటన విడుదలచేసింది. పెళ్లిచేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

## జైలులో ఖైదీలపై కుల వివక్ష తగదు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** కారాగారాల్లో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీం కోర్టు పేర్కొంది. తమ నిబంధనల ప్రకారం ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. జైలులో కులప్రాతిపదికగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కులం ఆధా రంగా ఊడ్చడం, శుభ్రంచేయడం వంటి పను లను అప్పగిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. వీటిలో ఊడ్చడం, మురుగు శుభ్రం చేయడం వంటి పనులను అట్టడుగువర్గాలకు అప్పగిస్తున్నా రని.. వంట చేయడం వంటి ఇతర పనులను అగ్ర వర్ణాలకు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది.

కులం ఆధారంగా పనుల్లో వివక్ష చూపడం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15ను అతిక్రమించడమేనని వ్యాఖ్యానించింది. ఇలాంటి నిబంధనలను అమలుచేస్తున్న ఆయా రాష్ట్రాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పనులు విభజనకు దారితీస్తాయని.. కులం ఆధారంగా పనులు కేటాయించడం ఆమోదయోగ్యం కాదని హితవు పలికింది. ఇది సమానత్వానికి వ్యతిరేకమని తెలిపింది. ప్రమాదకర పరిస్థితుల్లో ఖైదీలను మురుగు ట్యాంకులు శుభ్రంచేయడానికి అనుమతించరాదని పేర్కొంది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రంతోపాటు యుపి, పశ్చిమ బెంగాల్ సహా 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ఈ వివక్షకు సంబంధించి కేసులను పరిష్కరించడంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఖైదీలను న్యాయప్రకారం.. పనులను కేటాయించాలని సుప్రీం ఆదేశించింది. ఇలాంటి నిబంధనలను సవరించాలని ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.

## పేషెంట్లుగా వచ్చి వైద్యుణ్ణి హత్యచేసిన దుండగులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఆసుపత్రిలో చికిత్సకు చేరిన ఇద్దరు టీనేజర్లు రాత్రిపొద్దుపోయాక 55 ఏళ్ల ఆసుపత్రి వైద్యుడినే హత్యచేసి పరారయ్యారు. జైత్‌పూర్ కాలనీలో ఉన్న నిమా ఆసుపత్రికి ఇద్దరు టీనేజర్లు వచ్చారు. తన కాలికి అయిన గాయానికి కట్టు మార్చాలని కోరాడు. అంతకుముందు ఆటీనేజనరును ఆసుపత్రిలోనే చికిత్సచేసారు. డ్రెస్సింగ్ అయిన తర్వాత ఈ టీనేజర్లు తమకు ప్రిస్క్రిప్షన్ కావాలని ఆసుపత్రి వైద్యుడు డా.జావేద్ అక్తర్ కేబిన్ వద్దకు వెళ్లారు. జావేద్ ఉనాని వైద్యునిగా ఆప్రాంతంలో క్లినికల్ సేవలు అందిస్తున్నాడు. కొన్ని నిమిషాల తర్వాత సిబ్బంది గజాలా ప్రవీణ్, ఎండి కమిల్‌లకు తుపాకీ కాల్పులు వినిపించాయి. వెంటనే డాక్టర్ కేబిన్‌వద్దకు పరుగులు తీయగా డాక్టరు తలనుంచి రక్తస్రావం అవుతున్నట్లు చూసారు. వెంటనే పోలీసులకు ఫోన్‌చేసారు. నిందితులు ఇద్దరూ కూడా 16 లేదా 17 ఏళ్లవయసు వారని తేలింది. ఈ హత్య ఒక టార్గెట్ హత్యగా భావిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముందురోజురాత్రి నిందితులు వచ్చి రెక్కీ నిర్వహించారని తెలుసుకున్న పోలీసులు ముందు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. ఢిల్లీఆసుత్రిలో వైద్యుని హత్య ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి అస్త్రాన్ని అందించింది. ఢిల్లీలో శాంతిభద్రతల నిర్వహణలో కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాలు విఫలం అయ్యారని ఆరోపణలు గుప్పించారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నేరరాజధానిగా మారుతోంది. గ్యాంగ్‌స్టర్లు యధేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. దోపిడీ బెదిరింపులు కాల్పులు నిత్యకృత్యం అయ్యాయి. ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యా యని విమర్శించారు. రెసిడెంట్ డాక్టర్ల సమాఖ్య ఇందుకు సంబంధించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. డాక్టర్లనే ఎందుకు టార్గెట్‌చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. నిమా ఆసుపత్రిలోని డాక్టరును పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి హత్యచేసారని బియుఎంఎస్ వైద్యుడుగా డాక్టర్ అఖ్తర్ అందరికీ తెలుసునని అన్నారు.





## ముడా స్కాం.. సిద్ధరామయ్యపై మరో ఫిర్యాదు



**బెంగళూరు, అక్టోబరు 3:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్నది. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య ముడా స్కామ్‌లో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఫిర్యాదు నమోదైంది. ముడా కేసులో ఫిర్యాదుదారుల్లో ఒకరైన ప్రదీప్ కుమార్ ఈ మేరకు ఇడికి ఫిర్యాదు దాఖలు చేశారు. ఇక తాజా ఫిర్యాదులో సిఎం కుమారుడు యతీంద్ర పేరును సైతం జోడిం చడం గమనార్హం. ఇదిలా ఉండగా ముడా కుంభకోనం కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిద్ధరామయ్య ఎప్పటికైనా సత్యమే గెలుస్తుం దన్న నమ్మకం తనకు ఉందన్నారు. మైసూరు లోని చాముండేశ్వరి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత వరకు తనను ఎవరూ ఏమీ చేయలేరని తప్పు చేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉండడం అసాధ్యమన్నారు. జెడిఎస్ ఎమ్మెల్యే ముడా సభ్యుడు జెటి దేవెగౌడకు నిజం ఏమిటో తెలుసు కాబట్టే వేరే పార్టీలో ఉన్నా నిజం మాట్లాడుతున్నారు.ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. దేవెగౌడ సైతం సిద్ధ రామయ్యకు మద్దతుగా మాట్లాడుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు.

## మణిపూర్‌లో ఇద్దరు బందీల విడుదల

### తొలిసారి హత్తుకున్న మైతీ, కుకీలు

**ఇంఫాల్, అక్టోబరు 3:** జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో అరుదైన సంఘటన జరిగింది. పొరపాటున కుకీ ప్రాంతంలోకి ప్రవేశించిన మైతీ యువకులను ప్రాణాలతో విడిచి పెట్టారు. ఈ నేపథ్యంలో ఘర్షణలు మొదలైన తర్వాత తొలిసారి మైతీ, కుకీ సభ్యులు ఒకరినొకరు హత్తుకున్నారు. సెప్టెంబరు 27న మైతీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరో మైతీ వ్యక్తితో కలిసి జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు హాజరయ్యేందుకు అస్సాం రైఫిల్స్ క్యాంప్‌నకు బయలుదేరారు. అయితే గూగుల్ మ్యాప్స్‌పై ఆధారపడిన వారు పొరపాటున కాంగ్‌పోక్పిలోని కుకీ ఆధిపత్య గ్రామంలోకి ప్రవేశించారు.

ఈ నేపథ్యంలో కుకీ గ్రామ వలంటీర్లు వారిని నిర్బంధించారు. ఒక వ్యక్తిని తర్వాత విడుదల చేశారు. కాగా, ఇద్దరు మైతీ వ్యక్తుల నిర్బంధం గురించి సిఎం బీరెన్ సింగ్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో వారి విడుదల కోసం అన్ని ప్రయత్నాలు చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని కుకీ సివిల్ సొసైటీ గ్రూప్ కమిటీల గిరిజన ఐక్యత సంఘం మధ్యవర్తిత్వం వహించింది. ఇరు వర్గాలతో చర్చలు జరిపింది. ఇంఫాల్ జైలులో ఉన్నకుకీ జో ఖైదీలందరిని వారి ఆధిపత్య ప్రాంతమైన చురచంద్‌పూర్‌కు తరలించాలని, కాంగ్‌పోక్పిజిల్లాలోని ఫైలెంగ్ మోంగ్‌లో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇద్దరు మైతీలను నిర్బంధించిన కుకీ గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వంతో చర్చల తర్వాత ఇంఫాల్ జైలులో ఉన్న కుకీ, జో వర్గాలకు చెందిన 11 మందిని సపర్మీనాలోని జైలుకు తరలించారు.

అలాగే ఫైలెంగ్‌మాంగ్‌లో పోలీస్‌స్టేషన్‌ను రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో నిర్బంధంలో ఉన్న ఇద్దరు మైతీ వ్యక్తులను కుకీ గ్రామ వలంటీర్లు విడుదల చేశారు. కాగా, విడుదల చేసిన ఇద్దరు మైతీ వ్యక్తులను కుకీ సివిల్ సొసైట్ గ్రూప్ గురువారం పోలీసులకు అప్పగించింది. ఈ సందర్భంగా ఈ రెండు జాతుల మధ్య ఘర్షణలు మొదలైన 17 నెలల తర్వాత మైతీ, కుకీ సభ్యులు తొలిసారి ఒకరి నొకరు హత్తుకున్నారు. మైతీ యువకులు సురక్షితంగా తిరిగి వచ్చేందుకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర అధికారులకు సిఎం బీరెన్‌సింగ్ ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనులు, చెంచులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



గురువారం గిరిజన శాఖ కార్యాలయంలో గిరిజనులకు అందుతున్న వైద్య చికిత్సలపై సమీక్ష నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** ఐటిడిఏ పరిధిలో నివసించే చెంచులకు గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆదేశించారు. గురువారం దామోదరం సంజీవయ్య భవన్‌లోని గిరిజన శాఖ కార్యాలయంలో ఐటిడిఏ పరిధిలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరునాగారం, మున్ననూరులతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న గిరిజనులకు అందుతున్న వైద్య చికిత్సలపై సమీక్ష నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు చెంచులకు మెరుగైన వైద్యం అందించేందుకు భాగస్వామ్యం కావాలన్నారు. భౌగోళికంగా ఐటీడీఏ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో అరగంటలోపే ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులకు చేరుకునేలా కార్యాచరణను రూపొందించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను భౌగోళిక నెట్‌వర్క్ కలిగి ఉండేలా అవసరమైన చోట కొత్తగా ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఐటిడిఏ పరిధిలోని ఆసుపత్రులలో సిబ్బంది డాక్టర్లు, మందులు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో గర్భిణులను వారం ముందు ఆసుపత్రికి తరలించి బర్త్ వెయిటింగ్ రూంలో ఉంచేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజన భాష తెలిసిన సిబ్బందిని నియమించాలనీ, తద్వారా వారి సమస్యలను విని పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖ చేపడుతున్న వైద్య సేవల పట్ల ఐటిడిఏ పరిధిలో నివసిస్తున్న చెంచులు, గిరిజనులకు అవగాహన కలిగించేలా ఐటిడిఏ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, హెల్త్ సెక్రటరీ డా.క్రిస్టినా చొంగ్తు, ఫ్యామిలీ హెల్త్ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, టిజిఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ వాసుదేవరావు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, డిహెచ్ డా.రవీందర్ నాయక్, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.



అటుకుల బతుకమ్మ వేడుకల్లో ఆట పాటలతో మహిళలు, యువతులు

# బతుకమ్మ నవరాత్రి ఉత్సవంలో 'అటుకుల బతుకమ్మ'

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వపరంగా తెలంగాణ ఆడబిడ్డలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ నవరాత్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల ఆట పాటలు, వివిధ సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నేత్రపర్వంగా, అంగరంగ వైభవంగా జరుపుకొంటున్న విషయం మా పాఠకులకు విదితమే. సకలజనులు, సబ్బండ వర్గాలు కలిసి ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను 9రోజులపాటు కన్నులపండువగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజాప్రభుత్వం చేసిన సన్నాహాల్లో 2వ రోజు గురువారం (అటుకుల బతు కమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి బతుకమ్మ పాటలుపాడుతూ సకలవర్గాల స్త్రీలందరూ ఉత్సవం జరుపుకున్నారు. రేపు మూడవరోజు 4 శుక్రవారం (ముద్దపప్పు బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి మధ్యాహ్నం 2వరకు బతుకమ్మ నేపథ్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో కవిసమ్మేళనం; రాత్రి 6గంటల నుండి వసుమతి పరకాల బృందంచే రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కాళీ-భద్రకాళి పేరిణి నృత్యరూపకం ప్రదర్శనలుంటాయని ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తెలిపారు.

# లాసెట్ తుది విడతలో 2,991 మందికి సీట్ల కేటాయింపు

## 7వ తేదీ వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల.. లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో, తుది విడత సీట్ల కేటాయింపును గురువారం చేశారు. రాష్ట్రంలో 3158 సీట్లు కన్వీనర్ కోటాలో అందు బాటులో ఉండగా.. వాటిలో 2991 సీట్లను కేటాయించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఈ నెల 7లోపుగా ఫీజు చెల్లించి కాలేజీల్లో చేరాలని సూచించారు. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఆగస్టు 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 25న ప్రకటించగా.. అర్హులైన వారు 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గడువును ఇవ్వగా.. మొదటి విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 2న చేశారు. 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 14,817 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 5363 మందికి మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మూడు సంవత్సరాల లా కోర్సులో 4,285 సీట్లు అందుబాటులో ఉండగా.. 3901 సీట్లను కేటాయించారు. 5 సంవత్సరాల లా కోర్సులో 2039 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 1,462 సీట్లు కేటాయించారు. మొత్తంగా 6,324 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉంటే.. వాటిలో మొదటి విడతలో 5363 సీట్లను కేటాయించగా.. 3,374 మంది కాలేజీల్లో చేరారు. రెండో విడతలో కన్వీనర్ కోటాలో 3,158 సీట్లు అందుబాటులో ఉండగా.. 10,610 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వాటిలో 2,991 సీట్లను కేటాయించారు. సీటు పొందినవారు ఈ నెల 7లోపుగా కాలేజీల్లో చేరాలి.

# రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

## పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ రిజర్వేషన్‌లకు ఏనాడు వ్యతిరేకం కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశానికి ఏమీ చేయకున్నా చాలా చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నాడని ఆరోపించారు. అనసురాగ్ ఠాకూర్ జవహర్, ఇందిరాలపై రిజర్వేషన్ వ్యతిరేకులని చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. అగ్ర కులంంలో పుట్టినా బడుగు బలహీన వర్గాల గురించఇ ఆలోచించే శక్తి రాహుల్‌గాంధీ కుటుంబంకు ఉందని ఆయన చెప్పారు. కాస్ట్‌సెన్సస్ చేసి బడుగులకు బలహీన వర్గాలకు రాజకీయ సామాజిక అభివృద్ధి లోకి తీసుకురావాలని ఆయన సంకల్పం అని అన్నారు. రాహల్ కాస్ట్‌సెన్సన్‌కు కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు.

# మూసీపై కెటిఆర్‌ది రెండు నాల్కల ధోరణి

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మూసినది ప్రక్షాళనపై మాజీ మంత్రి కెటిఆర్‌ది రెండు నాలుకల ధోరణి అని, ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ అన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అధ్యక్షతన నానక్‌రాంగూడాలోని హెచ్‌జిసిఎల్‌లో జనవరి 2022లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో మూసినది బఫర్ జోన్‌లో నిర్ధారించేందుకు ఎడమవైపు, కుడివైపు 55 కిలోమీటర్లు హద్దులు నిర్ధారించాలని ఆదేశించిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. కేవలం తాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడాలోని నడికుడి దగ్గర కృష్ణానదిలో కలిసే మూసినది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు, తాగు నీరుకు ఉపయోగపడిందన్నారు. మూసినది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసి ప్రక్షాళన కార్యక్రమం చేపడితే కెటిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒకవిధంగా, అధికారం లేనప్పుడు ఒకవిధంగా వ్యవహ రిస్తున్నారన్నారు. ప్రజలనుు రెచ్చగొట్టి ద్వంద నీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మూసి, ఈసాల కలయితే బాపూఘాట్ సంగమం అన్నారు. ఈ రెండు జలాశయాలు కలుషిత కాకూడదని 84 గ్రామాల్లో క్యాచ్‌మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జిఒను అప్పటి ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి సహజసిద్ధ సంపదను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా దనదాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి వచ్చిల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కెటిఆర్? అంటూ ప్రశ్నించారు. అధికారం ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగ వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మూసిపై విమర్శలు చేస్తున్నారన్నారు. మూసినది నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

# నేడు నిజామాబాద్‌కు టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ శుక్రవారం నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. పిసిసి అధ్యక్షుడు అయిన తరువాత మొదటిసారిగా తన సొంత జిల్లాకు పిసిసి అధ్యక్ష హోదా లో వెళ్తున్నారు. డిసిసి ఆధ్వర్యంలో భారీ స్వాగత, భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. డిసిసి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిజామాబాద్ పట్టణంలోని ఓల్డ్ కలెక్టరేట్ మైదానంలో భారీ సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎనిమిది మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. ఉదయం 8.30గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 9.30గంటలకు మేడ్చేల్ చౌరాస్తాకు చేరుకుంటారు. అక్కడి నుంచి గజ్వేల్, నియోజకవర్గం తుప్రాన్, మెదక్ నియోజకవర్గం, నర్సాపూర్ నియోజకవర్గం, కామారెడ్డి నియోజకవర్గం, డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల మీదగా నిజామాబాద్ పట్టణం చేరుకుని ప్రత్యేకపూజలు చేయనున్నారు. నిజామాబాద్ మాధవనగర్‌లోన సాయిబాబాగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా సభాస్థలికి చేరుకుంటారు.

# బిఆర్‌ఎస్ అధికారం కోల్పోవడానికి కారణం కెటిఆరే

## గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో కెసిఆర్‌పై ఫిర్యాదు చేయండి

### అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**గజ్వేల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి ముఖ్య కారణం కెటి. రామారావు అని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కెటిఆర్ చంపే ప్రమాదం ఉందని, కెసిఆర్‌కు ఏమైంది, ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారో ప్రజలకు తెలియకుండా కెటి. రామారావు చేస్తున్నారని, కెసిఆర్‌కు తెలియకుండా కెటిఆర్ కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు.
మెదక్ ఎంపి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ బిజెపికి అమ్ముడుపోయిందని, అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపిలు రాకుండా రెండూ ఒక్కటై మోడీ, అమిత్‌షాతో కెసిఆర్ ఒప్పందం కుదుర్చుకొని తన కూతురు కవితను జైలు నుండి విడుదల చేయిం చుకున్నారని ఆరోపించారు. ప్రజలను పక్క దారి పట్టించేందుకు సోషల్ మీడియాలో కెటిఆర్ ప్రచారాలు చేసినా ప్రజలు ఎవరూ నమ్మర న్నారు. అసెంబ్లీకి రాని కెసిఆర్ ప్రతిపక్ష నేతగా ఉండి లాభం లేదని, కనీసం గజ్వేల్ ప్రజలకైనా ఎమ్మెల్యేగా ఉండి కనబడక పోవడం ఆయన నియంత పాలనకు నిదర్శనమన్నారు. కెటిఆర్ హైడ్రా గురించి, మూసీ గురించి మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తనకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

# నాంపల్లి చౌరస్తాలో మహిళా కాంగ్రెస్ నేతలచే మాజీమంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం


**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్‌కు మహిళల మీద ట్రోల్స్ చేయడం తగదని టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. గురువారం మాజీ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను గాంధీభవన్ సమీపంలోని నాంపల్లి చౌరస్తాలో ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ కెటిఆర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ మహిళలపైన అనుచిత వ్యాఖ్యలు మానకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జీరోకి పరిమితం అవుతారన్నారు.

# ఎస్సీవర్గీకరణ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జాప్యం

## 9న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అందరికంటే ముందే స్వాగతించిన రేవంత్‌రెడ్డి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

అమలు చేయడంలో మాత్రం ఎందుకు శ్రద్ధ చూపడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని, ప్రస్తుత నోటిఫికేషన్లలో కూడా వాటిని వర్తింపజేస్తామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసకువస్తామని అసెంబ్లీ హామీ ఇచ్చారన్నారు. దీంతో రేవంత్‌రెడ్డిపై మాదిగలు ఎంతో నమ్మకం పెట్టుకుని బలంగా విశ్వసించామన్నారు. ఆగస్టు 22న సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వర్గీకరణ అమల్లోకి తీసుకురావాలని కోరగా ఒక కమిటీ వేసి పంజాబ్,తమిళనాడులో అధ్యయనం చేసి రిపోర్టు తెప్పించుకుని వెంటనే వర్గీకరణ అమలు చేస్తామని తెలిపారన్నారు. ఆకమిటీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదన్నారు.
మరోవైపు వర్గీకరణ లేకుండా 11062 ఉపాధ్యాయ పోస్టులు డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడన్నారు. తమ మాదిగ మంత్రి దామోదర రాజనర్సింహ్మను పక్కనే పెట్టుకుని డిఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను భ్రమలో పెట్టి మోసం చేయడమేనని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం డిఎస్సీలో ఉన్న మొత్తం పోస్టుల్లో 1200 మాదిగలకు రావాలని కానీ 300కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా ఇంకా అన్యాయం చేయడం దారుణమని ప్రభుత్వ తీరుకు నిరసనగా అక్టోబరు 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ కార్యాలయాల వరకు నల్లజెండాలతో నిరసన తెలపడంతోపాటు 15న ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాలతో భారీ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గోవిందుల నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని స్పోర్ట్స్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

## 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు బంగారు పతకాలు తీసుకురావాలి

### అండర్-17 ఫుట్‌బాల్ జట్టును దత్తత తీసుకుంటాం:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ఎల్‌బి.స్టేడియంలో సిఎం కప్ ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. ఈ25ఏళ్ళ కామన్‌వెల్త్, ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించి హైదరాబాద్ క్రీడలకు తలమానికంగా నిలిచిందని, నగరాన్ని ప్రపంచంలోనే క్రీడలకు వేదికగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా 'నిఖత్‌జరీన్' ఓ మారుమూల ప్రాంతం నుంచి వచ్చి భారత్ దేశానికి బాక్సింగ్‌లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరుప్రఖ్యాతలను తీసుకువచ్చిందని, ఇందుకు తెలంగాణ బిడ్డగా గౌరవిస్తూ నిబంధనలను సడలించి డిఎస్పీగా ఉద్యోగం ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. అదే తరహాలో భారత క్రికెట్‌లో రాణించి రాష్ట్రానికి పేరును తెచ్చిపెట్టిన మహ్మద్ సిరాజ్‌కు డిఎస్పీ ఉద్యోగం ఇచ్చామని అన్నారు. తెలంగాణలో క్రీడల్లో రాణిస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందడానికి నిఖత్‌జరీన్ నిదర్శనమన్నారు. క్రికెట్ దిగ్గజం మహ్మద్ అజ్హారుద్దీన్, షటిల్ బాడ్మింటిన్ క్రీడాకారిణి పివి.సింధు లాంటి వారు హైదరాబబాద్‌వాసులు దేశానికి పేరును తెచ్చిపెట్టారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారని అసహనం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'తో పాటు అకాడమిని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామన్నారు. అండర్-17 ఫుట్‌బాల్ జట్టును దత్తత తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తాను ఇటీవల దక్షిణకోరియా పర్యటించిన సందర్భంగా క్రీడలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఆ దేశం తక్కువ జనాభా ఉన్న దక్షిణకోరియా దేశం 33 పతకాలు సాధించిందన్నారు. తెలంగాణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి దక్షిణకోరియా కోచ్‌లను ఇక్కడికి రప్పించి శిక్షణ ఇపిస్తామన్నారు. మతాలకు అతీతంగా అందరూ కలసేది క్రీడా మైదానంలోనని, దేశప్రతిష్టను పెంచేది క్రీడా మైదానాలేనని అన్నారు. ఎల్బీస్టేడియాన్ని అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్దుతామని, యువత వ్యసనాలవైపు వెళ్లకుండా, క్రీడల్లో రాణిస్తే దేశప్రతిష్టను ప్రపంచంలోనే పెంపొందించే అవకాశం ఉందన్నారు. 2028 ఒలింపిక్స్‌లో దేశ తరఫున తెలంగాణ క్రీడాకారులు బంగారుపతకాలు తీసుకురావాలన్నారు. గతంలో రాష్ట్ర దేశానికి పేరుతెచ్చిన రాష్ట్ర క్రీడాకారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిది అని అన్నారు. తాను సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చానని, 2018 ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజిగిరి నుంచి విజయం సాధించానని అన్నారు. 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయినా 2023న తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సిఎం కావాలని నేను లక్ష్యం పెట్టుకుని సాధించానని, లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడితే సాధించనలేనిది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తుంద న్నారు. ఇదే ఎల్‌బి.స్టేడియంలో తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశానని, అప్పుడు ఎలాంటి అభిమానం ఉందో..క్రీడల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదే అభిమానం నాకు దక్కుతుందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలపై నిర్లక్ష్యం చేశారని, ఫలితంగా యువత మత్తు, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డామని, కానీ ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్ మారేలా కృషి చేస్తున్నామన్నారు. యువత వ్యసనాలబారినపడవద్దని, తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ ఆలీ షబ్బీర్, సలహాదారులు(క్రీడలు) జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి, టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మహేష్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, సాట్ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ ఎంపి వేణుగోపాలచారి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, రాష్ట్ర డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, నగదు పురస్కారాలు ప్రదానం చేశారు.

# కొండారెడ్డిపల్లిని సందర్శించిన ఎస్‌పిడిసిఎల్ సిఎండి

## సోలార్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

### త్వరలోనే గ్రామానికి సోలార్ వెలుగులు

**కొడంగల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టీజీ రెడ్‌కో చైర్మేన్ అనిలా,కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,ఆర్‌ఆర్ జోన్ సిఇ అనంద్‌లు గురువారం సందర్శించారు.సోలార్ విద్యుత్‌ను అందించడానికి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసిందని అధికారులు తెలిపారు.
త్వరలోనే గ్రామానికి సోలార్ విద్యుత్ వస్తుందని,ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్వహించిన సర్వేలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి సరి చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోలార్ వ్యవస్థకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ,కలెక్టర్ ప్రతీక్ జైన్‌లను సన్మానించారు.కాగా 2014లో కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి రెండోసారి విజయం సాధించిన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.
ఆయన హయంలో గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు.రోడ్డు లేని గ్రామానికి అప్పట్లో రహదారి మంజూరీ చేయించారు.కొడంగల్‌లోని తన నివాసం నుంచే బీటీ రోడ్డు వేయించారు.గ్రామానికి అసరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరీ చేయించారు.
మురుగు కాల్వల నిర్మాణం ,సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరీ చేయించారు.గ్రామంలో పాఠశాలకు అదనపు గదులు మంజూరీ చేయించారు.ప్రస్తుతం రాష్ట్రంలోనే తొలిసారిగా తాను దత్తత తీసుకున్న కొండారెడ్డిపల్లి గ్రామానికి కరెంటు కొరత లేకుండా చేయిస్తున్నారు.సోలార్ పవర్‌ను అందించనున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల బృంధం సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించారు. గ్రామంలో 153 ఇండ్లకు గాను కొక్కో ఇంటికి 3 కిలోవాట్లు చోప్పున 459 కిలోవాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు.
త్వరలోనే వ్యవసాయ బోర్లకు సోలార్ వ్యవస్థను బిగించే అవకాశం ఉందని అధికారులు తెలి పారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్‌ఈ సంజీవరెడ్డి,తాండూర్ డీఈ భానుప్రసాద్,కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, తాండూర్ ఏడీఈ ఆది నారాయణ, కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, నారా యణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముశ్రఫ్ ఫరూఖీ, కలెక్టర్ ప్రతీక్‌జైన్



## బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

**తిరుమల, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా గురువారం రాత్రి అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగుమాడవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం,బీజావాపనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. గురువారం రాత్రి 7గంటలనుండి 9గంటలవరకు సేనాధిపతి వసంత మండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నుసేకరించి సుగంధద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపించడాన్నే కార్యక్రమం కావున "అంకురార్పణం" అయ్యింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్‌ఒ ఎన్టీవిరామ్‌కుమార్,సురేంద్ర ,అర్చకులు పాల్గొన్నారు.

## బిగ్ సిలో దసరా ధమాకా ఆఫర్స్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనే నెంబర్ 1 మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ సి దసరా పండగ సందర్భంగా ఆఫర్‌లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్, సిఎండి యం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడించారు. ఈ దసరా పండగ సందర్భంగా బిగ్ సిలో మొబైల్ కొనుగోలుపై నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలుపై నాలుగ ఆకర్షణీయమైన



దసరా ధమాకా ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

ఆఫర్లు ఉన్నాయని, ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10వేల విలువ గల మొబైల్ ప్రొటెక్షన్, ప్రతి కొనుగోలుపై రూ.10వేల వరకు తక్షణ క్యాష్‌బ్యాక్, ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.5999 వరకు విలువగల ఒక ఖచ్చితమైన బహుమతిని అందిస్తున్నామని, ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సుదపాయాన్ని కూడా అందిస్తున్నట్లు తెలిపారు.

మొబైల్స్ కొనుగోలుపై బిస్ సి మరో నాలుగు ఆఫర్లు కూడా ఉన్నాయన్నారు. ప్రతి ఒప్పో మొబైల్ కొనుగోలుపై లక్కీ డ్రా ద్వారా రూ.10లక్షల నగదు గెలుచుకునే గొప్ప అవకాశం, వివో కొనుగోలుపై లక్కీ డ్రిప్ ద్వారా బైక్స్, మొబైల్స్, మరెన్నో బహుమతులు, ప్రతి రియల్ మి, ఎంఐ కొనుగోలుతో కార్లు, బైక్స్ గెలచుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని సూచించారు.

# ఈ యేడాది అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేడు ధ్వజారోహణం
### నేటి నుండే వాహనసేవలు

**తిరుమల, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామికి నేటి ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవ వర్లతో పాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటంను తిరుచ్చిలో నాలుగుమాఢవీధులప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా నేటి రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 12వతేదీ వరకు అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో విదవరోజురాత్రి జరిగే గరుడసేవకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు సమయంలో సర్వదర్శనం మాత్రమే వుంటుందని, భక్తులు ప్రశాంతంగా వాహనసేవలతో బాటు మూలవిరాట్టును దర్శించు కోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కోరారు. 7లక్షల లడ్డూలు నిల్వ ఉంచామన్నారు. 300 రూపాయలు దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 1.32లక్షల టిక్కెట్లు అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలను పూర్తిగా సర్వాంగ సుందరంగా


తీర్చిదిద్దామని, గ్యాలరీల్లోని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.

## తిరుమలేశునికి నేడు ఎపి సిఎం చంద్రబాబు పట్టువస్త్రాలు

### రేపు ఉదయం
### వకుళమాత, పాంచజన్యం
### వంటశాలలు ప్రారంభం

**తిరుమల, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ...ఐదవేలు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శుక్రవారం (నేటి) సాయంత్రం ఇక్కడకు వస్తున్నారు. ఆయన పర్యటనతో భారీ పోలీసు యంత్రాంగం,టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 8వతేదీ గరుడసేవకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నేడు వస్తుండటంతో సమర్పణ ...అత్యంత భద్రత నడుమసాగనుంది... దఫాలుగా ఇష్టదైవమ్‌కు ఆయన భక్తిపూర్వకంగా పట్టువస్త్రాలు సమర్పించారు. తిరుపతి,తిరుమల పర్యటనతో భాగంగా శుక్ర సాయంత్రం 5.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రాత్రి 6.30గంటలకు తిరుమలకు వస్తారు. కొంతసమయం పద్మావతివిశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుని ఆ తరువాత రాత్రి 7.20గంటలకు బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు వస్తారు. అక్కడ నుండి సిఎం దంపతులు, మంత్రులు పట్టువస్త్రాలు తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించి, ఏడుకొండలవానిని దర్శించుకుంటారు. నేటి రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవలో పాల్గొని విశ్రాంతి భవనం వెళతారు. 5వతేదీ శనివారం ఉదయం తిరుమలలో పాంచజన్యం, వకుళమాత విశ్రాంతి భవనాల్లో వంటశాలలను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 8గంటలకు తిరుపతికి బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు, చేపట్టింది. తిరుమలలో ఇప్పటికే సిఎం పర్యటనపై ముందుగానే రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు పర్య వేక్షించారు. అనంతపురం డిఐజి షిమోషిబాజ్‌పేయి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్,తిరుమల డిఎస్పీ విజయశేఖర్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం ముందు భాగం, తిరుమల పద్మావతి అతిథిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

## అజారుద్దీన్‌కు ఇడి సమన్లు

### హెచ్‌సిఎలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదులు



**హైదరాబాద్, అక్టోబరు 3:** హైదరాబాద్ క్రికెట్ సంఘంతో లింకులున్న మనీల్యాండరింగ్‌కేసులో మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీచేసింది. 2020 నుంచి 2023వరకూ హెచ్‌సిఎలో జరిగిన అక్రమాలపై ఉప్పల్‌పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ సమయంలో హెచ్‌సిఎ అధ్యక్షుడుగా అజహరుద్దీన్ పనిచేశారు. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాల కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఉప్పల్‌లో నమోదయిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇసిఐఆర్‌నమోదుచేసిన ఈడీ అజారుద్దీన్‌కు నోటీసులు జారీచేసింది. ఈ కేసులో ఇదివరకటికే అజారుద్దీన్ బెయిల్‌పొందారు. అయితే తాజాగా విచారణ చేపట్టాలని ఈడీ నోటీసులు జారీచేసింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ ఎంపి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్‌ప్రెసిడెంట్ అయిన అజారుద్దీన్ గురువారం ఈడీముందు హాజరుకావాలని ఆదేశాలు.జారీచేసారు. హెచ్‌సిఎలో 20 కోట్లరూపాయలమేర మోసం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈకేసులో ఈడీ విచారణ చేపట్టనున్నది. ఇదే కేసులో మాజీ క్రికెటర్లు అర్షద్ ఆయూబ్, శివలాల్ యాదవ్‌లను గత డిసెంబరులో విచారించేసారు. హెచ్‌సిఎ కేసులో మాజీ మంత్రి హెచ్‌సిఎ అధ్యక్షుడు జి.వినోద్‌ను కూడా ఈడీ ప్రశ్నించింది. గత ఏడాది నవంబరులో వినోద్, శివలాల్‌యాదవ్, అర్షద్ ఆయూబ్ ఇళ్లల్లో ఈడీ సోదాలుకూడా చేసింది మనీలాండరింగ్ చట్టం కింద తొమ్మిది ప్రాంతాల్లో తనిఖీలుజరిగాయి.

# నూనెగింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి కృషి

### రూ.10,103 కోట్ల ప్రణాళికకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలో వంటనూనెల్లో స్వయం సమృద్ధిసాధించేందుకు గాను కేంద్రం నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్‌సీడ్స్‌కు భారీ నిధులు కేటాయించింది. ప్రధాని మోడీ అద్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈమిషన్‌కు రూ.10,103 కోట్ల రూపాయలు కేటాయించింది. భారత్‌సాలీనా 50శాతానికిపైగా వంటనూనెలను విదేశాలనుంచి దిగుమతిచేసుకుంటున్న సంగతి తెలిసిందే. వంటనూనెలు, నూనెగింజల ఉత్పత్తిలో విదేశాలపై ఆధారపడటం, విదేశీ దిగుమతులను కట్టడిచేయడం కోసం భారత్ ప్రత్యేక మిషన్‌నుప్రారంబించింది. వచ్చే ఏడేళ్లలో భారత్ వంటనూనెలు, నూనెగింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు అమలుచేయాలని ప్రధానిమోడీ సూచించారు. 2024-25 నుంచి 2030-31వరకూ ఈ పథకం కింద 10,103 కోట్లు వ్యయంచేస్తామని కేబినెట్ స్పష్టంచేసింది. నూనెగింజల ఉత్పత్తిని ప్రస్తుతం ఉన్న 39మిలియన్ టన్నులనుంచి ఏడేళ్లలోనే 69.7 మిలియన్ టన్నులకు పెంచాలని కేంద్రం లక్ష్యం నిర్దేశించింది. ఇందుకోసం నూనెగింజల సాగు ఆయకట్టును మరింతగాపెంచింది. ప్రస్తుతం ఉన్న ఆయకట్టుకు అదనంగా మరో 40 లక్షల హెక్టార్లలో నూనెగింజల సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. వంటనూనెల పరంగా భారత్ ఇండోనేసియా, మలేసియా దేశాలనుంచి దిగుమతిచేసుకుంటున్నది. సోయాబీన్ నూనె బ్రెజిల్, అర్జంటీనాలనుంచి దిగుమతి చేసుకుంటుంటే, పొద్దు తిరుగుడు నూనెను రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచి దిగుమతి చేసు కుంటున్న సంగతి తెలిసిందే. వంట నూనెలతో పాటు రైల్వే ఉద్యోగులకు ఉత్పతినత ఆధారిత బోనస్‌ను అందచే సేందుకు ఆమోదం తెలిపింది. ఈ పీఎల్బీ స్కీం కింద రైల్వే ఉదోనయగులకు 78 రోజుల బోనస్ లభిస్తుంది. అలాగే తమిళనాడులో చెన్నై మెట్రోరైల్‌ప్రాజెక్టు రెండోదశ పనులకు ఆమోదం తెలిపింది. మొత్తంమూడు కారిడార్లతో రెండో దశ అమలుకు వస్తుంది. ఈప్రాజెక్టుకు 63,246 కోట్ల వ్యయం అవుతుంది. మొత్తం 128 స్టేషన్లు ఈమూడు కారిడార్లలో ఉంటాయి. 118.9 కిలోమీటర్లమేర మెట్రోరైల్‌నెట్‌వర్క్ విస్తరిస్తుంది. ఈమెట్రోకారిడార్‌తో ఉత్తరదక్షిణాలతోపాటు తూర్పుపశ్చిమ దిశలను రైల్‌నెట్‌వర్క్ కలుపుతుంది. అలాగే అంతర్జాతీయ ఇంధన సామర్థ్య హబ్‌లో చేరేందుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటితోపాటే మేజర్ ఓడరేవులు, డాక్ లేబర్ బోర్డుఉద్యోగులు, వర్కర్లకు 2020నుంచి 2025-26 వరకూ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపింది. వీటితోపాటే పిఎం రాష్ట్రీయ కృషి వికాస్‌యోజన కింద సుస్థిర వ్యవసాయ పద్దతులనువృద్ధిచేయడం, కృషోన్నతి యోజన కింద ఆహారభద్రత, స్వయం సమృద్దిని సాధించేందుకు వీలుగా ప్రోత్సాహక పథకాన్ని కూడా ఆమోదించింది. ఈపథకానికి 1,01,321.61 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని కూడా నిర్ణయించింది. ఈపథకానికి రాష్ట్రాల సహకారంతో ఆయా ప్రాంతాల అవసరాలకు తగినట్లుగా పంటలను అభివృద్ధి చేసేందుకు ఈ నిధులు వినియోగిస్తారు.

## మారియట్ హోటళ్లలో జిసిసి కేంద్రం

### మొదటి దశలో 300 మందికి ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** యుఎస్ ప్రధాన కేంద్రంగా ఉన్న మ్యారియట్ హోటల్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన గ్లోబల్ సామర్థ్యం కేంద్రం(జిసిసి) ఏర్పాటు చేస్తుందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఆతిథ్య రంగానికి సంబంధించిన సామర్థ్యం కేంద్రాన్ని దేశంలో మొదటి సారిగా ఈ కేంద్రానిన ఏర్పాటు



చేయడానికి మ్యారియట్ ముందుకు వచ్చిందని తెలిపారు. మ్యారియట్ గ్లోబల్ ప్రతినిధులతో మంత్రి సమావేశం అయిన తరువాత మీడియాతో మాట్లాడారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి మ్యారియట్ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమ ఆసక్తిని వెల్లడించారు. ఈ సామర్థ్య కేంద్రం వచ్చే యేడాది మార్చిలోగా తమ కార్యకలపాలను ప్రారంభించిందన్నారు. మొదటి దశలో 300 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందన్నారు. నగరంలో వివిధ టెక్ కంపెనీలకు చెందిన సామర్థ కేంద్రాలు 200 వరకు ఉన్నాయని తెలిపారు. ఇవన్ని సాంకేతిక సంస్థలని వివరించారు. మ్యారియట్‌లో దేశంలోనే తొలిసారిగా ఆతిథ్య రంగానికి సంబంధించిన జిసిసిని ఏర్పాటు చేస్తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో 10లక్షల మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు ఉండగా యేటా లక్షన్నర మంది ఇంజనీరింగ్ విద్యార్థులు చదువులు పూర్తిచేసుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. వీరందరికి గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కూడా టెక్ యాక్సిలేటరీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తితో ఉందని మంత్రి వెల్లడించారు. తాము ఏర్పాటు చేయబోయే ఫార్మాసిటీ పూర్తిగా పర్యావరణ హితంగా ఉంటుందని మంత్రి శ్రీదర్‌బాబు వెల్లడించారు. అసలు కాలుష్యమే వెలువడదని, పరిశ్రమలు ఉంటాయని చెప్పారు.

## ఇసుక అక్రమ రవాణ కట్టడిలో విఫలమైన ముగ్గురు సిఐలు, 13 మంది ఎస్ఐలపై వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 3:** ఇసుక అక్రమ రవాణ కట్టడిలో విఫలమైన ముగ్గురు సీఐలు,13 మంది ఎస్ఐలపై వేటు వేస్తూ మల్టీజోన్2 ఐజిపి వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీజోన్2లోని 9 జిల్లాల్లో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన ముగ్గురు సిఐలు,13 మంది ఎస్ఐలను విఆర్‌లో పెడుతున్నట్లుగా ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ విషయంలో ఇప్పటికే ఒక సిఐ సహా 14 మంది ఎస్ఐలను వారు పనిచేస్తున్న స్థానాల నుంచి బదిలీ చేశారు.

## గ్రూప్1 అభ్యర్థుల పిటిషన్‌పై విచారణ

### హైకోర్టుకు టిజిపిఎస్సీ వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 3:** రాష్ట్రంలో గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించిన 'కీ'పై అభ్యంతరాలు స్వీకరించామని, వీటిని ఆయా సబ్జెక్టులవారీగా నిపుణుల కమిటీకి పంపి... వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు టిజిపిఎస్సీ హైకోర్టుకు నివేదించింది. త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నందున ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని దీని వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. గ్రూప్1 పోస్టుల భర్తీ నిమిత్తం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో తప్పులున్నాయని,వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్ ఈ పిటీషన్లపై విచారణ చేపట్టారు. పరీక్షలు రాసిన దాదాపు 3లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721,ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలను స్వీకరించినట్లు టిజిపిఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వీటిపై నిపుణుల కమిటీ పరిశీలించిందని,ప్రధానంగా ఉన్నవాటిని పరిగణలోకి తీసుకుని కమిటీ సిఫార్సుల మేరకు రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామన్నారు. ప్రస్తుతం పిటీషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేశారన్నారు.

# మీ ఫాంహౌజ్‌లు కూల్చాలా.. వద్దా?

>> మూలుగుతున్నాయి. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టండీ' అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండీ, ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు' అని ప్రశ్నించారు. గురువారం సికింద్రాబాద్ సిక్ విలేజ్‌లోని హాకీ గ్రౌండ్స్‌లో కుటుంబ గుర్తింపు,కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు... అప్పులే... వీటితో రాష్ట్రం నిండా మునిగిందన్నారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళుతున్నామన్నారు.కల్వకుంట్ల కుంటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని, పదేళ్ల నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, అందుకే ప్రజలు కల్వకుంట్ల కుటుంబం ఉద్యోగం ఊడగొట్టారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మీ ఫాంహైస్‌లను కాపాడుకోవడానికి పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. కెటిఆర్ అక్రమంగా నిర్మించిన మీ ఫామ్‌హౌజ్‌లు కూల్చాలా?వద్దా? సబితమ్మ ముగ్గురు కొడుకులకు ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని, వాటిని కూలగొట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డుపెట్టుకుంటున్నారని బిఆర్ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లచెరువులో,మూసీ నది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది మీ పార్టీ నాయకులు కాదా? అని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు? జవహర్‌నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండీ పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు కట్టిద్దామని బిఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు.

ఇక్క ఎంపీ ప్రధాని మోడీ దగ్గర నుంచి ఏం తీసుకొస్తారో చెప్పాలని,సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ మూసీని అభివృద్ధి చేయొద్దదా? ఈటెలా అని ప్రశ్నించారు. కెటిఆర్,హరీశ్‌లు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటెల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటెలకు పాత వాసనలు పోలేదన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇండ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళదాం రండీ, నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. బిఆర్ఎస్,బిజెపి నేయకులకు సూచన చేస్తున్నా... నగరంలో చెరువుల లెక్క,ఆక్రమణల లెక్క తీద్దాం రండీ, వందలాది గొలుసుకట్టు చెరువులు అక్రమణలకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయన్నారు. ఇప్పటికే చెరువులు,నాళాలు మూసుకుపోయాయని, ఇలాగే చూస్తూ ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుందన్నారు. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు... నగరానికి మంచి భవిష్యత్‌ను అందించేందుకు మా చర్యలు అని వివరించారు. పేదల దుఃఖం నాకు తెలుసు, పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడం లేదు,ప్రతి పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం అని స్పష్టం చేశారు. చెరువులు,నాళాలు,మూసీ అక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు అది చెప్పండీ అని బిఆర్ఎస్,బిజెపి నేతలకు సూచించారు. మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వాళ్లు పేదలకు ఏం చేద్దామో చెప్పండీ అని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోడీ వద్దకు తీసుకెళ్లి ఈటెల రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వడం నేరమా? అని ప్రశ్నించారు. విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలకు కాపాడాలనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? అని బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. మీలాంటి సన్నాసుల కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. సంచులు తీసుకున్నవాళ్లకే సంచుల గురించి తెలుస్తది, ఇండ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప అని పేర్కొన్నారు. దోపిడి సొమ్ముతో కెటిఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని హితవు పలికారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు తీసుకొచ్చా మని, గురువారం నుంచి 119 నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామన్నారు. రేషన్‌కార్డు కావాలని ప్రజలు పదేళ్లు చెప్పులరిగేలా తిరిగినా ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం స్పందించలేదన్నారు. ప్రతీ పేదవాడికి రేషన్‌కార్డు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందుకే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసి ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తామన్నారు. కొంతమందికి రేషన్‌కార్డుకి,ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు తేడా తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తామన్నారు. 30శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్‌తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వన్‌స్టేట్ వన్ కార్డు విధానంతో ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ఈ విధానం మీ కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలు ఒకే కార్డు ద్వారా అందించనున్నామన్నారు. రేషన్,ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్,ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా పొందు పరుస్తున్నామని, పేదలను అదుకునేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్,సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దసరా పండుగ ఎఫెక్ట్.. సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో విపరీత రద్దీ

### రైల్వేలో చాంతాడంత వెయిటింగ్ లిస్ట్
### ప్రైవేట్ బస్సులో ఇష్టానుసారంగా వసూళ్లు

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 3, ప్రభాతవార్త:** దసరా పండుగను పురస్కరించుకొని జంటనగరాల ప్రజలు సొంతూళ్లకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నేటి నుంచి దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. విద్యాసంస్థలకు పది రోజులు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో ఉద్యోగాలు, ఉపాధి, కోర్సుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారంతా తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు పయనమవుతున్నారు. రిజర్వేషన్లు దొరుకక స్వగ్రామానికి వెళ్లేందుకు కష్టపడాల్సి వస్తుంది. రైల్లో టికెట్ రిజర్వేషన్ చూస్తే చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ మరికొన్ని రైళ్లు అయితే రిగ్రేట్ కూడా కనిపిస్తుంది. పండుగను పురస్కరించుకొని దక్షిణ మధ్యరైల్వే అదనంగా 650 రైళ్లను పడుపుతోంది. జనరల్ టికెట్ తీసుకున్న వారు కూడా స్లీపర్ క్లాస్‌లో ఎక్కడంతో రైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. పండుగకు కొందరు వారి వారి వాహనాల్లో వెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరి కొందరు రైల్వే...ఆర్టీసీ...ప్రైవేట్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అన్ని ఫ్లాట్ ఫామ్‌ల్లో రద్దీగా కనిపిస్తోంది. టికెట్ కౌంటర్ల వద్ద ఫుల్ రష్ కనిపిస్తుంది. సొంతూళ్లకు ప్రయాణం అయ్యేందుకు తెల్లవారు జాము నుంచే ప్రజలు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకుంటున్నారు. దసరా పండుగ కోసం ఇప్పటికే రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను సైతం నడిపిస్తుంది. పండుగ రద్దీ నేపథ్యంలో రైల్వే స్టేషన్ల వద్ద పోలీసులు బద్రత కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ, ఏపీ ప్రయాణికుల దక్షిణ మధ్యరైల్వే ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నప్పటికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోగీలన్ని ఇప్పటికే నిండిపోయాయి. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, లింగంపల్లి స్టేషన్ల నుంచి వెళ్లే రైళ్లలో ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. రోజుకు 200 రైళ్లలో 1,70,000 మంది ప్రయాణికులు సికింద్రాబాద్ నుంచి ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులకు అనుగుణంగా రైల్వే ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురావడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. రైళ్ల పరిస్థితి ఈవిదంగా ఉంటే ఈబస్సులో ప్రయాణించే వారి ఇబ్బందులు వర్ణనాతీతం నాన్ స్టాప్ సర్వీసులు మినహా లోకల్ బస్సులను చూస్తే గాలి కూడా దూరలేనంత జనం కనిపిస్తున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారికి ఊపిరి కూడా అందడంలేదు. ఏపీఎస్ ఆర్టీసీ,,టీజీ ఆర్టీసీ బస్సుల రిజర్వేషన్లు ఫుల్ అవ్వడంతో ప్రైవేటు ట్రావెల్స్ దొరికిందే చాన్స్‌గా ప్రయాణికుల జేబులకు చిల్లు పడుతున్నాయి. హైదరాబాద్ విజయవాడ వెళ్లేందుకు ఏపీ స్లీపర్ క్లాస్ టీకెట్‌ను ఏకంగా రూ. 3200లకు అమ్ముకుంటున్నారు. సాధారణంగా టికెట్ ధర రూ. సుమారుగా రూ. 1000 వరకు వుంటుంది. టికెట్లు దొరకకపోవడంతో టికెట్ ధరలు అధికమయినప్పటికి తిప్పని పరిస్థితిలో వెళ్లుతున్నారు.

4-9-TERA PAGE 8:4-9-TERA PAGE 8.qxd 10/3/2024 6:42 PM Page 1



# ఆగస్టు 15న 'ది ఢిల్లీ ఫైల్స్'

సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది తాష్కెంట్ ఫైల్స్. ది కాశ్మీర్ ఫైల్స్. ది వ్యాక్సిన్ వంటి అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించిన తర్వాత, మరొక సంచలనమైన ప్రాజెక్ట్ ది ఢిల్లీ ఫైల్స్ కోసం పాన్ ఇండియా ప్రొడ్యూసర్ అభిషేక్ అగర్వాల్‌తో మరోసారి చేతులు కలిపారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు, బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న ది కశ్మీర్ ఫైల్స్‌తో పాటు జాతీయ అవార్డు గెలుచుకున్న కార్తికేయ2, విమర్శకుల ప్రశంసలు పొందిన గూఢచారి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ తన బ్యానర్ అభిషేక్



అగర్వాల్ ఆర్ట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ది ఢిల్లీ ఫైల్స్ అనౌన్స్‌మెంట్ నుంచి హెడ్ లైన్స్‌లో నిలుస్తోంది. తాజాగా మేకర్స్ రెండు పార్ట్స్‌గా రూపొం దుతున్న ఢిల్లీ ఫైన్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ది ఢిల్లీ ఫైల్స్-ద బెంగాల్ చాప్టర్ 15 ఆగస్టు 2025న విడుదలవుతుందని వివేక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వివేక్ రంజన్ అగ్నిహోత్రి విడుదలతేదీని అనౌన్స్ చేస్తూ ఢిల్లీ ఫైన్స్-ది బెంగాల్ చాప్టర్ ఇంట్రస్టింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. మార్క్ యువర్ క్యాలెండర్. ఆగస్టు 15, 2025. సంవత్సరాల రిసెర్చ్ తర్వాత ది ఢిల్లీ ఫైల్స్ పవర్ ఫుల్ కథ. చరిత్రలో ఒకముఖ్యమైన అధ్యాయాన్ని ప్రజెంట్ చేస్తూ బెంగాల్ చాప్టర్- రెండు భాగాలలో మొదటిది మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నారు అని ట్వీట్ చేశారు. వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన సినిమా కోసం సమగ్రమైన సమాచారాన్ని సేకరించడానికి కేరళ నుంచి కోల్‌కతా, ఢిల్లీ వరకు చాలా దూరం ప్రయాణించి విస్తృత పరిశోధనలు చేశారు. అతను తన చిత్రానికి వెన్నెముకగా నిలిచే చారిత్రక సంఘటనలకు సంబంధించిన 100 పుస్తకాలు 200 కంటే ఎక్కువ కథనాలను చదివి సమాచారాన్ని సేకరించారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న తర్వాత, వివేక్ రంజన్ అగ్నిహోత్రి అప్ కమింగ్ ది ఢిల్లీ ఫైల్స్‌తో మరో సెన్సేషనల్ మూవీ జర్నీలో ప్రేక్షకులను తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు.

# 'వేట్టయన్-ద హంటర్' యాక్షన్ ట్రైలర్

సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టయన్ -ద హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది సుభాస్కరన్ నిర్మాత. దసరా సందర్భంగా అక్టోబర్ 10న వేట్టయన్ ద హంటర్‌ని రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో వేట్టయన్-ది హంటర్ ట్రైలర్‌ని విడుదల చేశారు మేకర్స్. ఇన్‌స్టంట్‌గా సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది ట్రైలర్. 'ఖైదు చెయ్ ఖైదు చెయ్..నేరస్తుడిని ఖైదు చెయ్, ఖైదు చెయ్ ఖైదు చెయ్..నేరస్తుడిని ఖైదు చెయ్' అంటూ మొదలవుతుంది వేట్టయన్-ద హంటర్ ట్రైలర్. చకచకా జరుగుతున్న సన్నివేశాలను కళ్లకుకట్టినట్లు అనిపిస్తాయి. అక్కడి వాతావరణం ఎంత వేడిగా ఉందో చెప్పడానికి ఇంతకన్నాచెప్పడానికి ఇంతకన్నా మాటలు అక్కర్లేదన్నట్లు కట్ చేశారు ట్రైలర్‌ని. ఇంత హీట్‌ని కూల్ చేసేలా ఉన్నాయి ట్రైలర్‌లో అమితాబ్ డైలాగులు.. న్యాయం అన్యాయమైనప్పుడు న్యాయంతోనే సెట్ చేయాలి. అంతేకాకుండా ఇంకో అన్యాయంతో కాదు అని అమితాజ్ చెప్పిన డైలాగ్‌ని బట్టి, ఆయన క్యారెక్టర్‌మీద ఓ అవగాహనకు వచ్చేయొచ్చు. 'అన్యాయం జరుగుతున్నప్పుడు పోలీసులు మౌనంగా ఉండే కన్నా, అధికారాన్ని చేతుల్లోకి తీసుకోవడం తప్పేమీ కాదు జడ్జిసార్' అంటే అమితాబ్ ముందు నిలుచున్న వేట్టయన్‌ని చూసిన ఎవరికైనా వారిద్దరి మధ్య ఉన్న రిలేషన్‌షిప్ ఎలాంటిదో ఇట్టే అర్థమవుతుంది. నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినానేను మాత్రం పోలీస్ వాడినే సార్. నా నుంచి వాడిని కాపాడడం ఎవరి వల్లా కాదు అని డైనమిక్‌గా సూపర్‌స్టార్ చెప్పే డైలాగుకు ఇన్‌స్టంట్‌గా చప్పట్లు, విజిల్స్ మోగుతున్నాయి. జైలర్ తర్వాత ఓపక్కా యాక్షన్ సినిమాలోభలేగా ఫిట్ అయ్యారు. తలైవర్ అంటూ ట్రైలర్‌ని రిలీటెడ్‌గా చూస్తూ మాస్ జనాలు ఉర్రూతలూగుతున్నారు. 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న సినిమా వేట్టయన్ ద హంటర్. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుట్‌ట్యాపింగ్ ట్యూన్స్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్, రజనీకి నాలుగోసారి సంగీతం అందించిన



సినిమా కావడంతో వేట్టయన్-ద హంటర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రజినీకాంత్ టైటిల్ పాత్రతో నటించిన వేట్టయన్-ద హంటర్ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలో మంజు వారియర్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషారా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇవ్వటానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.



# 'వీక్షణం' టీజర్ విడుదల

వీక్షణం సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ప్రముఖదర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివొపి సాయిరామ్ మాట్లాడుతూ, వీక్షణం సినిమాకు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మ్యూజిక్‌డైరెక్టర్ సమర్థ్ గొల్లపూడి మాట్లాడుతూ, వీక్షణంటీజర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనం సంతోషంగాఉంది. మీరు టీజర్‌లో చూసింది కొంతే. నిర్మాత పి.పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ, మా వీక్షణం సినిమా టీజర్ లాంచ్‌కు వచ్చిన తమ్మారెడ్డిభరద్వాజకి కృతజ్ఞతలు. హీరోయిన్ కశ్వి మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చి మీవిలువైన సమయం వెచ్చించిన ప్రతి ఒక్కరికీ మా టీమ్ తరపున థాంక్స్ అన్నారు.

# 'కలి' ప్రీ రిలీజ్ ఈవెంట్

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు మహేశ్ విట్ట మాట్లాడుతూ, కలి సినిమాలో బొద్దింక క్యారెక్టర్‌కు డబ్బింగ్ చెప్పాను. నాతో పాటు ప్రియదర్శి, అయ్యప్ప శర్మ వాయిస్‌ఇచ్చారు. మా ముగ్గురు వాయిస్‌లు సినిమా అంతా ఉంటాయి. నాతో ఈ కొత్త అటెంప్ట్ చేయించిన దర్శకుడు శివ శేషుకు థాంక్స్ అన్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కలి సినిమాకు సంబంధించిన కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. రైతులు, విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారు ఒక నిమిషం ఆలోచిస్తే ఇలాంటి అనర్థాలు జర గవు. ఇలాంటి ఒక మంచి పాయింట్ తీసుకుని ఆత్మహత్యలు వద్దు అని చెప్పే ప్రయత్నం కలి సినిమాతో చేస్తున్నారు మూవీ టీమ్. వారికి నాఅభినందలు తెలియచేస్తున్నా అన్నారు. డివొపి డానీ మాట్లాడుతూ కలి సినిమాలో విజువల్స్ చాలా బాగున్నాయి. నిషాంత్ మంచి కెమెరా వర్క్ చేశాడు. మేకింగ్ వీడియోలో టీమ్‌లో ప్రతి ఒక్కరి ఎఫర్ట్స్ ఎలా ఉన్నాయో చూడొచ్చు. కలి సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావాలని కోరు




కుంటున్నా అన్నారు. దర్శకుడు బలగం వేణు మాట్లాడుతూ కలి సినిమా ఈ నెల 4వ తేదీన థియేటర్స్‌లో చూడండి. ప్రిన్స్‌ఈ సినిమా గురించి నాకు చెప్పాడు. ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు ఒక మంచి సందేశం ఈ మూవీలో ఉంది అన్నారు. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ ప్రిన్స్ నాకు మంచిఫ్రెండ్. ఈ కలి సినిమా గురించి చెప్పాడు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు సమాజాన్ని పట్టి పీడిస్తున్న జాడ్యం ఆత్మహత్యలు. ఆత్మహత్యకు పరికొల్పే ఆలోచనను కొద్ది సేపు నియంత్రించుకుంటే ఎన్నో ప్రాణాలు నిలుస్తాయి. ఈ పాయింట్‌తో కలి సినిమాను నిర్మించాం అన్నారు. నిర్మాత లీలా గౌతమ్ వర్మ మాట్లాడుతూ ఈ రోజు మా కలి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన వరుణ్‌కి, అల్లరి నరేష్‌కి, ప్రియదర్శి, బలగం వేణుకి, ఆకాష్‌అన్నకి మిగతా గెస్టులు అందరికీ థాంక్స్ అన్నారు. దర్శకుడు శివ శేషు మాట్లాడుతూ, కలి సినిమాలో ప్రిన్స్, నరేష్ నటన మీ అందరినీ ఆకట్టుకుంటుంది. మనం పడితే ఆ బాధ మనకు తెలుస్తుంది. మనం తిరిగి నిలబడి ఎదిగితే అది పదిమందికి తెలుస్తుంది. హీరోయిన్ నేహా కృష్ణన్ మాట్లాడుతూ, కలి సినిమా నా ఫస్ట్ థియేట్రికల్ రిలీజ్. గతంలో నేను చేసిన రెండు చిత్రాలు ఆహాలో రిలీజ్ అయ్యాయి. నా మూవీని థియేటర్‌లో నా సొంత ఊరైన హైదరాబాద్‌లో చూడాలని అమెరికానుంచి వచ్చాను అన్నారు. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ, ప్రిన్స్ నాకు మంచి ఫ్రెండ్. కలి సినిమా గురించి ప్రిన్స్ నాకు చెప్పినప్పుడు నువ్వు బస్ స్టాప్, డిజె టిల్లు లాంటి సినిమాలు చేసుకోవచ్చు కదా అన్నారు.




# 'హిట్:ది థర్డ్ కేస్'లో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ హిట్:ది థర్డ్ కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానిన యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఈ సినిమాలో నాని సరసన హీరోయిన్‌గా కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధిశెట్టి నటిస్తోంది. సినిమాలో ఆమె పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. వైజాగ్‌లో జరుగుతున్నషెడ్యూల్‌లో శ్రీనిధి శెట్టి షూట్‌లో జాయిన్ అయింది.



ప్రస్తుతం టీమ్ లీడ్ పెయిర్ నాని, శ్రీనిధి శెట్టికి సంబంధించిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్‌ని పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. నాని మేకోవర్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ సర్‌ప్రైస్ చేసింది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ డివొపి సానుజాన్ వర్గీస్ సినిమాటో గ్రఫి అందిస్తున్నారు.

# 'శ్వాగ్' ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్‌హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత టిజి విశ్వప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్వాగ్ ఎలాంటి కథ?** శ్రీ విష్ణు అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్స్ అలాగు కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్నారు. శ్వాగ్‌లో ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు డిఫరెంట్ క్యారెక్టరైజేషన్స్ హైలెట్‌గా ఉంటాయి.

**డైరెక్టర్ హసిత్ గోలి గురించి?** హసిత్ గోలికి ఎక్స్‌ట్రార్డినరీ రైటింగ్ స్కిల్‌ఉంది. ఆయన ఎంటర్ టైన్‌మెంట్‌ని చాలా ఈజీగా రాస్తారు. శ్వాగ్‌లో ఎమోషనల్ మెసేజ్ ఉన్న కంటెంట్ చేశారు.

**ఇది నాలుగు తరాల కథ కదా..ఎలాంటి స్క్రీన్‌ప్లే ఉంటుంది?**
డైరెక్టర్ ఈ కథని అందరికీ అర్థమయ్యే స్కీన్‌ప్లేతో డిజైన్ చేశారు. స్క్రీన్‌ప్లే చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ హాఫ్‌లో క్యారెక్టర్స్‌ని ఎస్టాబ్లెస్ చేసే విధానం చాలా ఎంటర్‌టైనింగా ఉంటుంది. ఇంటర్వెల్ వరకూ థ్రిల్ అండ్ సర్‌ప్రైజ్ ఫ్యాక్టర్ కంటిన్యూ అవుతుంది.


నిర్మాత టిజి విశ్వప్రసాద్

**శ్వాగ్ సినిమా విషయంలో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన అంశం ఏమిటి?**
ప్రొడక్షన్ సైడ్ ఎలాంటి ఛాలెంజ్ లేదండి. క్రియేటివ్ సైడ్ మాత్రం ఛాలెంజే. ఈ సబ్జెక్ట్‌ని 2గంటల36 నిమిషాల్లో చెప్పడం అనేది టఫ్ జాబ్. అన్ని క్యారెక్టర్స్‌ని డైరెక్టర్ చాలా అద్భుతంగా హ్యాండిల్ చేస ఎంగేజింగ్‌గా చెప్పారు.

**మీరా జాస్మిన్ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**
ఇందులో రెండు భవభూతి పాత్రలు ఉంటాయి. కరెంట్ జనరేషన్ క్యారెక్టర్‌కి ఆమె వైఫ్‌గా కనిపిస్తారు.

**ఈ సినిమాకి చాలా సెట్స్ వేశారు కదా? ఆ ఎక్స్‌పీరియన్స్ గురించి?**
శ్వాగ్ లాంటి స్పాన్ ఉన్న కథని ఈ కాస్ట్‌లో చేయడం అంత ఈజీ కాదు. ఈకాస్ట్ నార్మల్ మార్కెట్ ఎవైలబుల్ కాస్ట్ కి టు టైమ్స్. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాం.

**కన్నడలో ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తున్నారని విన్నాం?**
ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాం. 2025లో దాదాపు నాలుగు సినిమాలు లాంచ్‌చేస్తాం.

**వెబ్ ప్రాజెక్ట్స్ గురించి?** హరికథ అనే ప్రాజెక్ట్ చేస్తున్నాం. అది హాట్ స్టార్‌లో రాబోతోంది. అలాగే న్యూసెన్స్ 2 చేస్తున్నాం.

**రాజాసాబ్ షూటింగ్ ఎక్కడి వరకూ వచ్చింది?**
నవంబర్‌లో షూటింగ్ ఫినిష్ చేయాలని భావిస్తున్నాం.

**మీ ప్రొడక్షన్‌లో 50 మైల్ స్టోన్ మూవీ గురించి స్పెషల్‌గా ఏమైనా ప్లాన్ చేస్తున్నారా?**
ప్రొడక్షన్ నంబర్ 50 నాకు తెలుసు. రిలీజ్ 50 ఏమిటనేది నాకు తెలీదు. 50వ సినిమా కోసం పర్టిక్యులర్‌గా ప్లానింగ్ ఏమీ లేదు.

**ఆడియన్స్ శ్వాగ్ నుంచి ఎలాంటి ఎలిమెంట్స్ ఆశించవచ్చు?** ఫస్ట్ హాఫ్ ఎంటర్ టైనింగ్ విత్ లాట్ ఆఫ్ సస్పెన్స్, క్యురియాసిటీ. సెకండ్ హాఫ్ డిఫరెంట్ ఎమోషన్. సినిమా చూసిన బయటికి వచ్చినప్పుడు ఆడియన్స్ వెరీ న్యూ ఎక్స్‌పీరియన్స్‌ని ఫీల్ అవుతారు.

# 'రామ్ నగర్ బన్నీ' ఎంటర్ టైనర్ మూవీ

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్ నగర్ బన్నీ. విస్మయిశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోర్ 4న రామ్ నగర్ బన్నీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు. ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్. రామ్ నగర్ బన్నీ సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ బాగా ఎంజాయ్‌చేస్తారు. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా నా డెబ్యూ మూవీ కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి ఎంట్రీ మరొకరికి దొరుకుతుందని అనుకోను. మరికొద్ది సినిమా రిలీజ్‌కు వస్తోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. అయితే సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందనే కాన్ఫిడెన్స్ మా టీమ్ అందరిలో ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రామ్ గోపాల్ వర్మ నా గురించి హీరో క్వాలిటీస్ అన్నీ ఉన్నాయని చెప్పడం సంతోషంగా ఉంది. అలాగే మా రామ్ నగర్ బన్నీ సినిమా చూసి మీకు నచ్చకుంటే నాకు మీ టిక్కెట్ ఫోటోతో ఇన్‌స్టా ద్వారా చెప్పండి మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాను. రామ్ నగర్ బస్తీ సినిమాను సకుటుంబంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెళ్లి చూడొచ్చు. ఒక పాటలో ముద్దు సీన్ ఉండేవి. అయితే అవి సెన్సార్‌లో కట్ చేయించాం. కిస్సింగ్ సీన్స్ సినిమాలో ఉండవు. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు మా మూవీలో. వాళ్ల క్యారెక్టర్స్‌కు పర్‌ఫార్మెన్స్ పరంగా మంచి స్కోప్ ఉంటుంది. అలాగే వాళ్లు అందంగా కనిపిస్తారు. నలుగురు హీరోయిన్స్‌ను కథానుసారమే మా మూవీలో తీసుకున్నాం. రామ్ నగర్ బస్తీ సినిమాను మా నాన్న ప్రభాకర్ ప్రొడ్యూస్ చేశారు. ముందు నేను వద్దనే అన్నాను. ప్రొడక్షన్ రిస్క్ ఉంటుంది. అయితే ఈ కథను మనం అనుకున్నట్లు బాగా చేయాలంటే మనమే ప్రొడ్యూస్‌చేయాలని నాన్న ముందుకొచ్చారు. నాన్న ఈ సినిమాలో ఓ చిన్న రోల్ చేశారు. ఆ టైమ్‌కు ఆర్టిస్టు అందుబాటులో లేకుంటే నేనే చేస్తా అని అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మహత్ నన్ను స్క్రీన్ మీద బాగా ప్రజెంట్ చేశాడు. ఫైట్స్, డ్యాన్స్, లవ్, ఎమోషన్, రొమాంటిక్ ఇలా అన్ని షేడ్స్‌లో నన్ను చూపించారు. ఈ సినిమా తర్వాత నేను అన్ని ఎమోషన్స్, అన్ని జానర్స్ చేయగలను అనే పేరొస్తుంది. ఆటిట్యూడ్ స్టార్ అనేది నేను పెట్టుకున్నది కాదు. రామ్ నగర్ బన్నీ సినిమా చూశాక నేను ఆ ట్యాగ్‌కు అర్హుడిని కాదు అంటే తీసేస్తా. నన్ను ట్రోల్ చేసే వారి గురించి ఇప్పటికే నా అభిప్రాయం చెప్పాను. ట్రోల్స్ వల్ల నేను పెద్దగా బాధపడలేదు. వాటిని పాజిటివ్‌గా తీసుకున్నా. నేను సినిమాలు చేసేది నన్ను ఇష్టపడే ప్రేక్షకుల కోసం. వారికి నా నటన నచ్చితే చాలు అనుకుంటున్నా. మా మూవీకి అశ్విన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. అతను అనిరుధ్ లా గుర్తింపు


ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్

# 'లవ్ రెడ్డి' టీజర్ లాంచ్

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్, బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్ రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం సూటింగ్ పూర్తి చేసుకొని అక్టోబర్ 18న థియేటర్స్‌లో విడుదల కాబోతోంది. కొన్ని వాస్తర సంఘటనల ఆధారంగా ఆంధ్ర కర్ణాటక బాడర్‌లో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు సునంద బి.రెడ్డి, హేమలత రెడ్డి, రవీందర్ జి, మదన్ గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి నిర్మాతలుగా సుమ, సుస్మి, హరీష్ బాబు, రవి కిరణ్, జకరియా సహ నిర్మాతలుగా ఈ సినిమాను నిర్మించారు.తాజాగా చిత్ర యూనిట్ లవ్ రెడ్డి టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొనానరు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, మీడియా మిత్రులు మా లవ్ రెడ్డి సినిమా టీజర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా సెన్సేషనల్ సృష్టిస్తుంది. మంచి సినిమాలు తప్పకుండా విజయం సాధిస్తామని నమ్మకం ఉంది అన్నారు. డైరెక్టర్ స్మరన్ మాట్లాడుతూ, ఎంకరేజ్ చేస్తున్న ప్రెస్ పీపుల్‌కు కృతజ్ఞతలు. లవ్ రెడ్డి సినిమా ఇంత వరకు వచ్చింది అంటే అందుకు కారణం హీరో అంజన్ రామచంద్ర, మా మధ్య చాలా జర్నీ ఉంది. మేము కలిసి షార్ట్ ఫిలిమ్స్ చేశాము. ఇప్పుడు సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. హీరోయిన్ శ్రావణి చాలా బాగా నటించింది. అందరూ కష్టపడి చేసిన సినిమా ఇది అన్నారు. నిర్మాత మదన్ మాట్లాడుతూ ఈ సినిమా హీరో అంజన్ రామచంద్ర, డైరెక్టర్ స్మరన్ జర్నీ పది యేళ్ల నుంచి ఉంది. వారిద్దరూ కలిసి చేస్తున్న సినిమా లవ్ రెడ్డి. మంచి కంటెంట్‌తో వస్తోన్న సినిమా ఇది. అక్టోబర్ 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం..



ఒక చిన్న కవరే. ఒక్కోటీ జోడవుతూ గుట్టగా మారుతున్నాయి. ఆపై ఏళ్లపాటు భూమ్మీదే ఉండిపోయి.. పర్యావరణానికీ తద్వారా మనకీ చేటు చేస్తున్నాయి. దాన్ని నివారించాలంటే వాడొద్దని చెబితే చాలదు. ప్రత్యామ్నాయాలూ చూపాలి. అదే చేస్తున్నారు వీళ్లు.. మరికొందరికి ఉపాధినీ చూపిస్తున్నారు.

**కుటీర పరిశ్రమ ప్రారంభించి.. రేవతి...**

ఇంటర్ పూర్తవనే పెళ్లైంది. దీంతో ఉద్యోగం చేయాలన్న రేవతి కల నెరవేరలేదు. ఈమెది శ్రీకాకుళం జిల్లాలోని వెంకటాపురం. భర్త అప్పలనాయుడు రైతు. ఆయనకు వ్యవసాయంలో సాయం చేస్తోంటే పంట పొలాల్లో ప్లాస్టిక్ కవర్లు, పాలిథీన్ సంచులూ కనిపించేవి. శుభ్రం చేస్తున్నకొద్దీ వచ్చేవి. వీటితో పర్యావరణానికి హాని అని తెలుసుకుని ఆశ్చర్యపోయారామె. అలాంటప్పుడు వీటికి ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు వాడితే మేలనుకున్నారు. ఊళ్లో ఇవి అందుబాటులో లేవు. తయారుచేస్తే తన కాళ్లపై తాను నిలబడ్డట్టూ



ఉంటుందని భావించారు రేవతి. 2020లో ఎస్ఎన్‌డి బ్యాగ్ హౌజ్ పేరుతో తయారీ మొదలుపెట్టారు. దుకాణాల వాళ్లకు చూపిస్తే నచ్చి ఆర్డర్లు ఇచ్చారు. ఆ ప్రోత్సాహంతో తయారీపై అంతర్జాలంలో పరిశోధించి.. కోయంబత్తూరు, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో నాన్ వీవెన్ బ్యాగ్స్ తయారీ గురించి తెలుసుకున్నారు. పెట్టుబడి, ముడిసరకు లభ్యత, యంత్రాలు, మార్కెటింగ్ వంటివాటిపై అవగాహన పెంచుకున్నారు. విజయవాడ వెళ్లి శిక్షణనీ తీసుకుని రూ.10 లక్షల పెట్టుబడితో తయారీ ప్రారంభించారు. 20మంది మహిళలకు ఉపాధినీ ఇస్తున్నారు. 'ప్లాస్టిక్.. భూమి నీరు కాలుష్యాలకు కారణమై మానవాళికే ప్రాణసంకటంగా మారుతోందని వ్యాపారస్థులకు వివరించా పైగా మావి పర్యావరణహితం. దీంతో దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రెస్టరంట్లవారు ఆర్డర్లు ఇవ్వడం ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా నుంచే కాక విశాఖపట్నం, రాజమండ్రి, విజయనగరం, ఒడిశాల్లోని హోటళ్ళ, ఆసుపత్రులు, మందులు, వస్త్ర కిరాణా దుకాణాలకు రోజూ వేలల్లో సంచులు పంపుతున్నాం. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నదే మా లక్ష్యం అంటున్నారు రేవతి.



**ఇదీ ప్రజా సేవే.. అనూష రామకృష్ణ**

అనూషది తిరుపతి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎంఎ చేసిన తనకు సమాజసేవపైనా ఆసక్తి. దీంతో 2021లో తిరుపతి కార్పొరేటర్‌గా పోటీ చేశారు. ప్రచారంలో భాగంగా ఊరంతా తిరుగుతోంటే టన్నులకొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకవేపు..మరోవైపు పదోతరగతి పూర్తయ్యాక చదువు కొనసాగించలేక ఇంటికే పరిమితమైన అమ్మాయిలు కనిపించారు. ఈ రెండు సమస్యలకీ పరిష్కారం చూపించాలనుకున్నారామె. కార్పొరేటర్‌గా ఓడినా ఈ రెండింటిపై పని చేయాలనుకున్నారు. 'ప్లాస్టిక్ తగ్గించాలి' అనేవారే కానీ వాటి స్థానంలో ఏవి వాడాలో చెప్పట్లేదు. తిరుపతికి నిత్యం వేల సంఖ్యలో వచ్చే శ్రీవారి భక్తుల ద్వారా చేరే ప్లాస్టిక్‌కీ కొదవలేదు. ఇవన్నీ గమనించి పర్యావరణహిత బ్యాగులపై దృష్టి పెట్టారీమె. 2022లో మిత్రురాలు లక్ష్మీప్రియతో కలిసి మైత్రి ఫౌండేషన్ ప్రారంభించారు. దీనికోసం చెన్నై వెళ్లి వివిధ రకాల బ్యాగుల తయారీ గురించి తెలుసుకున్నా వాడిన వస్త్రాలను రీసైక్లింగ్ చేస్తున్న విధానం నచ్చింది. గోవింద స్వామి ఆలయ సమీపంలో ఓ ఇంట్లో నెలరోజులపాటు ఉచిత శిక్షణ ప్రారంభించా. ఇప్పటివరకు 700 మంది మహిళలు శిక్షణ తీసుకున్నాను. 20 మందితో ల్యాప్‌టాప్ బ్యాగులు, నీళ్లసీసాలకు, కూరగాయలు, శుభకార్యాల కోసం..



ఇలా అనేక రకాలవి సిద్ధం చేస్తున్నాం. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలతోపాటు హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకీ పంపిస్తున్నాం. ఓవైపు ఉపాధి చూపుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు తోడ్పడటం చాలా సంతృప్తినిస్తోంది అని చెప్పుకొచ్చారు అనూష. ▢

## నేటి అలంకరణ

# శ్రీ గాయత్రీదేవిగా దుర్గమ్మ



"ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ముఖైస్త్రీ క్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్త్వార్థ వర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమధారవింద యుగళం హస్తైర్వహంతీం భజే"

దసరా ఉత్సవాలలో రెండవ రోజున దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిస్తుంది. సకల వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి ఆ మాత. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో శంఖం, చక్రం, గధ, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. ఆదిశంకరులు గాయత్రీదేవిని అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. ప్రాతః కాలంలో గాయత్రీదేవి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రిగా, సాయంసంధ్యలో సరస్వతిగానూ ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువు ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. గాయత్రి మాతను ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మ జ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. గాయత్రీ మంత్రజపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని మెరూన్ (వక్కపొడి) వర్ణంతో ఉన్న పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం భూర్భువస్సువః తత స్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యసధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ అమ్మను ధ్యానించాలి.

**నైవేద్యం:** అల్లపు గారె నివేదన చేసి, గాయత్రీ స్తోత్రాలు పారాయణ చేయాలి. అలాగే గాయత్రీ స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చేయాలి.

- నట్టిప్రోలు నటరాజకుమార్

# ఫేస్‌ప్యాక్‌లో పసుపు

ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి. అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని



సరిదిద్దుకుందాం రండి.

**20 నిమిషాలకు మించి వద్దు .......**

పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్లు.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవదనదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు ! ....** సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసు కోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీటినే వాడమంటున్నారు నిపుణులు. ▢

# అవెన్ పేలాలు


పాప్ కార్న్ ఇష్టపడని వాళ్లుంటారా? ఇవి కొని తినడమే గానీ ఇంట్లో చేసుకోవడం కష్టం కదూ! కానీ ఇప్పుడా బాధ లేదు. అవెన్ పాప్‌కార్న్ పాపర్ వచ్చేసింది. ఎండిన మొక్కజొన్న గింజలను ఈ జార్‌లో వేస్తే మూడు నిమిషాల్లో పేపేలాలైపోతాయి. నూనె లేదా నెయ్యి జోడించ నవసం లేదు కనుక ఆరోగ్యానికి మంచిది. బోరోసిలికేట్ గ్లాస్‌తో రూపొందిన ఈ పరికరం ప్రమాదాలకు తావీయదు, ఎక్కువకాలం మన్నుతుంది. కబోర్డ్‌లో పెద్దగా స్థలం కూడా ఆక్రమించదు. దీన్ని డిషవాషర్‌తోనూ శుభ్రం చేయొచ్చు. ▢

# గునుగులో ఔషధాలు

ప్రకృతి పచ్చగా కళకళలాడుతున్నప్పుడు వచ్చే పూల పండుగే బతుకమ్మ. దసరా నాటికి పడ్డ వర్షాలతో బీడుభూముల్లో పూల తివాచీలా పరచుకుంటాయి గునుగు పూలమొక్కలు. ఇవి పేరుకి గడ్డి జాతి పువ్వులే కానీ బతుకమ్మ అలంకరణలో శోభంతా వీటిదే. గాలికి ఊగుతూ తెలుపు, గులాబీ రంగులతో మెరిపోతూ కనిపించు చేస్తాయివి. గునుగు పూలను ప్రపంచవ్యాప్తంగా అలంకరణకోసం ఉపయోగిస్తారు. ఈ పూల మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువే. ముఖ్యంగా యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ డయాబెటిక్,యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు దీనిలో పుష్కలంగా ఉంటాయి. వీటి ఆకులు చర్మంపై గాయాలు, పండ్లను తగ్గించగలవట. అధిక రక్తపోటుని నియంనరతించగలవట. యూరినరీ ఇన్ఫెక్షన్లు, మలబద్ధకం నివారణలోనూ ఈ మొక్క ఉపయోగపడుతుందని చెబుతోంది ఆయుర్వేదం. ▢



# నేడు ముద్దపప్పు బతుకమ్మ




బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చేమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు

# లావొక్కటే కారణం కాదు !

అమ్మాయిల రజస్వల వయసు అంటే టీనేజీ ప్రారంభం. కానీ కొన్నేళ్లుగా ఈ వయసు తగ్గుతోంది. పదేళ్లలోపు చిన్నారుల్లోనూ నెలసరి మొదలవుతున్న పరిస్థితి. అయితే ప్రాచుర్యంలో ఉన్నట్టు దీనికి అధిక బరువుఒక్కటే కారణం కాదనీ, అంతకు మించి ఉన్నా యంటున్నారు పరిశోధకులు. స్థూలకాయం, అధిక బరువు కారణంగా అమ్మాయిల్లో రజస్వల వయసు తగ్గుతోందని నమ్ముతూ వస్తున్నారు పరిశోధకులు. అది వాస్తవమేనని చెబుతూనే..దీని వెనక మరెన్నో కారణాలు ఉన్నాయంటున్నాయి. తాజా పరిశోధనలు. హార్మోన్లపైన నేరుగ ప్రభావం చూపే రసాయనాలు వాతావరణంలో పెరగడం, చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండే పానీయాలు తీసుకోవడం, బాల్యంలో ప్రతికూల అనుభవాలు ఎదురవ్వడం, ఒత్తిడి..ఇవన్నీ కారణాలు కావొచ్చని



తాజా లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో తెలిపారు హార్వర్డ్- ఎన్విరాన్మెంటల్ హెల్త్ విభాగం పరిశోధకులు. ఈ కోణాల్లో పరిశోధిస్తే రజస్వల ప్రక్రియను ఆలస్యం చేయొచ్చు లేదంటే నెమ్మది పరచొచ్చం టున్నారు. ఒత్తిడి, గ్రంథుల వ్యవస్థను ధ్వంసం చేసే రసాయానలతో పాటు మరికొన్ని గణించలేని అధ్యయనం చేయని అంశాలూ ఉన్నాయని కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. ఆహారపుటలవాట్లలో మార్పులు, శారీరక శ్రమని తగ్గించే పరిసరాలు, ఒత్తిడిని పెంచే సోషల్ మీడియా, రంగుని దృష్టిలో పెట్టుకుని వచ్చే క్రీముల్లో ఉండే హానికర రసాయనాలు..ఇవన్నీ అందుకు కారణాలుగా నిలుస్తున్నాయనేది వీరు చెప్పే మాట. ▢

# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిది రోజులు దుర్గమ్మ మహిషాసురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టి గారెల్ని పెడతారు. అమ్మ వారికి ఇష్టమైన మినుములతో వీటిని చేస్తారు.



**కట్టెపొంగలి:** పెసరపప్పు బియ్యం, జీలకర్ర, అల్లం, పచ్చి వేసి తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత, ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందాట.

**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండుతారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రసాదంగా నివేదిస్తారు.



**దద్యోజనం :** శాంతి రూపాన్ని కోరుకుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించమంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసాదంగా నివేదిస్తారు.



**చిత్రాన్నం :** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచికరంగా చేసే దీన్ని అమ్మ వారు ఇష్టంగా ఆరగిస్తారనేది నమ్మకం.



**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నః ప్రీత మానస' అంటూ చదువుకుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదం.



పెసరపప్పు, బియ్యం ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.

**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల



సుగంధ ద్రవ్యాలపొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.

**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు. ▢



# 'బ్యాలన్స్' చేసుకోవాలి..

ఇటు ఇంటి పనైనా, అటు ఆఫీస్ వర్క్ అయినా సమయానికి పూర్తి కావాలంటే ముందుగా ప్రాథమ్యాలను నిర్ణయించుకోవడం ముఖ్యమన్నది తెలిసిందే. ఇందుకోసం ఆ రోజు చేయాల్సిన పనులేంటి? వాటిలో అత్యంత ప్రాధాన్యమున్నవేంటి? ఇలా ఓ జాబితా తయారుచేసుకోవాలి. ఈ సూత్రం ఆఫీస్ పనులకే కాదు.. ఇంటి పనులకూ వర్తిస్తుంది.

**విరామం కావాల్సిందే..!** నిరంతరాయంగా పని చేసినా తీవ్ర ఒత్తిడి ఎదురవుతుంది. తద్వారా ఆపై అటు ఆఫీస్ పని, ఇటు ఇంటి పనిపై దృష్టి పెట్టలేరు. ఫలితంగా దాని ప్రభావం చివరికి వర్క్-లైఫ్ బ్యాలన్స్ పైనే పడుతుంది. కాబట్టి ఏ పనైనా, ఎంత బిజీగా ఉన్నా నిర్ణీత వ్యవధుల్లో కొద్దిసేపు విరామం తీసుకోవడం మంచిది. దానివల్ల మనసు తిరిగి ఉత్తేజితమవుతుంది. అలాగని కాఫీ/టీలు తెగ తాగేయడం వల్ల ఆరోగ్యానికే నష్టం. కాబట్టి ఈ క్రమంలో పని ప్రదేశాన్ని వదిలికాసేపు నడవడం, మీకు నచ్చిన వారితో ఫోన్లో మాట్లాడడం, ఉన్న చోటే మెడిటేషన్ చేయడం ఆహ్లాదకరంగా ఉంటే మొక్కలు లేదా బొమ్మల్ని చూడడం..వంటివి చేయచ్చు. ఎంతైనా..మనకుకు ఒత్తిడిగా అనిపించినప్పుడు నచ్చిన పని చేస్తే ఆ ఆనందమే వేరుకదా! ఇలా ఎప్పటికప్పుడు మనసును ప్రశాంతపరచుకుంటే చాలు.. ఏ పనైనా చకచకా పూర్తి చేసేసుకోవచ్చు.



**ఆరోగ్యంతో..** ఇటు ఇంటి పని చేయాలంటే శరీరం సహకరించాలి. అటు ఆఫీస్ పనులు పూర్తి చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. ఈ రెండూ సాధ్యం కావాలంటే ముందు మనం ఆరోగ్యంగా ఉండడం ముఖ్యం. ఇందుకోసం తీసుకునే ఆహారం, చేసే వర్కవుట్స్ కీలకమని చెప్పచ్చు. చాలామంది మహిళలు బిజీ బిజీ అంటూ తమ కోసం కాస్త సమయమైనా కేటాయించుకోలేరు. ఆహారం విషయంలోనూ శ్రద్ధ వహించరు. వేళకు భోజనం చేయరు. తద్వారా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఎంత బిజీగా ఉన్నా సమయానికి భోజనం చేయడం ముఖ్యం అలాగే రోజూ ఓ అరగంట పాటు వ్యాయామం, ధ్యాన్యం.. వంటివి చేస్తే మనసుకూ ఉల్లాసంగా ఉంటుంది. ఇక కుటుంబంతో కలిసి చేస్తే వారితో మరింత సమయం గడిపిన వారవుతారు. ఇలా సంపూర్ణ ఆరోగ్యం సొంతమైతే వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేయడం పెద్ద కష్టమనిపించదు. కావాలంటే ట్రై చేసి చూడండి. ▢

## తొలి వన్డేలో దక్షిణాఫ్రికా విజయం

### 139 పరుగులతో ఐర్లాండ్ చిత్తు

**ఢిల్లీ:** తొలి వన్డేలో ఐర్లాండ్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పాల్ స్టిర్లింగ్ బృందాన్ని ఏకంగా 139 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తద్వారా మూడు మ్యాచ్ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఐర్లాండ్‌తో దక్షిణాఫ్రికా తొలుత రెండు టీ20లు ఆడింది. ఈ పొట్టి సిరీస్ తొలి మ్యాచ్లఓ ప్రొటీస్ జట్టు గెలుపొందగా, రెండో టీ20




సిరీస్‌లో అనూహ్య రీతిలో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య వన్డే సిరీస్ మొదలైంది. అబుదాబి వేదికగా జరిగిన మొది వన్డేలో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ 102బంతుల్లో 7 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 91 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ టోనీ డి జోర్జ్ 12 పరుగులు, కెప్టెన్ తెంబా బవుమా 4 పరుగులు, వాన్ డెర్ డసెన్ ఒక్క పరుగు కూడా లేకుండా విఫలమయ్యారు. ఈ క్రమంలో ఐదో నంబర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ రికెల్టన్‌తో కిసి ప్రొటీస్ ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు.. 86 బంతుల్లో 79 పరుగులతో రాణించాడు. మిగిలిన వాళ్లలో జోర్న్ ఫార్చ్యూన్ 288 పరుగులు, లుంగె ఎంగిడి 20 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా నిర్ణీత 500 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయ 271 పరుగులు చేసింది. ఐరిష్ బౌలర్లలో మార్క్ అదేర్ 4 వికెట్లు, క్రెయిగ్ యంగ్ 3 వికెట్లు కూల్చగా, హ్యూమ్, అండీ మెక్‌బ్రిన్ ఒక్కో వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక లక్ష్యఛేదనకు దిగినఐర్లాండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు ఆది నుంచే బెంబేలెత్తించారు. ఫలితంగా 31.5 ఓవర్లకే 132 పరుగులు చేసి ఐర్లాండ్ కుప్పకూలింది. ప్రొటీస్ పేసర్లలో లిజాడ్ విలియమ్స్ 4 వికెట్లతో చెలరేగగా, లుంగి ఎండిడి 2 వికెట్లు తీశాడు. లాగే ఒట్‌నీల్ బార్ట్‌మన్, వియాన్ ముల్డర్ ఒక్కో వికెట్ కూర్చారు. స్పిన్నర్ జోర్న్ ఫార్చ్యూన్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.



## వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో.. ఫైనల్స్‌కు రూట్ క్లియర్

**ఒక్కో మెట్టు అధిగమిస్తున్న భారత్**

**ఇంకా గెలవాల్సిన టెస్టులు మూడు**

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్స్‌కు చేరేందుకు టీమిండియాకు రూట్ క్లియర్ అయింది. కాన్పూర్ వేదికగా తాజాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ ఛాంపియన్‌షిప్ కప్ ఫైనల్స్‌కు వెళ్లేందుకు మరింత అవకాశం మెరుగుపడింది. 2.-0తో ఈ రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోవడంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. అంతేకాకుండా వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు దూసుకెళ్లడానికి తన దారిని సులువగా ఏర్పరుచుకుంది. అయితే టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటి వరకూ 11 మ్యాచ్‌లు ఆడింది. అందులో 98 మ్యాచ్‌ల్లో విజయాలు, 2 మ్యాచ్‌ల్లో ఓటములు, ఒక్క మ్యాచ్ డ్రాగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్ జట్టు పాయింట్ల శాతంలో 74.27తో టాప్ పొజిషన్‌లో ఉంది. కాగా మరోవైపు జూన్‌లో జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నీ ఫైనల్ కంటే ముందు టీమిండియా మరో 8 టెస్టులు ఆడనుంది. వాటిలో మూడింట టెస్టుల్లో గెలిచినా కూడా ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా భారత్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నెల 16వ తేదీ నుండి న్యూజిలాండ్‌తో మూఐదు టెస్టుల సిరీస్, అలాగే నవంబరు నెలలో ఆస్ట్రేలియా వేదికగా ఐదు టెస్టులతో కూడిన బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ప్రారంభం కానున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేస్తే మాత్రం ఆస్ట్రేలియా సిరీస్‌తో సంబంధం లేకుండానే నేరుగాఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరకుంటుంది. అయితే స్వదేశంలో టిమిండియాను ఓడించడం ఏ జట్టుకైనా కష్టమే అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం కివీస్ జట్టు పరిస్థితి బాగోలేదనే ప్రచారం జరుగుతోంది. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ న్యూజిలాండ్ చిత్తుగా ఓడిఇంది. గెలుపు సంగతి పక్కనపెడితే కేనీసం ఒక్క మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించలేదన్నది తెరముందుకు వచ్చింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా సులువుగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు స్పష్టంగా కేన్పిస్తున్నాయి.

## షాంఘై ఓపెన్‌లో నగాల్ ఓటమి

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ అసోసియేషన్ ఆ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ నవంబర్ వన్ సుమిత్ నగాల్ ఓటమి పాలయ్యాడు. నేరుగా మెయిన్ డ్రాలో పోటీ పడ్డ 27 ఏళ్ల నగాల్ తొలి రౌండ్ అడ్డంకిని అధికమించలేకపోయాడు.



చైనాలో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రంచ 83వ ర్యాంకర్ సుమిత్ నగాల్ 3-6, 3-6తో ప్రపంచ 564వ ర్యాంకర్, చైనాకు చెందిన యిబింగ్ వు చేతిలో ఓడిపోయాడు. 79 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన సర్వీస్‌ను 4 సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశాడు. కేవలం రెండు విన్నర్స్ కొట్టిన నగాల్ ఎనిమిది అనవసర తప్పిదాలు చేశాడు. ఇక సుమిత్‌కు 23,250 డాలర్ల ప్రైజ్‌మనీ (భారత్ కరెన్సీలో 19 లక్షల 52 వేల రూపాయలతో పాటు, 10 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ తర్వాత నగాల్ గాయం కారణంగా కొన్ని రోజులు ఆటకు దూరంగా ఉన్నాడు. స్వీడన్‌తో డేవిజ్ కప్ మ్యాచ్ ఆడాల్సిన సమయంలో నగాల్ వెన్ను నొప్పి కారణంగా జాతీయ జట్టుకు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో నగాల్ గైర్హాజరీ అంశం వివాదాస్పదమైంది. కాగా డేవిస్ కప్‌లో జాతీయ జట్టు తరపున ఆడాలంటే 50 వేల డాలర్లు మేర వార్షిక ఫీజు తనకు చెల్లించాలని నగాల్ డిమాండ్ చేసినట్లు అచల భారత టెన్నిస్ సంఘం ఇప్పటికే ఆరోపించింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ షూటింగ్‌లో భారత్‌కు మరో 5 స్వర్ణాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ ఖాతాల్లో మరో 5 స్వర్ణ పతకాలు చేరాయి. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో దివాంష 35-33తో ఇటలీకి చెందిన క్రిస్టినా మాగ్నానిపై గెలిచి బంగారు పతకం సాధించింది. ఇక టీమ్ విభాగంలో దివాంషీ, తేజస్విని, విభూతి భాటియాలతో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో నేలపల్లి ముఖేష్ అగ్రస్థానంతో బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ముఖేష్, సూరజ్ శర్మ, ప్రద్యుమ్న సింగ్‌లతో కూడిన భారత్ జట్టు టీమ్ విభాగంలో మరో బంగారు పతకాన్ని సాధించింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో శౌర్య సైని, వేదాంత్ నితిన్, పరీక్షిత్ సింగ్‌లతో కూడిన భారత్ బృందం స్వర్ణం గెలుచుకుంది.




## ఫస్ట్ టెస్ట్ యువ భారత్ కైవసం

### ఆస్ట్రేలియాపై 1-0తో ఆధిక్యం

**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్ జట్టు ఆస్ట్రేలియాతో అండర్-19 అనధికారిక టెస్టు సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. చెన్నై వేదికగా తొలి టెస్టులో యువ భారత్ 2 వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా సొంతగడ్డపై జరుగుతున్న రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. కాగా ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 110 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు 67.4 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. రిలీ కింగ్‌సెల్ 48 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఎయిడెన్ ఓ కానర్ 35 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో వేగంగా ఆడాడు. ఇక యువ భారత్ బౌలర్లలో లెగ్‌స్పిన్నర్ మహమ్మద్ ఇనాన్ 6 వికెట్లతో చెలరేగిపోయాడు. మరోవైపు కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యువ భారత్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 61.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసి జయభేరి మోగించారు. అయితే తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ 1 పరుగు చేసి ఘోరంగా విఫలం కాగా, నిత్య పాండ్యా 51 పరుగులు, 2 ఫోర్లు, నిచల్ కుమార్ 55 పరుగులు, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో హాఫ్ సెంచరీ చేసి నాటౌట్‌గా అదరగొట్టాడు. ఛేజింగ్‌లో ఒత్తిడి పెరిగిపోతున్న సమయంలో భారీ షాట్లతో విరుచుకుపడి జట్టును గెలిపించిన నిచల్ కుమార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కానర్ 4 వికెట్లు, విశ్వ కుమార్ 3 వికెట్లు తీశారు. కాగా ఇరు జట్ల మధ్య ఈ నెల 14వ తేదీ నుండి రెండో అనధికారిక టెస్టు ప్రారంభం కానుంది.

## మహిళల వరల్డ్ కప్‌లో.. బంగ్లా ఘన విజయం

### 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 మహిళల ప్రపంచ కప్ టోర్నీ తొలి రోజు ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్ జట్టు గెలుపొందింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం సాధించింది. యునైటెడ్ అరబిక్ ఎమరేట్స్‌లోని షార్జా క్రికెట్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన ఈ వరల్డ్ కప్‌లో తొలి రోజు బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ 7 వికెట్లు నష్టానికి స్వల్పంగా 119 పరుగులు చేయడం ద్వారా కష్టాలో పడింది. 36 పరుగులు చేసిన శోభన మోస్తర్ టాప్ స్కోరర్‌గా నిలవగా, శాంతి రాణి 29 పరుగులు, ముర్షిదా ఖాతూనే 12 పరుగులు, నిగార్ సుల్తానా 18 పరుగులు, ఫాతిమా ఖాతూనే 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. కాజ్ నెహర్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ?క షోర్నా అక్తర్ 5 పరుగులు, రీతూ మోని 5 పరుగులు చేయగా, రబియా ఖాన్ ఒక్క పరుగుతో అజేయంగా నిలిచింది. స్కాంట్లాండ్ బౌలర్లలో నస్కియా హోర్లీ 3 వికెట్లు పడగొట్టగా, బ్రైన్, ఒలివియా బెల్, కేథరిన్ ఫైసర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 120 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓబర్లలో 7 వికెట్లు నష్టానికి 103 పరుగులు మాత్రమే చేసి 16 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రీతూ మోనే 12 వికెట్లు, రటియా ఖాన్, మురుఫా అక్తర్, నహిదా అక్తర్, ఫాహిఇమా ఖాతూన్ తలో వికెట్ తీసి స్కాట్లాండ్‌ను కట్టడి చేశారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో సారా బ్రైన్ 49 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే కేథరిన్ ట్రైస్ 11 పరుగులు, ఐల్సా లిస్టర్ 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ గ్రూప్-బిలో అగ్రస్థానానికి చేరుకుంది.

## ఇన్వెస్టర్ల 11 లక్షల కోట్లు ఆవిరి

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం స్ట్రీట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్అండ్ఓ ట్రేడింగ్‌పై సెబి తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో దాదాపు 11 లక్షల కోట్లు ఆవిరైయ్యాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.464.3 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1769.19 పాయింట్లు నష్టపోయి 82,497.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 546.80 పాయింట్ల నష్టపోయి 25,250.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 వద్ద నిలిచింది. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్



మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాలు నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎఫ్అండ్ఓ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబి కఠినతరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయన్న ఆందోళనలూ మరో కారణం.

## టెక్‌ఎరా ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, అక్టోబర్ 3:** టెక్‌ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ గురువారం ఎన్ఎస్ఇలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో షేర్లు వాస్తవ ఇష్యూ ధర కంటే 53శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఐపిఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపిఓ ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన విషయం విదితమే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 1288.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52




రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఓ నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. కంపెనీ తాజా

## పెరిగిన సిమెంట్ ధరలు

**ముంబై, అక్టోబర్ 3:** తెలుగు రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు పెరిగాయి. సిమెంట్ ధరల్ని పెంచుతున్నట్లు ఉత్పత్తి సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని పేర్కొంది. ధరలు సవరించిన వాటిలో అల్ట్రాటెక్, ఇండియా సిమెంట్స్, దాల్మియా భారత్, రామ్‌కో, ఎసిసి సహా ప్రధాన సిమెంట్ కంపెనీలు ఉన్నాయి. ఎపి, తెలంగాణలో 50 కేజీల సిమెంట్ బస్తాపై రూ.20-30 మేర ధర పెంచిందని ఒక సంస్థ వెల్లడించింది. తమిళనాడులో రూ.10-20 పెంచినట్లు తెలిపింది. సవరించిన ధరలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ముడిసరుకులు, పెరుగుతున్న రవాణా



ఖర్చుల్ని తగ్గించు కోవడంలో భాగంగాసిమెంట్ ఉత్పత్తి సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిర్మాణ రంగంతో పాటు మౌలిక సదుపాయాల కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది.

## 12% పెరిగిన ఎన్‌బిఎఫ్‌సి రుణాలు..

**ముంబై, అక్టోబరు 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బిఎఫ్‌సి) రుణాలు 12శాతం పెరిగాయి. ప్రధానంగా హోమ్, ఆటో లోన్‌ల విభాగంలో వృద్ధి కారణంగా పెరుగుదల నమోదైంది. ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఫ్ఐడిసి) తాజా డేటా ప్రకారం, సమీక్షించిన ఏప్రిల్-జూన్ మధ్య దేశీయ ఎన్‌బిఎఫ్‌సిలు రూ.5.08 లక్షల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశాయి. గతేడాది ఇదే సమయంలో రూ.4.54 లక్షలకోట్లను ఇచ్చాయి. రుణాలిచ్చిన మొత్తంలో గోల్డ్ లోన్‌లు రూ.79,217 కోట్లతో 26శాతం పెరిగాయి.




ఇతర విభాగాల కంటే ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు ఎక్కువగా గోల్డ్ లోన్లు ఇచ్చాయి. వ్యక్తిగత రుణాలు 12శాతం వృద్ధితో రూ.71,306 కోట్లకు పెరిగాయి. హోమ్ లోన్ విభాగంలో రూ.50,826 కోట్లు, ఆటో విభాగంలో రూ.25,022 కోట్ల విలువైన రుణాలను ఎన్‌బిఎఫ్‌సిలు ఇచ్చాయి. కన్స్యూమర్ విభాగంలో రూ.34,466 కోట్ల లోన్‌లను మంజూరు చేశాయి. సీజన్ కాకపోయినప్పటికీ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో హౌసింగ్, ఆటో రుణాలు పెరగడంతో ఎన్‌బిఎఫ్‌సి పరిశ్రమకు అత్యంత సానుకూల పరిణామమని ఎఫ్ఐడిసి కో-చైర్మన్ కెవి శ్రీనివాసన్ పేర్కొన్నారు.

## మార్కెట్లోకి మహీంద్రా థార్ 'రాక్స్'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్లోకి కొత్తగా తీసుకొచ్చిన మహీంద్రా థార్ రాక్స్ బుకింగ్స్‌లో దూసుకెళ్లింది. గంటలోపు లక్షన్నరకు పైగా బుకింగులు నమోదయ్యాయని కంపెనీ తెలిపింది. 5 డోర్‌తో తీసుకొచ్చిన ఈ థార్‌ను ఆవిష్కరించినప్పటి నుంచే మార్కె ట్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. లాంచ్ సమయంలో అక్టోబర్ 3 నుంచే బుకింగులు మొదలయ్యాయి. ప్రారంభమైన గంటలోపే 1,76,218 బుకింగులు అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మహీంద్రా కొత్త థార్‌కు ఇంతటి ఆదరణ చూపించిన వినియోగదారులపై సంతోషం వ్యక్తం చేసింది. డెలివరీకి సంబందించిన విషయాన్ని త్వరలోనే



వెల్లడిస్తా మని ప్రకటించింది. మహీంద్రా 5డోర్ థార్ పెట్రోల్, డీజిల్ రెండు ఆప్షన్లలో అందుబాటులో ఉంది.

## వాణిజ్యం

### అదానీతో అనిల్ అంబానీ పోటీ..

**ముంబై, అక్టోబర్ 3:** పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాల చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడడం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార



అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో కూడా కలిసి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.